# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్








ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,122 | పేజీలు -12 | శనివారం - 28 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## పాకిస్థాన్-అఫ్గానిస్థాన్‌లు దాడుల్లో వందకు పైగా మృతి!



ఈసారి మృతుల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది.

55 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టినట్లు తాలిబన్లు ప్రకటించగా, 133 మంది తాలిబన్లను హతమార్చినట్లు పాక్ సైన్యం వెల్లడించింది.

ఈసారి మృతుల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. 55 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టినట్లు తాలిబన్లు ప్రకటించగా, 133 మంది తాలిబన్లను హతమార్చినట్లు మిగతా 2లో

## ఇండియాతో బంధం ఎంతో ప్రత్యేకం



ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసింది.

ఆ దేశంలో ఘనంగా అతిథ్యం స్వీకరించడంతో పాటు రెండు దేశాలు కీలకమైన పలు ఒప్పందాలు చేసుకున్నాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసింది. ఆ దేశంలో ఘనంగా అతిథ్యం స్వీకరించడంతో పాటు రెండు దేశాలు కీలకమైన పలు ఒప్పందాలు చేసుకున్నాయి. మిగతా 2లో

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ యుద్ధం.. సీన్‌లోకి ఎంటరైన ఇరాన్



ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రెండు దేశాల మధ్య చర్చలు సులభతరం చేయడానికి, రెండు దేశాల మధ్య అవగాహన మరియు సహకారం పెంపొందించడానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ఎక్స్ పోస్ట్ ద్వారా తెలిపారు.

పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య యుద్ధం మొదలైంది. పాకిస్థాన్ రక్షణ మంత్రి తాలిబన్ దేశంపై యుద్ధాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇరు దేశాలు ఒకదానిపై మరొకటి దాడుల పాల్పడుతున్నాయి. మిగతా 2లో

## తెలంగాణలో ఏం జరుగుతుందో రాహుల్ గాంధీ తెలుసుకోవాలి



- రేవంత్ దుర్మార్గాలను రాహుల్ ఆపాలి: ఎంపీ ఈటల రాజేందర్ ధ్వజం
- ఫీజు రీయింబర్స్‌మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వు..
- పెద్దల జోలికి 'హైడ్రా' ఎందుకు వెళ్లడం లేదు?
- కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సాగిస్తున్న దుర్మార్గాలను రాహుల్ గాంధీ ఆపాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. మూసీ పునరుజ్జీవనం పేరుతో నిరుపేదల ఇళ్లను మిగతా 2లో

ఈ సమావేశంలో యాంత్రికంగా కాదు ఒక భావోద్వేగ బంధంతో పాల్గొన్నాను

శిక్షణ పూర్తి చేసుకున్న గ్రూప్-1, 2 అధికారులతో సీఎం రేవంత్ భేటీ

ముఖ్యమంత్రిగా కాకుండా పెద్దన్నలా కలిశానన్న రేవంత్

నియామకాలను అడ్డుకునేందుకు జరిగిన కుట్రలను ఛేదించామని వెల్లడి

ప్రభుత్వ ఉద్యోగులపై ఉన్న నానుడిని చెరిపేయాలని పిలుపు

రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో ఈ ఏడాది నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను (టీపీఎస్‌లు) ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

పైలెట్ ప్రాజెక్టు తరహాలో నియోజకవర్గంలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలన్నారు.

తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, బోధనా సిబ్బంది,రవాణా సౌకర్యం కలిగిన రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు.

నగరంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

రాష్ట్ర విద్యా కమిషన్ చేసిన సిఫారసులపై స్పందించారు.

## 2026-2027 నుంచి

# బ్రేక్ ఫాస్ట్, పాలు

**ఈ ఏడాది నుంచి విద్యార్థులకు కిట్**

**సాంకేతికతతో 'క్యూర్' స్కూళ్లు**

**పేదలకు సేవ చేయాలి**


**ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరు: సీఎం రేవంత్**



'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో నిర్మించాలి. వీటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి. ఏడాదిలో క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12 ఇంటిగ్రేటెడ్ నూతన పాఠశాలల నిర్మాణం పూర్తి కావాలి.

రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో ఈ ఏడాది నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను (టీపీఎస్‌లు) ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు తరహాలో నియోజకవర్గంలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలన్నారు. తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, మిగతా 2లో

## విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా..?



- వనపర్తి పట్టణంలోని మెడికల్ కళాశాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విద్యార్థులను కలసి కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
- మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8ఎకరాల స్థలం కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.
- జిల్లా కేంద్రంలో అత్యంత ఉన్నత ప్రమాణాలతో మెడికల్ కళాశాల ఉండాలని భావి తరాల విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండాలని మెడికల్, ప్యారా మెడికల్, హాస్టల్, రీసెర్చ్ సెంటర్, వసతిని దృష్టిలో ఉంచుకొని 50ఎకరాలతో సువిశాలమైన మెడికల్ కళాశాల ఆవరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వనపర్తి పట్టణంలోని మెడికల్ కళాశాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విద్యార్థులను కలసి మిగతా 2లో

## కేసు నుంచి కడిగిన


# ముత్యంలా బయటకు వచ్చాను

**మీరు నా వల్ల ఓడిపోయారా? కేటీఆర్ ట్వీట్‌పై కవిత ఫైర్**

అన్యాయంగా నన్ను జైల్లో పెట్టారు.. కోర్టు తీర్పుపై కవిత భావోద్వేగపూరిత వ్యాఖ్యలు

లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు క్లీన్‌చిట్ ఇస్తూ సీబీఐ నమోదు చేసిన కేసును డిస్మిస్ చేసింది.

రాజకీయ దురుద్దేశంతోనే ఆ కేసును పెట్టారని ఆరోపించారు.



లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు క్లీన్‌చిట్ ఇస్తూ సీబీఐ నమోదు చేసిన కేసును డిస్మిస్ చేసింది. ఈ క్రమంలోనే కోర్టు తీర్పుపై కవిత తొలిసారి స్పందించారు. మిగతా 2లో

## బంధం బలోపేతం



రెండు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం

త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో భారత ప్రధాని మోదీ భేటీ

కీలక రంగాల్లో కలిసికట్టుగా పని చేయాలని తీర్మానం

భారత్, ఇజ్రాయెల్ మధ్య 17 ఒప్పందాలపై సంతకాలు

జెరూసలేం: భారత్, ఇజ్రాయెల్ దేశాలు కాల పరీక్షకు నిలిచిన తమ అనుబంధాన్ని ప్రత్యేక వ్యూహాత్మక మిగతా 2లో

## కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత,

# ప్రతి చొరబాటుదారుడిని తరిమికొడతాం

**చొరబాటు దారులను తరిమేస్తాం: అమిత్ షా**

భారత నేల నుంచి ప్రతి చొరబాటుదారుడిని తరిమేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు.

వారిని కేవలం ఓటరు జాబితా నుంచే కాక.. భారత నేల నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు.

బంగ్లాదేశ్‌నేపాల్ సరిహద్దు వెంబడి బీహార్‌లోని కిషన్‌గంజ్, అరారియా, పూర్ణియా, కతిహార్ జిల్లాలతో కూడిన సీమాంచల్ ప్రాంతంలో షా మూడు రోజుల పర్యటనను ప్రారంభించారు.



అరారియా: భారత నేల నుంచి ప్రతి చొరబాటుదారుడిని తరిమేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. వారిని కేవలం ఓటరు జాబితా నుంచే కాక.. భారత నేల నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్ లోని సీమాంచల్ నుంచి మిగతా 2లో

## హైదరాబాద్ నగరంలో బస్తీల్లో జనాభా వేగంగా పెరుగుతోంది



- సమస్యల పరిష్కారం కోసం కిషన్ రెడ్డి బస్తీ బాట
- సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బౌద్ధనగర్, సీతాఫల్మండి, మెట్టుగూడ డివిజన్ లలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బస్తీ వాసులతో కలిసి గల్లీల్లో కలియ తిరిగారు
- ఈ సందర్భంగా పేదల సంక్షేమం, స్థానికుల మౌలిక సమస్యలపై దృష్టి సారించి, ప్రజలను స్వయంగా కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు
- వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బౌద్ధనగర్, సీతాఫల్మండి, మెట్టుగూడ డివిజన్ లలో మిగతా 2లో

తమ నేతలపై పెట్టిన కేసులన్నీ అబద్ధమని తేలుతుందని ధీమా

కాంగ్రెస్, బీజేపీలు మీడియా ట్రయల్స్‌తో దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శలు

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు కోర్టులో న్యాయం జరిగిందని, ఇదే విధంగా తమ పార్టీ నేతలపై పెట్టిన ప్రతి ఒక్క అక్రమ కేసు వీగిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

కల్పిత ఆరోపణలతో సృష్టించిన ఈ కేసు ద్వారా బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీశారని ఆయన ఆరోపించారు

ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు.

కేటీఆర్ తన ప్రకటనలో, "లిక్కర్ స్కాం అనే కట్టుకథతో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూల్చేశారు.

అదే కథనాన్ని అడ్డం పెట్టుకుని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను రాజకీయంగా నష్టపరిచారు.

ఈరోజు కోర్టులో కవిత గారికి న్యాయం జరిగింది. ఇదే స్ఫూర్తితో మా నేతలపై బనాయించిన ప్రతి కేసు అబద్ధమని, రాజకీయ ప్రేరేపితమని, కల్పితమని త్వరలోనే రుజువవుతుంది" అని పేర్కొన్నారు.

## వీళ్లు మంత్రులు కాదు..

# రియల్ ఎస్టేట్ బ్రోకర్లు

**న్యాయం గెలిచింది**

**లిక్కర్ స్కాం పేరుతో బీఆర్ఎస్‌ను రాజకీయంగా దెబ్బతీశారు**

**కోర్టులో కవితకు న్యాయం జరిగిందన్న కేటీఆర్**

"లిక్కర్ స్కాం అనే కట్టుకథతో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూల్చేశారు. అదే కథనాన్ని అడ్డం పెట్టుకుని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను రాజకీయంగా నష్టపరిచారు. ఈరోజు కోర్టులో కవిత గారికి న్యాయం జరిగింది.




ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు కోర్టులో న్యాయం జరిగిందని, ఇదే విధంగా తమ పార్టీ నేతలపై పెట్టిన ప్రతి ఒక్క అక్రమ కేసు వీగిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కల్పిత ఆరోపణలతో సృష్టించిన మిగతా 2లో

## తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట.. రూ. 745 కోట్ల బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం!



- హామీ నెరవేర్చిన సర్కార్
- పంచాయతీలకూ నిధుల పంపిణీ
- పెండింగ్ బకాయిల విడుదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు
- విడతల వారీగా బకాయిల చెల్లింపు ప్రక్రియ షురూ
- గ్రామ పంచాయతీలకు సైతం రూ. 389 కోట్ల నిధులు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. మిగతా 2లో

## పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్‌లు దాడుల్లో వందకు పైగా మృతి!

పాక్ సైన్యం వెల్లడించింది.ఇరువైపు కేవలం ఇద్దరు మాత్రమే మృతిచెందారని ముగ్గురు గాయపడ్డారని పాక్ తెలిపింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ కీలక ప్రకటన చేసింది. ఆఫ్ఘన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.పాకిస్థాన్ మరియు ఆఫ్ఘనిస్థాన్ దేశాల మధ్య సరిహద్దు వివాదం ముదిరి పాకాన పడింది. శుక్రవారం తెల్లవారుజామున పాక్ వైమానిక దళాలు ఆఫ్ఘన్ భూభాగంపై దాడులకు దిగడంతో ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.ఈ గగనతలంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-16 ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్లు ఆఫ్ఘన్ మీడియా ప్రతినిధులు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించిన ఒక విమానం మంటల్లో కాలిపోతున్న దృశ్యాలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అయ్యాయి. నిజనిర్ధారణ : ఈ వీడియోపై జాతీయ మీడియా సంస్థలు పరిశీలన జరపగా, ఇది ఫేక్ వీడియో అని తేలింది. వీడియోలో కనిపిస్తున్న విమాన నమూనాకు, అసలైన ఎఫ్-16 జెట్‌కు ఏమాత్రం పోలిక లేదని రక్షణ నిపుణులు స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఆఫ్ఘన్ ప్రభుత్వం కానీ, పాక్ ప్రభుత్వం కానీ అధికారికంగా దీనిని ధృవీకరించలేదు.

## ఇండియాతో బంధం ఎంతో ప్రత్యేకం

ఇటీవల ఉండగా ఆ దేశ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భారత్‌తో తనకు వ్యక్తిగతంగా ఎంతో కనెక్షన్ ఉందని తెలిపారు. తన వైఫ్ సారా నెతన్యాహుని మొదటి సారి కలిసింది ఇండియన్ రెస్టారెంట్‌లోనే అని తెలిపారు.భారత్ -ఇజ్రాయెల్ మైత్రి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ద్వైపాక్షిక సంబంధాల పరంగా కాకుండా వ్యక్తిగతంగాను భారత్ అంటే ఇజ్రాయెల్‌కు ఎంతో అభిమానం. ప్రపంచంలో చాలా దేశాలు యూదులపై దాడులు చేస్తున్న సమయంలో ఇండియా వారికి అండగా నిలిచింది. అందుకు భారత్‌తో ఇజ్రాయెలీలకు ఆత్మీయ అనుబంధం. ఇటీవల ఉండగా ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు వ్యక్తిగతంగానూ భారత్ తనకు ఎంతో ప్రత్యేకమని తెలిపారు."నాకు వ్యక్తిగతంగా భారత్ ఎంతో ప్రత్యేకం. నా మొదటి,లేదా రెండవ సారి నా వైఫ్ సారాను ఇండియన్ రెస్టారెంట్‌లోనూ కలిశాను. అప్పుడే మాత్రమే కాదు. ఆ డేట్ ఎంతో అద్భుతంగా సాగింది." అన్నారు. ఆ రెస్టారెంట్‌ను రీనా పుష్కర్ణ అనే భారతీయురాలు నడిపిస్తుంది. ఆమె కర్రీ క్వీన్ గా ఎంతో ఫేమస్ అయ్యారు. భారతీయ వంటకాలను ఇజ్రాయెల్‌కు పరిచయం చేసిన ఘనత తనకే దక్కుతుందన్నారు. భారత్-ఇజ్రాయెల్ మధ్య సాంస్కృతిక రాయభారిగా తను పనిచేస్తుందన్నారు. గతంలో భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ వచ్చినప్పుడు ఆ రెస్టారెంట్‌లోనూ విందు ఇచ్చామని భోజనం అద్భుతమని మోదీ ప్రశంసించారని తెలిపారు. ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన మోదీకి ఇజ్రాయెల్‌లో ఘన స్వాగతం లభించింది.

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ యుద్ధం.. సీన్‌లోకి ఎంటరైన ఇరాన్

తాజాగా 133 మంది ఆఫ్ఘన్ తాలిబన్ కార్యకర్తలను హతమార్చినట్లు పాకిస్థాన్ తెలిపింది. తమ ఆర్మీ దాడిలో 133 మంది మరణించగా మరో 200 మంది తాలిబన్లు గాయపడ్డారని పేర్కొంది. అంతే కాకుండా ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ పోస్టులను ధ్వంసం చేసినట్టు పాక్ తెలిపింది. మరోవైపు పాకిస్థాన్ విమానాలను కూల్చివేసినట్లు ఆఫ్ఘనిస్థాన్ పేర్కొంది.తాలిబన్ దళాలు 19 చెక్ పోస్టులను స్వాధీనం చేసుకున్నాయని ప్రకటించింది. 55మంది పాకిస్థానీ సైనికులను హతమార్చారని తెలిపింది. ఇక రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుంటే సీన్ లోకి ఇరాన్ ఎంట్రీ ఇచ్చింది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రెండు దేశాల మధ్య చర్చలు సులభతరం చేయడానికి, రెండు దేశాల మధ్య అవగాహన మరియు సహకారం పెంపొందించడానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ఎక్స్ పోస్ట్ ద్వారా తెలిపారు.

## తెలంగాణలో ఏం జరుగుతుందో రాహుల్ గాంధీ తెలుసుకోవాలి

కూల్చివేస్తామంటే ఒప్పుకోమని స్పష్టం చేశారు. ఏదైనా అభివృద్ధి పనులు చేయదలుచుకుంటే పేదల జీవితాలతో చెలగాటం ఆడే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఈ పరిణామాలు ప్రస్తుత ప్రభుత్వానికి అర్థం కాకపోవచ్చు కానీ, భవిష్యత్తులో కష్టాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఈటల అన్నారు.'గాంధీ సరోవర్' పేరుతో మహాత్మా గాంధీ విగ్రహ ప్రతిష్ఠ చేయడం బాగానే ఉంది కానీ.. గత మూడు, నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అరిగోస పడుతున్నారని గుర్తు చేశారు. మరోవైపు శేష జీవితాన్ని హాయిగా గడపాల్సిన రిటైర్ అయిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం సెక్రటేరియట్ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని కామెంట్ చేశారు. రాష్ట్రంలో ఇన్ని సమస్యలుంటే రూ.వేల కోట్లతో గాంధీ విగ్రహం పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఖమ్మంలో కోర్టు ఆదేశాలతోనే ఇళ్ల కూల్చివేతలు చేపడుతున్నామని కలెక్టర్ చెబుతున్నారని.. కోర్టులు కూడా నిరుపేదల విషయంలో ఆలోచన చేసి తీర్పులు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈటల అభిప్రాయపడ్డారు.మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులకు తాము అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్పడుతున్న దుర్మార్గాలను రాహుల్ గాంధీ తక్షణమే ఆపాలని మండిపడ్డారు. రాష్ట్రంలోని కూల్చివేతల అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. పెద్ద నాయకుల జోలికి 'హైడ్రా' ఎందుకు వెళ్లడం లేదో సీఎం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఖమ్మంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో 40, 50 ఏళ్ల క్రితం నుంచి ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారని, అటువంటి ఇళ్లను నేలమట్టం చేశారని ఆరోపించారు. బాధితులకు తాము తప్పకుండా అండగా ఉండి తీరుతామని ఈటల స్పష్టం చేశారు.తెలంగాణలో ఏం జరుగుతుందో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలుసుకోవాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

## విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా..?

కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8ఎకరాల స్థలం కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అత్యంత ఉన్నత ప్రమాణాలతో మెడికల్ కళాశాల ఉండాలని భావి తరాల విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండాలని మెడికల్, ప్యారా మెడికల్, హాస్టల్, రీసెర్చ్ సెంటర్, వసతిని దృష్టిలో ఉంచుకొని 50ఎకరాలతో సువిశాలమైన మెడికల్ కళాశాల ఆవరణ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ప్రభుత్వం అనాలోచిత చర్యలతో మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8ఎకరాలు కేటాయించడం అనైతిక చర్య అని దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో మెడికల్ కళాశాలకు అనేక మౌలిక వసతుల కోసం స్థలం అవసరమని ప్రభుత్వం పునఃపరిశీలించి యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలమును ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు అనేకం ఉన్నాయని వాటిలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలని, మాకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. సంప్రదింపులు, చర్చలు లేకుండా ఏకపక్షంగా కేటాయించడం పద్ధతి కాదన్నారు. మెడికల్ కాలేజీలు వెలువడే వ్యర్థాలు డిస్పోజల్ మేనేజ్మెంట్ ద్వారా దూరం చేయడం జరుగుతుందని అటువంటి ఆవరణలో స్కూల్ ఏర్పాటు చేయడం విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం అడటమేనని పేర్కొన్నారు.

## హైదరాబాద్ నగరంలో బస్తీల్లో జనాభా వేగంగా పెరుగుతోంది

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బస్తీ వాసులతో కలిసి గల్లీల్లో కలియ తిరిగారు ఈ సందర్భంగా పేదల సంక్షేమం, స్థానికుల మౌలిక సమస్యలపై దృష్టి సారించి, ప్రజలను స్వయంగా కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో బస్తీల్లో జనాభా వేగంగా పెరుగుతోందని, ప్రతిరోజూ కొత్త కాలనీలు, కొత్త అపార్ట్‌మెంట్లు వెలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి నగర స్వరూపమే మారిపోతోందని వ్యాఖ్యానించారు.150 డివిజన్లు ఉన్న జీహెచ్ఎంసీని 300 డివిజన్లుగా విభజించి, ఒక్క కార్పొరేషన్‌ను మూడు ముక్కలుగా చేయడం వెనుక భారతీయ జనతా పార్టీని రాజకీయంగా దెబ్బతీయాలనే అక్కసే కారణమని ఆరోపించారు. హైదరాబాద్ కోర్ సిటీని మజ్లిస్ పార్టీకి అప్పగించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తోందన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొదిలేశాయని విమర్శించారు.హైదరాబాద్‌కు తగినంత నీటిని తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎండాకాలం మొదలవడంతో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండాకాలం మొదలు ముందే హైదరాబాద్‌లో వర్షపు నీటి కాలువల్లో యుద్ధప్రాతిపదికన సిల్ట్ తొలగించాల్సి ఉండగా, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పేపర్ల మీద మాత్రం కాంట్రాక్టర్లు సిల్ట్ తీసినట్లు చూపించి, చెల్లింపులు చేసుకున్నారని ఆరోపించారు.బస్తీల్లో కాలువల్లో పేరుకుపోయిన పూడికను కూడా తొలగించడం లేదని, దీని వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని తెలిపారు. హైదరాబాద్ ప్రజల సమస్యలను పరిష్కరించే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదే ఉందని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి, పెండింగ్‌లో ఉన్న సమస్యలపై తక్షణమే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జీహెచ్ఎంసీ పాలకవర్గం రద్దయిన నేపథ్యంలో, ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట..

## రూ. 745 కోట్ల బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం!

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ. 745 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేశారు.ఉద్యోగ సంఘాలతో గతంలో జరిపిన చర్చల సందర్భంగా.. పెండింగ్ బకాయిలను విడతల వారీగా క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా ఈ భారీ మొత్తాన్ని కేటాయించింది. జీతాలు, పెన్షన్లు మరియు ఇతర అలవెన్సుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ నిర్ణయంతో పెద్ద ఉపశమనం లభించినట్లయింది.స్థానిక సంస్థల బలోపేతానికి కూడా ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ.389 కోట్ల నిధులను విడుదల చేసింది. దీనివల్ల గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అత్యవసర పనులకు మార్గం సుగమం కానుంది.

# 2026-2027 నుంచి బ్రేక్ ఫాస్ట్, పాలు

బోధనా సిబ్బంది, రవాణా సౌకర్యం కలిగిన రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర విద్యా కమిషన్ చేసిన సిఫారసులపై స్పందించారు. టీపీఎస్‌ల ఏర్పాటు సహా పలు కీలక అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో నిర్మించాలి. వీటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి. ఏడాదిలో క్యూర్ పరిధిలో నిర్దేశించుకున్న 12 ఇంటిగ్రేటెడ్ నూతన పాఠశాలల నిర్మాణం పూర్తి కావాలి. నగరంలోని భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లలో ఉండే అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఉండాలి.క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 పాఠశాలలు, అదనపు గదులు, ఇతర వ సతులు కల్పించనున్న 164 పాఠశాలలకు సంబంధించిన పనుల్లో ఎటువంటి రాజీ పడకూడదు. ప్రభుత్వఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారంరోజులు విద్యా సంబంధిత అంశాలకు కేటాయించాలి. ప్రజా ప్రతినిధులు, అధికారులు.. పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవసరమైన వసతు ల కల్పన, ఇతర అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచి దాని బోధనకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలి. ఏఐపై బోధకులకు శిక్షణ ఇవ్వాలి. సాంకేతిక విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందుకు వెళ్ళాల్సి ఉంది. పాలిటెక్నిక్ కళాశాలలు, ఏటీసీల్లో ఏఐ ఆధారిత కోర్సులు వెంటనే ప్రారంభించాలి. 20262027 విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అమలు చేయాలి. ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి విద్యార్థుల వరకు ఉదయం పూట అల్పాహారం ఇవ్వాలి. (ఈ పథకం అమలుకు సంబంధించి హరేకృష్ణ మిషన్ ప్రతినిధులకు సీఎం పలు సూచనలు చేశారు). బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు ప్రతి విద్యార్థికి పాలు అందజేయాలి. పాలను విజయ డెయిరీ నుంచి సేకరించాలి. విద్యార్థులకు ఎన్ని కేలరీలు అందజేస్తున్నామో తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి ఒక కిట్ అందజేయాలి. అందులో స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, రంగుల పెన్సిళ్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండాలి. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని బడ్జెట్‌లో పొందుపర్చేలా చూడాలి. అన్ని విశ్వ విద్యాలయాలకు నిధులు కేటాయిస్తాం..' అని సీఎం తెలిపారు. అవసరమైన నిధులపై నివేదిక ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డిని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1,గ్రూప్ 2 నూతన ఆఫీసర్ల శిక్షణకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను సీఎం రేవంత్‌రెడ్డి తిలకించారు. 'మీరు మొన్న విద్యార్థులు, నిన్న నిరుద్యోగులు,ఈ రోజు అధికారులు. ప్రజా పాలనలో 4 కోట్ల తెలంగాణ ప్రజలకు మీరు సేవలు అందించబోతున్నారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని ఒప్పుకోరు. రాంజీ గోండు,కొమరం భీం రాజ్యాల కోసం పోరాటం చేయలేదు. అధిపత్యం చెలాయిస్తున్న వారిపైన తిరుగుబాటు చేశారు. కాకతీయ సామ్రాజ్యం పైన సమ్మక్క సారలమ్మ తిరుగుబాటు చేశారు. అందుకే వారు వనదేవతలుగా గౌర్వించబడుతున్నారు. అధికారులుగా బాధ్యతలు సేకరిస్తున్న మీరు ప్రజల ఆకాంక్షలు,అమరవీరుల స్ఫూర్తి గుర్తు పెట్టుకోవాలి. మొదటి ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన రావి నారాయణ రెడ్డి తెలంగాణ బిడ్డ. 6 లక్షల మంది పోటీపడితే 582 మంది గ్రూప్ 1,775 మంది గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించారు. 15 ఏళ్ల పాటు గ్రూప్ 1 ఉద్యోగాలు భర్తీ చేయలేదు. ప్రజా ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించి ఆకాంక్షలను నెరవేర్చింది. టీజీపీఎస్‌ని ప్రక్షాళన చేశాం. గ్రూప్ పరీక్షల పైన అవగాహన ఉన్న వాళ్ళని చైర్మన్ గా,సభ్యులుగా నియమించాం. ప్రశ్నా పత్రాలు జిరాక్స్ సెంటర్‌లలో అమ్మేందుకు అవకాశం లేకుండా చేశాం. గ్రూప్ 1 నికి ఎంపికైన ఆనందం 24 గంటలు లేకుండా గిట్టని వాళ్ళు కోర్ట్ కు వెళ్లారు. అభ్యర్థులు ఒక్క తప్పు చేయలేదు. మెరిట్ మీద ఎంపిక అయ్యారని ప్రభుత్వం భావించి సుప్రీంకోర్టు వరకు వెళ్లి కొట్లాడింది. అధికారులు అయ్యాక బాధ్యత మరిచిపోయి మనిషిగా పతనం కావద్దు. సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేసే బాధ్యత మీదే..ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరు. నేను మెకానికల్‌గా మిమ్మల్ని కలవలేదు. ఎమోషనల్,అటాచ్‌మెంట్‌తో కలిసి పని చేశాను. పేదవారికి సాయం చేసేముందు తల్లితండ్రులను గుర్తు పెట్టుకోవాలి. తెలంగాణ రాష్ట్ర తొలి గ్రూప్-1, గ్రూప్-2 అధికారులుగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న యువ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు.

# వీళ్లు మంత్రులు కాదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్లు

ఈ కేసు ద్వారా బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీశారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు.కేటీఆర్ తన ప్రకటనలో, "లిక్కర్ స్కాం అనే కట్టుకథతో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూల్చేశారు. అదే కథనాన్ని అడ్డం పెట్టుకుని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను రాజకీయంగా నష్టపరిచారు. ఈరోజు కోర్టులో కవిత గారికి న్యాయం జరిగింది. ఇదే స్ఫూర్తితో మా నేతలపై బనాయించిన ప్రతి కేసు అబద్ధమని, రాజకీయ ప్రేరేపితమని, కల్పితమని త్వరలోనే రుజువవుతుంది" అని పేర్కొన్నారు. ఆ నిజం నిలదొక్కుకునే వరకు కాంగ్రెస్, బీజేపీల నుంచి నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు.ప్రధాన పార్టీలు చేసే ఆరోపణలకు మీడియా ట్రయల్స్ తోడై తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. "దురదృష్టవశాత్తు ఇదే 'న్యూ ఇండియా'లో కొత్త ధోరణిగా మారింది. ఇక్కడ ఆధారాలతో పనిలేదు, ఆరోపణలు చేస్తే చాలు. న్యాయ ప్రక్రియ స్థానంలో మీడియా కథనాలు ప్రచారం పొందుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ, ఎన్ని కుట్రలు చేసినా, ఎంత దుష్ప్రచారం చేసినా చివరికి న్యాయమే గెలుస్తుందని, తమపై మోపిన కేసులన్నీ అవాస్తవాలని తేలిపోవడం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవార్, మంత్రి సిసోడియాతో పాటు కల్వకుంట్ల కవితకు రౌస్ అవెన్యూ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది.కేసులో ఎలాంటి ఆధారాలు లేవని కొట్టిపారేసింది. అయితే తాజాగా దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. లిక్కర్ స్కామ్ కేసు పేరుతో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని దింపేశారని అన్నారు. లిక్కర్ స్కామ్ పేరుతో బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో దెబ్బ కొట్టారని పేర్కొన్నారు. ఈ రోజు కోర్టులో కవితకు న్యాయం జరిగిందని తెలిపారు.అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులపై నమోదైన ప్రతి తప్పుడు కేసు, రాజకీయ ప్రేరేపిత కేసులేనని తెలుతాయని చెప్పారు. నిజం గెలవనంత వరకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి ఆరోపణలు వస్తూనే ఉంటాయన్నారు. ప్రజలను తప్పుదారిపట్టించేలా రూపొందించిన మీడియా కథనాలు వచ్చాయన్నారు. దురదృష్టవశాత్తు ఇది ఇండియాలో కొత్త ప్రమాణంగా మారిందన్నారు. ఇక్కడ ఆరోపణలు నిజాలను కనుమరుగయ్యేలా చేస్తాయని, మీడియా కథనాలు వాటికి ప్రత్యామ్నాయంగా పనిచేస్తాయన్నారు. కానీ చివరికి న్యాయమే గెలుస్తుందని స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవార్, మంత్రి సిసోడియాతో పాటు కల్వకుంట్ల కవితకు రౌస్ అవెన్యూ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది.కేసులో ఎలాంటి ఆధారాలు లేవని కొట్టిపారేసింది. అయితే తాజాగా దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. లిక్కర్ స్కామ్ కేసు పేరుతో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని దింపేశారని అన్నారు. లిక్కర్ స్కామ్ పేరుతో బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో దెబ్బ కొట్టారని పేర్కొన్నారు. ఈ రోజు కోర్టులో కవితకు న్యాయం జరిగిందని తెలిపారు.అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులపై నమోదైన ప్రతి తప్పుడు కేసు, రాజకీయ ప్రేరేపిత కేసులేనని తెలుతాయని చెప్పారు. నిజం గెలవనంత వరకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి ఆరోపణలు వస్తూనే ఉంటాయన్నారు. ప్రజలను తప్పుదారిపట్టించేలా రూపొందించిన మీడియా కథనాలు వచ్చాయన్నారు. దురదృష్టవశాత్తు ఇది ఇండియాలో కొత్త ప్రమాణంగా మారిందన్నారు. ఇక్కడ ఆరోపణలు నిజాలను కనుమరుగయ్యేలా చేస్తాయని, మీడియా కథనాలు వాటికి ప్రత్యామ్నాయంగా పనిచేస్తాయన్నారు. కానీ చివరికి న్యాయమే గెలుస్తుందని స్పష్టం చేశారు.ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో నిర్మించుకున్న సుమారు 650 ఇళ్లను రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేశారు.అయితే, తమకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం ఇంట్లోని సామాన్లు సర్దుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా జేసీబీలతో తమ ఇళ్లను నేలమట్టం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలోనే వెలుగుమట్ల భూదాన్ భూముల్లోని కూల్చివేతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. "గాంధీ కుటుంబానికి రూ. వెయ్యి కోట్లు పంపుతానని రేవంత్ రెడ్డి ప్రామిస్ చేశారు. అందుకే పేదల ఇళ్లు కూల్చి, భూములు అమ్మి డబ్బులు సిద్ధం చేయాలని చూస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు.

# కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చాను

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ దురుద్దేశంతోనే ఆ కేసును పెట్టారని ఆరోపించారు. కేసు నుంచి తాను కడిగిన ముత్యంలా బయటకు వచ్చానని పేర్కొన్నారు.ఈ విషయంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుంచి తాను రాజకీయ కక్షతోనే ఈ కేసు పెట్టారని చెప్పానని.. ఆ విషయం తాజాగా కోర్టు తీర్పుతో స్పష్టమైందని అన్నారు. అన్యాయంగా తనను ఐదున్నర నెలల పాటు జైలులో పెట్టి కుటుంబానికి దూరం చేశారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. లిక్కర్ కేసు పొలిటికల్ కోణంలో పెట్టిందని అనాడే.. కేసీఆర్ కూడా చెప్పారని గుర్తు చేశారు. తనపైపై ఇన్నాళ్లు దుష్ప్రచారం చేసిన వాళ్లు ఇప్పుడేం సమాధానం చెబుతారంటూ కవిత ఆగ్రహంతో ప్రశ్నించారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమికి లిక్కర్ కేసు కారణం అని కేటీఆర్ చేసిన ట్వీట్ పై కవిత స్పందించారు. బీఆర్ఎస్ ఓడిపోవడానికి నేను కారణమా అంటూ ప్రశ్నించారు.ఓటమికి లిక్కర్ కేసు కారణం అని కేటీఆర్ కూడా ట్వీట్ చేశారన్నారు. తనపై కేసు పెట్టింది పార్టీ కోసం కాదా అని ప్రశ్నించారు. తప్పు తేలకుండానే తన వ్యక్తిత్వ హననం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పెట్టినప్పుడు, తప్పుడు ప్రచారం చేసినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.ఓటమిని తనపై రుద్దాలని చూస్తే ప్రజలు ఊరుకోరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఏం మాట్లాడినా చెల్లుతుందని అనుకుంటున్నారని అన్నారు. తప్పు చేయకపోయినా ఏడాదిగా మానసిక క్షోభ అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల్లో కొత్త పార్టీ పెట్టబోతున్నానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటే అంటూ సమాధానం షాకింగ్ కామెంట్లు చేశారు.ఢిల్లీ మద్యం స్కాం కేసులో ఇవాళ ఢిల్లీ కోర్టు తనకు క్లీన్ చిట్ ఇచ్చిన నేపథ్యంలో కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ను ఉద్దేశించి తన సోదరుడు కేటీఆర్ చేసిన ట్వీట్ కలకలం రేపుతోంది.ఈ ట్వీట్ లో కవితకు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని స్వాగతిస్తూనే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. దీంతో కవిత వీటిపై వెంటనే స్పందించారు. తన సోదరుడు చేసిన ట్వీట్ పై తీవ్ర విమర్శలతో కౌంటర్ ఇచ్చారు. దీంతో కవిత స్పందన కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.కేటీఆర్ తన ట్వీట్ లో ఓ పక్క కంగ్రాట్స్ చెప్తూనే, మరోవైపు తమ ప్రభుత్వం పడిపోవడానికి ఢిల్లీ మద్యం కేసే కారణమని చెప్పడాన్ని కవిత తప్పుబట్టారు. ఇవాళ పొద్దున్నుండి బీఆర్ఎస్ సోషల్ మీడియాలోనూ ఇదే ట్విస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు. తనపై కేసు పెట్టింది బీఆర్ఎస్ పార్టీ కోసమేనన్న విషయం కేటీఆర్ అర్థం చేసుకోవాలన్నారు. తాను జైలుకు వెళ్లేంత వరకూ కేటీఆర్ కానీ, కేసీఆర్ కానీ ఎందుకు ప్రెస్ మీట్ పెట్టకపోవడం ఎందుకని కవిత ప్రశ్నించారు.తనపై కేసు నమోదైతే పార్టీ నుంచి ఎలాంటి సహకారం లభించలేదన్నారు. బతుకమ్మకు తాను బ్రాండ్ అంబాసిడర్ గా మారితే వాటి స్థానంలో లిక్కర్ బాటిల్స్ పెట్టిన సమయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఎక్కడుందన్నారు. ఆనాడే మీరు వీటిని ఎదుర్కొని ఉంటే పార్టీకి ఈ గతి పట్టేది కాదన్నారు. అప్పట్లో ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వలేదన్న అంశాలతో పాటు దోపిడీ దారులకు టికెట్లు ఇవ్వొద్దని తాను చెప్పినా వినలేదన్నారు. కానీ ఇప్పుడు ఢిల్లీ కోర్టు తీర్పును అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేయాలని కేటీఆర్ చూస్తున్నారన్నారు.దేవ దేవుడు మిమ్మల్ని క్షమించరని మండిపడ్డారు. మీ దోపిడీని దేవుడు చూస్తున్నాడని.. ఊరుకోడని హెచ్చరించారు. లడ్డూపై చర్చకు రాకుండా ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించారు.చర్చ జరిగితే హెరిటేజ్ నిజాలు బయటపడతాయనే పారిపోయారా అని అన్నారు. హెరిటేజ్-ఇందాపూర్ మధ్య సంబంధం ఉందా లేదా అని ప్రశ్నించారు.

# కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రతి చొరబాటుదారుడిని తరిమికొడతాం

ప్రచారాన్ని ప్రారంభించారు. బంగ్లాదేశ్‌నేపాల్ సరిహద్దు వెంబడి బీహార్‌లోని కిషన్‌గంజ్, అరారియా, పూర్ని యా, కతిహార్ జిల్లాలతో కూడిన సీమాంచల్ ప్రాంతంలో షా మూడు రోజుల పర్యటనను ప్రారంభించారు. అరారియాలో జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. బీహార్‌లో సీమాంచల్ నుంచే చొరబాటుదారుల ఏరివేత ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రతి చొరబాటుదారుడిని తరిమికొడతామని నొక్కి చెప్పారు. చొరబాటుదారులు జాతీయ భద్రతకు ముప్పుగా ఆయన అభివర్ణించారు. బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచే జనాభాపరమైన చిక్కులు ఎదురవుతున్నాయని, జనాభా సమతుల్యతను, ఆయా ప్రాంతాల ప్రజల ప్రయోజనాలను కాపాడుకోవడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వీడీ సావర్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన ఘన నివాళులర్పించారు. 'భారత విప్లవకారుడు వీర్ సావర్కర్ వర్ధంతి. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో యోధుడే కాదు.. నిర్భయమైన దేశ భక్తుడు కూడా. తన సాహిత్యంతో దేశంలో దేశ భక్తిని రగిలించారు. అంటరాని తనం నిర్మూలన, జాతీయ దృక్పథం కోసం సావర్కర్ అపారమైన కృషి చేశారు. సావర్కర్‌కు నా నివాళులు'అని అమిత్ షా పేర్కొన్నారు. ఏపీఏదేశంలో మావోయిస్టు ఉద్యమం అంతమైనట్లేనా? కేంద్రప్రభుత్వం విధించిన గడువు కంటే ముందే ఆపరేషన్ కగార్ విజయవంత మవుతోందా? అంటే అవుననే అంటున్నాయి పోలీసు వర్గాలు. కొన్ని దశాబ్దాలుగా జనతన సర్కార్ లాంటి సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టు పార్టీ ఇక ఉనికి కోల్పోయినట్లేనని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. మావోయిస్టు రహిత దేశం లక్ష్యంగా కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌కు ఈ ఏడాది మార్చి 31వ తేదీని డెడ్‌లైన్‌గా నిర్ణయించిన విషయం తెలిసిందే. మావోయిస్టు రహిత దేశం లక్ష్యంలో చివరి దశకు చేరుకున్నామని ఇటీవలే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. ఈ నెల మొదటి వారంలో రాయ్‌పూర్‌లో కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు, నిఘా విభాగాల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై అడవుల్లో మిగిలిన మావోయిస్టుల ఏరివేత విషయంలో స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఆ తర్వాతఛత్తీసగఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ, ఒడిశా పోలీసులు మరో సంయుక్త ఆపరేషన్ ప్రారంభించి, నిఘా సమాచారాన్ని పంచుకుంటూ కీలక మావోయిస్టు నేత లోకేటిచందర్‌తో పాటు నలుగురిని ఎన్‌కౌంటర్ చేశారు. ఆ తర్వాత దేవ్‌జీ లక్ష్యంగా కర్రెగుట్టలపై కేంద్ర బలగాలను మోహరించి ఒత్తిడి పెంచారు. వాస్తవానికి 2019 నుంచి మావోయిస్టు పార్టీని టార్గెట్ చేసిన కేంద్రం.. పెద్ద ఎత్తున్న సీఆర్‌పీఎఫ్ దళాలను మోహరించి ప్రత్యేక ఆపరేషన్లు చేపట్టింది. సీఆర్‌పీఎఫ్‌లోని కోబ్రా దళాలు మావోయిస్టుల అడ్డాల్లో బేస్‌క్యాంపులు ఏర్పాటు చేసుకుని వేట కొనసాగించాయి. మొదటి దశలో 24 బేస్‌క్యాంపులను ఏర్పాటు చేసుకుని మావోయిస్టుల కదలికలకు చెక్ పెట్టారు. 2020లో బేస్‌క్యాంపుల సంఖ్యను 40కి పెంచారు. ప్రస్తుతం వ్యూహాత్మక ప్రాంతాల్లో 400 బేస్‌క్యాంపులు ఏర్పాటు చేసుకోవడం భద్రతా బలగాలు సాధించిన విజయంగా చెప్పవచ్చు. ఒక్కో క్యాంపులో 200-400 మంది సాయుధ పోలీసులు ఉంటారు. వీరి వద్ద అత్యాధునిక ఆయుధాలు ఉంటాయి. నైట్ విజన్ పరికరాలు, డ్రోన్లు వాడుతూ రాత్రివేళల్లో కూడా మావోయిస్టుల కదలికలను కట్టడి చేశారు. 2019 నాటికి తెలంగాణ, ఏపీ, ఛత్తీసగఢ్, బిహార్, మహారాష్ట్ర, ఒడిశా తదితర పది రాష్ట్రాల్లోని 61 జిల్లాల్లో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు జోరుగా సాగుతుండేవి. ప్రస్తుతం వారు పది జిల్లాలకే పరిమితమయ్యారు.

# బంధం బలోపేతం

భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని, ఇందుకోసం చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయాని కొచ్చాయి. గాజా శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఘర్షణల వల్ల మానవత్వం బలి కావొద్దని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ గురువారం జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భారతదేశ రక్షణ ప్రయోజనాలు మధ్య ఆసియాలో శాంతి, స్థిరత్వంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయని మోదీ ఉద్ఘాటించారు. కల్లోలిత గాజాలో సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నట్లు స్పష్టంచేశారు. మోదీ, నెతన్యాహూ భేటీ సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ మధ్య మొత్తం 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. కృత్రిమ మేధ(ఏఐ), వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, తయారీ, సంస్కృతి, సముద్ర సంబంధిత వారసత్వ బంధం, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడమే ధ్యేయంగా ఇరుదేశాలు ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతేకాకుండా రక్షణ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం బదిలీ చేసుకోవడం ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ అభివృద్ధి, ఉత్పత్తి విషయంలో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించాయి. మోదీ, నెతన్యాహు సమావేశంలో అమెరికా ఇరాన్ ఘర్షణ అంశంతోపాటు మధ్య ఆసియా పరిణామాలు ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చాయి. సమస్యలు, సంక్షోభాలను సంప్రదింపులు, దౌత్య మార్గాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడానికి శాంతియుత పరిష్కారం కోసం తమవంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్, ఇజ్రాయెల్ దేశాలు తమ సంబంధాన్ని 2017లో వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాయి. తాజాగా ఆ బంధం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది. ఆర్థిక సహకారమే రెండు దేశాలకు గ్రోత్ ఇంజన్ అని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. పరస్పరం పెట్టుబడులను ప్రోత్సహించుకోవడానికి గత ఏడాది ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై సంతకాలు చేశామని వెల్లడించారు. అతి త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకోబోతున్నామని ప్రకటించారు. ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటం సాగించాలని తాము నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. అత్యాధునిక సాంకేతికతల విషయంలో ఇజ్రాయెల్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. ఏఐ, క్వాంటమ్, క్రిటికల్ మినరల్స్ విషయంలో సహకారాన్ని వేగవంతం చేస్తామని వివరించారు. భారత యూపీఐ సేవలను ఇజ్రాయెల్‌లో ప్రవేశపెట్టడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. రక్షణ రంగంతోపాటు పౌర అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు.

# ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధే మా లక్ష్యం ప్రజల సౌకర్యమే మా ప్రాధాన్యం



ఖమ్మం :లోకల్ గైడ్ :అభివృద్ధే మా లక్ష్యండ ప్రజల సౌకర్యమే మా ప్రాధాన్యం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నా నగరంలోని 35వ డివిజన్‌లో వాసవి కళ్యాణ మండపం ఎదురుగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు శంకుస్థాపన చేశారు.మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి సుమారు రూ.11 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు పూర్తయ్యే సరికి స్థానికులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని, ప్రతి డివిజన్‌లో అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, వెండి బంగారం అసోసియేషన్ అధ్యక్షులు బందు సూర్యం, నకిరికంటి రాధాకృష్ణ, సతీష్, కార్యదర్శి గడ్డం శ్రీనివాసరావు, కుంకిమళ్ళ వేణుగోపాల్, రచ్చ శ్రీనివాసరావు, ఎడంకంటి రామారావు, సుంకరి వెంకటేశ్వర్లు, దినేష్ నాయుడు, డి.ఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నాయకన్ గూడెంలో పీవీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



కూసుమంచి:లోకల్ గైడ్ :కుసుమంచి: మండల పరిధిలోని నాయకన్ గూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్లపూడి వీరన్న నూతనంగా నిర్మించిన 'పీవీ (పవన్)ఫంక్షన్ హాల్'ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం రిబ్బన్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వసతులు ఉండటం సామాజిక కార్యక్రమాలకు దోహదపడుతుందని అన్నారు. వివాహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షుడు గొల్లపూడి వీరన్న, సూర్య కళ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఎంపీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో: గ్రామ సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్, ఉపసర్పంచ్ భీష్మాచారి, మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, కొమురెల్లి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, నాయకులు కంచర్ల వీరారెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎండి. జహంగీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ ద్వారా పత్తి కొనుగోళ్లు గడువు పెంచాలి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లాలో వేల ఎకరాల్లో నిలిచిన పత్తి పంట కొనుగోళ్ళు ఆపితే దళారుల రాజ్యం పాలవుతుందని పత్తి కొనుగోలు ప్రక్రియను మార్చి నెల చివరి వరకు కొనుగోలు సాగించాలని లేకుంటే పత్తి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతారని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు.జిల్లాలో ఇప్పటికి 40శాతం పత్తి రైతుల ఇండ్లలోనే నిల్వలుగా ఉందని వర్షాల కారణంగా,కూలీల కొరతతో పాటు రవాణా సమస్యల వల్ల పత్తి మొత్తం కొనుగోలు కేంద్రాలకు తరలించక పోయారని పేర్కొన్నారు.అధిక వర్షాలతో పత్తి ఉత్పత్తి ఆలస్యంగా జరిగిందని ఇప్పటికీ చేనులలో పత్తి ఉందని ఇలాంటి పరిస్థితుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను నిలిపివేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాలు మూసివేస్తే ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు రైతులను దోచుకునే అవకాశం ఉందని,ఇప్పటికే కొందరు వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువకే పత్తి కొనుగోలు చేస్తున్నారని,పత్తి పండించడానికి రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారని,సరైన ధర రాకపోతే అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి కోతలు విధించకుండా పత్తి కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని,ఏదైనా సమస్య ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించుకొని మార్చి చివరి వరకు సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు గడువును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారి క్యాంప్ కార్యాలయంలో



విజయవాడ:లోకల్ గైడ్ మర్యాదపూర్వకంగా కలిసి, వచ్చే నెల 5న హైదరాబాద్ లో జరగనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన ఎదులాపురం 20, 21 వార్డుల కౌన్సిలర్లు



ఖమ్మం,: లోకల్ గైడ్:ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఎదులాపురం మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గూదె మల్లయ్య, 21వ వార్డు కౌన్సిలర్ కోటమర్తి సునీత కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మండల నాయకులు గోనె భుజంగ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని ఎంపీ నివాసానికి వెళ్లగా.. ఈ సందర్భంగా నూతన కౌన్సిలర్లను ఆయన అభినందించారు. ప్రజా పాలనలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగర్ల రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కరుణగిరి యూత్ క్రికెట్ టోర్నీ బ్రోచర్ ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం :లోకల్ గైడ్:ఖమ్మం: కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో మార్చి 1వ తేదీ నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పోటీలు కేంద్రీయ విద్యాలయ రోడ్ మైదానంలో జరగనున్నాయి.టోర్నీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ యువనేత ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో ఎంపీని వారి నివాసంలో కలసి బ్రోచర్‌ను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి టోర్నమెంట్ల నిర్వహణ అవసరమని పేర్కొంటూ..పోటీలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో.. టోర్నీ నిర్వాహకులు అక్కిరాజు నరేష్, పీ.సంపత్, జి. శ్రీకాంత్, నాయుడు, పవెల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి వాట్సాప్ చాట్ బాట్: ఎన్పీడీసియల్ ఎస్‌ఈ వెల్లడి.

వినియోగదారుల ముంగిటకే విద్యుత్ సేవలు 7901628348 నంబర్‌కు హాయ్ అని పంపితే చాలు.

ఖమ్మం :లోకల్ గైడ్ : విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ అత్యాధునిక సాంకేతికతను వినియోగదారుల ముంగిట్లోకి తెచ్చిందని ఖమ్మశీ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాస చారి తెలిపారు. వినియోగదారులు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ మొబైల్ నుండే వాట్సాప్ చాట్ బాట్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఫిర్యాదు నమోదు చేసే విధానం:

**వినియోగదారులు తమ మొబైల్ నుండి 7901628348 నంబరుకు వాట్సాప్‌లో 'హాయ్' అని మెసేజ్ పంపాలి.**

వెంటనే 'హాయ్.. ఎన్పీడీసీఎల్ కాల్ సెంటర్ కు స్వాగతం' అనే సందేశంతో పాటు రిజిస్టర్ కంప్లైంట్ , ట్రాక్స్ కంప్లైంట్స్ , చాట్ విత్ ఏజెంట్ అనే ఆప్షన్లు వస్తాయి.జిస్టర్ కంప్లైంట్స్ ఎంచుకున్నాక, మీ విద్యుత్ కనెక్షన్ (యూనిక్యూ సర్వీసెస్ నెంబర్ ) వివరాలతో లేదా వివరాలు లేకుండా కూడా ఫిర్యాదు చేయవచ్చు.సర్వీస్ నంబర్ నమోదు చేయగానే వినియోగదారుని వివరాలు కనిపిస్తాయి. వాటిని నిర్ధారించాక (ఓకే చేశాక), మెనూలో సమస్య రకాన్ని ఎంచుకోవాలి.

**త్వరితగతిన పరిష్కారం, పారదర్శకత:**

ఫిర్యాదు నమోదు కాగానే ఒక కంప్లైంట్ ఐడి (ఐడి ) జనరేట్ అవుతుంది. ఈ సమాచారం వెంటనే సంబంధిత అధికారికి నివేదించబడుతుంది. ఫిర్యాదు పరిష్కారమయ్యాక వినియోగదారునికి సందేశంతో పాటు ఇవర్స్ ద్వారా కాల్ వస్తుందని ఎస్ఈ వివరించారు. ఒకవేళ పరిష్కారంపై సంతృప్తి చెందకపోతే, తిరిగి ఫిర్యాదును రీ-ఓపెన్ చేసే అవకాశం లేదా ఫీడ్ బ్యాక్ ఇచ్చే సౌకర్యం కూడా కల్పించామన్నారు.

**అదనపు సమాచారం:**

వినియోగదారులు ఎన్పిడిసిఎల్ అధికారిక వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ .టీజీనపీడీసీఎల్ . సి ఓ ఎం లోని వాట్సాప్ ఐకాన్ క్లిక్ చేసి కూడా ఈ సేవలు పొందవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 1912 ను కూడా సంప్రదించవచ్చని ఆయన కోరారు. సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన సేవలు అందించడమే సంస్థ లక్ష్యమని ఎస్ఈ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి




ఖమ్మం: లోకల్ గైడ్:భూదాన్ భూములపై ప్రతిపక్షలు చేస్తున్న ప్రచారంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ లు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం పై తీవ్ర స్థాయిల మండిపడ్డారు..అక్కడ నిజంగా పేదలు ఉంటే ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని ఆయన అన్నారు..తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని దీ=గా నాయకుల ను ప్రశ్నించారు.. ఇప్పుడు భూదాన్ భూములను ప్రభుత్వ పరంగా వినియోగిస్తుంది తప్ప ఏ ప్రయివేటు కంపెనీలకో ఒప్ప చెప్పడానికి కాదన్నారు..గత దీ=గా ప్రభుత్వం లో భూదాన్ భూముల ఆక్రమణ దారులను కాళీ చేయించడానికి ప్రయత్నం జరిగిందని..కోర్టు రెవెన్యూ అధికారులకు కాళీ చేయించే హక్కు లేదని తీర్పు ఇచ్చిందని ఆయన చెప్పారు.ఇప్పుడు సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ చేయించారని ఆయన తెలిపారు..గతంలో అక్

# మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల పదవీ బాధ్యతలు స్వీకరణ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన దావ స్వాతి,వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ లు ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమీక్షంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ముందుగా ఎమ్మెల్యేకు మున్సిపల్ కమిషనర్,వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లను ఎమ్మెల్యే శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నూతన కౌన్సిలర్ లు వార్డుల్లో తిరుగుతు ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు.ఫీల్డ్‌లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుందని,ప్రతి కౌన్సిలర్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు.పట్టణ ప్రగతికి అందరు కలిసి కట్టుగా పని చేయాలని తెలిపారు.అదేవిధంగా స్థానిక నాయకులు పలువురు మాట్లాడుతు కాంగ్రెస్ లో ఉంటు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన కొంతమంది నాయకులను గుర్తించి పార్టీ నుండి సస్పెండ్ చేసి వారికి తగిన శాస్తి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ద్రోహం చేసిన వారిని గుర్తించి వారిని వెలివేసినట్లయితే భవిష్యత్తులో పార్టీకి నష్టం వాటిల్లకుండా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్ లను,మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య,టిపిసిసి ఓబిసి సెల్ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,నాయకులు నర్సింగరావు,చిలుముల శంకర్,దావ రమేష్,బండి లక్ష్మణ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి: సత్తుపల్లిలో 'ఇందిరమ్మ - రేవంత్ రెడ్డి కాలనీ' ప్రారంభం



సత్తుపల్లి:లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పేరు మీద రాష్ట్రంలోనే మొట్టమొదటి కాలనీ సత్తుపల్లి నియోజకవర్గంలో రూపుదిద్దుకుంది. సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల సముదాయానికి "ఇందిరమ్మ - రేవంత్ రెడ్డి కాలనీ" గా నామకరణం చేస్తూ నేడు సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.సత్తుపల్లి నియోజకవర్గంలో సరికొత్త ఒరవడి:ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండగానే వారి పేరు మీద కాలనీకి నామకరణం చేయడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ మట్టా దయానంద్ ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**పైలెట్ ప్రాజెక్ట్:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా కొత్తూరు గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి, అత్యాధునిక వసతులతో ఈ కాలనీని నిర్మించారు. నేడు జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులు తమ నూతన గృహాల్లోకి ప్రవేశించారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా నేతలు పునరుద్ఘాటించారు.

# భూదాన భూములు నిరుపేదలకే దక్కాలి



( ఖమ్మం: లోకల్ గైడ్) ముగ్గురు మంత్రు దాస్టికానికి పేదలు బలి బుల్లోజర్ల రాజ్యాన్ని రేవంత్ తెస్తున్నాడుమాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు దశాబ్ద కాలం కిందట నుండి గూడు లేని పేదలందరూ కలిసి భూదాన భూముల్లో ఇల్లు నిర్మించుకుంటే వారికి కనీస వసతులు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం, అప్పజెప్పకపోగా ఆ భూమి నుండి పేదలను ఖాళీ చేయించి పెద్దలకు అప్పజెప్పే దురుద్దేశంతో పేదలపై ప్రభుత్వం,పోలీస్ వీరుచుకుపడటం ఏమిటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి జూ.రంగారావు ప్రశ్నించారు.శుక్రవారం నాడు జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి ఏం లాభమని ప్రశ్నించారు, పేదలకు ఇల్లు ఇస్తానని ఎన్నికల నాడు హామీ ఇచ్చి ఉన్న ఇల్లులు కూల్చడం ఏమిటని ఆయన మండిపడ్డారు. కనీసం పేదలకు నోటీసులైన ఇచ్చారా, అని ప్రశ్నించారు దశాబ్దాల కాలంగా నివాసం ఏర్పాటు చేసుకుని చిన్నాచిత పనులతో కుటుంబాలు పోషణం చేసుకుంటున్నా పేదల జీవితాలని బుగ్గి చేసే అధికారం మీకు ఎవరిచ్చారు అని ఆయన అన్నారు ప్రభుత్వ చర్య పేదలకు తీరని అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు అక్రమాలు చేసిన వారిని పట్టుకుని శిక్షించాలి ప్రభుత్వం పాలకులు అక్రమాలకు బలమైన బాధితులను ఎందుకు శిక్షించారాని ప్రశ్నించారు. భూదాన బోర్డు భూములు పేదలకు వ్యవసాయ నివాస యోగ్యత కోసమే ఇవ్వాలని అలాంటి భూముల్లో పేదలు నివాసం ఏర్పాటు చేసుకుంటే వారిపై కక్ష కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ దాస్టికానికి వ్యతిరేకంగా రాష్ట్రస్థాయిలో ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన సందర్భంగా హెచ్చరించారు. భూదాన ఇళ్ల స్థలాల బాధితులకు అక్కడే డబల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని తక్షణ సాయం కింద ఐదు లక్షల రూపాయలు బాధితులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, గుర్రం అచ్చయ్య, సివైపుల్లయ్య, జి.రామయ్య, ఆవుల అశోక్, కొల్లేటి నాగేశ్వరరావు, బందెల వెంకయ్య, ఆర్ శివలింగం, ఏ వెంకన్న, శిరోమణి, ఝాన్సీ, మంగతాయి, ఎం నాగేశ్వరరావు, కమ్మకోటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, కే శ్రీను, లాజర్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)చెన్నూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అన్ని విధాల అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మైనింగ్ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ తెలిపారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతు చెన్నూరు కాంగ్రెస్ నాయకులను గెలిపించి మున్సిపాలిటీలో బాధ్యతలు అప్పగించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కౌన్సిలర్లు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి,వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు.చెన్నూరు మున్సిపాలిటీలో సుమారు 50కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.అనేక వార్డుల్లో బోర్‌వెల్స్,సీసీ రోడ్లు,సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమృత్ 2.0 పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందజేస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరిట నిధులను దుర్వినియోగం చేసిందని విమర్శించిన మంత్రి,చెన్నూరు పట్టణ ప్రజలకు గోదావరి నుండి శుద్ధజలాల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు.త్వరలో పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు కూడా చేపడతామని తెలిపారు.అదేవిధంగా పట్టణంలోని కుల సంఘాల భవనాల నిర్మాణానికి ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు.మరో 6నెలల్లో గోదావరి ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.మారెమ్మవాడలో రహదారి సమస్యను పరిష్కరించామని గుర్తుచేశారు.మున్సిపాలిటీలో మరో 100కొత్త ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.దేవులవాడ,బబ్బేరు,చెలుక గ్రామాల రైతులకు సుమారు18కోట్ల పరిహారం మంజూరు చేసి పంపిణీ చేసినట్లు వివరించారు.మే నెలలో 100పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా కోటి ఇరవై లక్షల రూపాయలతో శ్మశానవాటిక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.చెన్నూరులోని ప్రతి వార్డులో సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పథంలో నడిపించిన

( ఖమ్మం: లోకల్ గైడ్) నాయకులు పుట్టారు అంతేతప్ప పేద ప్రజల భూములు లాక్కొని సంపాదనే ధ్యేయంగా భావించే నాయకులు కాదు కాంగ్రెస్ పార్టీకి ఆగత్యం లేదు . మచ్చలేని నాయకులు తుమ్మల నాగేశ్వరరావుగారు బట్టి విక్రమార్కగారు, యువ నాయకుడు మన రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి గారు మన ముఖ్యమంత్రి గారి గురించి మాట్లాడడం క్షమించరాని నేరం. పత్రికలు వారికి ఇచ్చే స్వేచ్ఛ ఇందుకేనా?ఖమ్మం జిల్లాలో పేదల భూములు లాక్కున్నారంటూ గగ్గోలు పెడుతున్న ప్రతిపక్ష నాయకులు కొద్దిగా ఆలోచించి మాట్లాడాలి గత ప్రభుత్వంలో జరిగినటువంటి భూములు కోర్టు తీర్పు కనుగుణంగా జరుగుతున్న దాన్ని అడ్డగోలుగా మాట్లాడడం, ప్రతిదీ రాజకీయ కోణంలో ఆలోచించి విమర్శించడం ప్రజల్ని తప్పుదోవ పట్టించడం బిఆర్ఎస్ వారికి అలవాటుగా మారింది

**సైబర్ నేరగాళ్లని పెంచి పోషించింది ఎవరు?**

ఈ భూములు ఎవరివి? మీ ప్రభుత్వంలో ఎందుకు ఆ తీర్పుని ఎందుకు విశ్వసించడం లేదు రాజకీయం ఎందుకు చేస్తున్నారు? సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎవరు పెంచి పోషించారు? ఇది ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇందులో మట్టా దయానంద్ గారి పాత్ర ఎంతవరకు ఉంది? ఇన్ని ఘోరాలు చేసిన వారు ఏ పార్టీలో ఉన్నారు! ఇవి అన్నీ తెలుసుకుని పత్రికల వారు బాధ్యతగా వ్యవహరించాలితప్ప పత్రికా స్వేచ్ఛని దుర్వినియోగం చేయకూడదు దయచేసి అర్థం చేసుకోండి ప్రజలకి సేవ చేసే నాయకుల్ని ఎలాంటి మచ్చలేని ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత తుమ్మల గారిని విమర్శించడం క్షమించరాని నేరం క్రింద వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులు కేసు పెట్టడం జరిగినది ఇప్పటికైనా వారిలో మార్పు రావాలని కోరుకుంటూ జై కాంగ్రెస్

# జడ్పీహెచ్ఎస్ జప్తి వీరప్ప గూడెం నందు పదవ తరగతి పరీక్షా సామాగ్రి పంపిణీ



మిర్యాలగూడ ఫిబ్రవరి 27( లోకల్ గైడ్ తెలంగాణ )మార్చి 14 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా గ్రామ యువకుడు నారా బత్తుల ఉదయ్ వారి తండ్రి జనార్ధన చారి జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు.ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన తిథి భోజనం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తిథి భోజనాన్ని నారాబత్తుల ఉదయ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి మాట్లాడుతూ దాతల సహకారాన్ని వినియోగించుకొని విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులకు సహకరించిన నారాబత్తుల ఉదయ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, చౌగాని బిక్షం ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, ఎడవల్లి దామోదర్ రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి,టి శ్రీనివాసరెడ్డి, ధీరావత్ జల్ రామ్, యన్. చంద్రకళ, రేణుక గ్రామ యువకులు లక్ష్మయ్య, క్రాంతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టమైన వాహన తనిఖీలు

-బాలానగర్, అల్లాపూర్‌లో 'విజిబుల్ పోలీసింగ్' ముమ్మరం

-బాలానగర్ ఏసిపి..నరేష్ రెడ్డి





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు నిఘాను మరింత కట్టుదిట్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తూ గల్లీ గల్లీలో గస్తీ పెంచారు. ప్రజలలో భద్రతాభావం కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో బాలానగర్, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో గురువారం విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. అనుమా నాస్పద కదలికలపై నిశితంగా దృష్టి సారించిన పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో గురుమూర్తినగర్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించ దంతో పాటు పెండింగ్ చలానాలు ఉన్న వాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే చట్టపరమైన చర్యల గురించి వాహనదారులకు వివరించారు. అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి నేతృత్వంలో విష్ణు విస్తారా రోడ్డుపై ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

-తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకుడు..బోయిని మహేశ్ యాదవ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హాఫీజ్ పేట కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా హాఫీజ్‌పేటకు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకుడు బోయిని మహేశ్ యాదవ్ ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోయిని మహేశ్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ నాయకత్వంలో ప్రజలకు మరింత చేరువై అభివృద్ధి దిశగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

# నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని నల్లగొండ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 27.( లోకల్ గైడ్).నిన్న రాత్రి నార్కట్‌పల్లి పట్టణ పరిధిలోని నల్లగొండ చౌరస్తా జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బండల లారీ వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మెడికల్ షాప్ దుకాణంలోకి దూసుకెళ్లిన ప్రమాద ఘటనపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఉదయం ప్రమాద స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలను అధికారుల ద్వారా తెలుసుకుని, సీసీ కెమెరా ఫుటేజీలు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘటన స్థలంలో ఉన్న రోడ్డు నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ పరిస్థితులు, హెచ్చరిక బోర్డుల లేమి తదితర అంశాలను పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత రోడ్డు సేఫ్టీ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు పెంచడం, రాత్రి వేళల్లో మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలను తక్షణం అమలు చేయాలని ఆర్&బి అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు





ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, రాత్రి వేళల్లో జాగ్రత్తగా వాహనాలు నడపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీ నల్లగొండ శివరాం రెడ్డి, ఎస్.ఐ విష్ణు, స్థానిక సర్పంచ్ భరత్ మరియు ఇతర పోలీసు అధికారులున్నారు.

# పెద్దేముల్ ఠాణాలో ఎస్సైలు ఎందుకు నిలవడం లేదు?

- మూడు సంవత్సరాల్లో వరుస బదిలీలు
- రాజకీయ ఒత్తిడులా? ఉన్నతాధికారుల అసంతృప్తి కారణమా?
- పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో ఆందోళన.





లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐలు స్థిరంగా ఎందుకు నిలవడం లేదు అని పలువురు చర్చించుకుంటున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఎస్సైలు స్థిరంగా కొనసాగలేకపోవడం చర్చనీయాంశమైంది.ఒక అధికారి కనీసం ఆరు నెలలు కూడా విధుల్లో కొనసాగని పరిస్థితి నెలకొనడంతో పోలీస్ వ్యవస్థలో నిరంతరత లోపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.వరుస బదిలీలకు రాజకీయ ఒత్తిళ్లే కారణమా? లేక ఉన్నతాధికారుల అసంతృప్తి కారణమా? అన్నదానిపై స్పష్టత లేకపోయినా, తరచూ అధికారుల మార్పులు ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నాయి. కేసుల దర్యాప్తు, ఫిర్యాదుల పరిష్కారం, స్థానిక పరిస్థితుల అవగాహన వంటి అంశాల్లో ఇది ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజా భద్రత దృష్ట్యా పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో స్థిరత్వం తీసుకురావాలని స్థానికులు, సామాజిక వర్గాలు కోరుతున్నాయి.

### ఎస్సైపై ఉన్నతాధికారుల ప్రభావం ఎంతవరకు? పరిపాలనా నియంత్రణ నుంచి బదిలీల వరకు విస్తరించిన అధికారాలు

పోలీస్ వ్యవస్థలో సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) స్థాయి అధికారి కీలక పాత్ర పోషిస్తాడు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, కేసుల దర్యాప్తు, చట్టవ్యవస్థ పరిరక్షణ వంటి బాధ్యతలు ఎస్సై భుజాలపై ఉంటాయి. అయితే ఈ స్థాయి అధికారిపై ఉన్నతాధికారుల ప్రభావం గణనీయంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఎస్సైలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ), డీఎస్పీ,ఎస్పీ వంటి ఉన్నతాధికారుల ఆధీనంలో పనిచేస్తారు. రోజువారీ పనితీరుపై పర్యవేక్షణ, కేసుల పురోగతిపై సమీక్షలు, స్టేషన్ నిర్వహణపై సూచనలు వంటి అంశాల్లో ఉన్నతాధికారుల నియంత్రణ కచ్చితంగా ఉంటుంది. ముఖ్యంగా సున్నితమైన కేసులు, లా & ఆర్డర్ పరిస్థితుల సమయంలో దర్యాప్తు దిశనిర్దేశం కూడా పై అధికారుల నుంచే వస్తుంది.బదిలీలు, పోస్టింగ్‌లు కూడా ఉన్నతాధికారుల సిఫారసుల ఆధారంగా నిర్ణయించబడుతాయి. ఒక ఎస్సై ఏ ప్రాంతంలో ఎంతకాలం పనిచేయాలన్నది పరిపాలనా నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. తరచూ బదిలీలు జరిగితే పనిలో నిరంతరత దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.అదేవిధంగా, పనితీరు మూల్యాంకనం, ప్రమోషన్ అవకాశాలు కూడా ఉన్నతాధికారుల అభిప్రాయాలపై ఆధారపడతాయి. క్రమశిక్షణ చర్యలు, మెమోలు, సస్పెన్షన్ వంటి అంశాలు కూడా పై స్థాయి అధికారుల పరిధిలోనే ఉంటాయి.కొన్ని సందర్భాల్లో రాజకీయ లేదా పరిపాలనా ఒత్తిళ్లు ఉన్నతాధికారుల ద్వారా దిగువ అధికారులపై ప్రభావం చూపుతాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే అధికారికంగా ఇవి వ్యవస్థపరమైన నియమావళి ప్రకారమే జరుగుతాయని పోలీసులు చెబుతుంటారు.మొత్తానికి, ఎస్సై స్థాయిలో పనిచేసే అధికారుల పనితీరు, స్థిరత్వం, కెరీర్ పురోగతి వంటి అంశాలు ఉన్నతాధికారుల నిర్ణయాలతో ముడిపడి ఉంటాయి. సానుకూల మార్గనిర్దేశం, సమన్వయం ఉంటే పోలీస్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### వరుస బదిలీలతో వ్యవస్థ పై ప్రభావం!

తక్కువ కాలంలో వరుస బదిలీలు పెద్దేముల్ పోలీస్ స్టేషన్ చర్చనీయాంశమైంది. గత మూడు సంవత్సరాల వ్యవధిలో వరుసగా సుమారు 10 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్‌లు (ఎస్సైలు) బదిలీ కావడం స్థానిక ప్రజల మరియు పోలీస్ వ్యవస్థలో ఆందోళనకు కారణమైంది. తక్కువ కాలంలో అధికారులు తరచూ మారడం వల్ల స్టేషన్ లోపలి పరిపాలన, కేసుల దర్యాప్తు, ప్రజల విశ్వాసం మరియు సిబ్బందిపై గణనీయమైన ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా ఒక ఎస్సై ప్రారంభించిన ప్రణాళికలు, విధానాలు, పనితీరును తరువాతి అధికారి కొనసాగించలేకపోవడం వల్ల నిర్ణయాల్లో స్థిరత్వం తగ్గుతుంది. దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యమవుతాయి.స్టేషన్ నిర్వహణలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉంటుంది.అదేవిధంగా కేసుల దర్యాప్తులో ఆలస్యం అవుతుంది. ఎందుకంటే ఒకకొత్త ఎస్సై ప్రాంతీయ సమస్యలను పూర్తిగా అర్థం చేసుకునే వరకు, ప్రారంభించిన కేసులపై ఫాలోఅప్ ఆలస్యమవుతుంది. సాక్ష్యాలు, ప్రామాణిక ఆధారాల పర్యవేక్షణలో అంతరాయం ఉండవచ్చు. దాంతో కేసుల పరిష్కారం నెమ్మదిగా జరుగుతుంది.వీటితోపాటు ప్రజల విశ్వాసం తగ్గడం,ప్రజలు ఒక అధికారితో స్థిరమైన సంబంధం ఏర్పరచి సమస్యలను వివరించాలనుకుంటారు. ఈ విధంగాఎప్పటికప్పుడు అధికారులు మారితే ప్రజలలో "ఇక్కడ ఎవరూ నిలవరు" అన్న భావన కలుగుతుంది. ఫిర్యాదుల నివేదికలు తగ్గడం, పోలీస్,ప్రజల సంబంధాలు బలహీనపడడం వంటి సమస్యలు చోటు చేసుకుంటాయి అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కాగాప్రతి ప్రాంతానికి ప్రత్యేక సామాజిక, రాజకీయ మరియు భౌగోళిక పరిస్థితులు ఉంటాయి. కొత్తగా వచ్చిన ఎస్సైకి ఈ పరిజ్ఞానం అభివృద్ధి చెందడానికి సమయం పడుతుంది.దాంతో సున్నితమైన సమస్యల పరిష్కారంలో లోపం ఏర్పడుతుంది.అదేవిధంగా స్థిరమైన నాయకత్వం లేకపోవడం వల్ల సిబ్బందిపై మానసిక ప్రభావం, పని ఒత్తిడి పెరుగుతుంది. అంతర్గత సమన్వయం దెబ్బతింటుంది. ఉద్యోగ సంతృప్తి తగ్గుతుంది. అయితే తక్కువ కాలంలో బదిలీలు, మార్పులు ఉంటే ప్రతికూల ప్రభావాన్ని తగ్గించవచ్చు. అంటే లావాదేవీలు, స్థానికులతో సంబంధాలు, అధికార దుర్వినియోగం వంటి వాటిని నియంత్రించవచ్చు అనే కోణంలో కూడా పోలీస్ శాఖ పనిచేస్తుంది అని విశ్లేషకుల వాదన.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా..కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బలమైన అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అండదండలతో ఆయన పోటీకి సిద్ధమవుతున్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచే టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దశలో చురుకుగా పనిచేసిన ఉద్యమ నాయకుడిగా సాయిబాబా గుర్తింపు పొందారు. పార్టీ బలోపేతానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ శేరిలింగంపల్లి ప్రాంతంలో విశ్వసనీయ నాయకుడిగా ఎదిగారు. మాట ఇస్తే నిలబెట్టుకునే నిబద్ధత, చెదరని ఆత్మవిశ్వాసం, ప్రజలకు అందుబాటులో ఉండే తత్వం ఆయన ప్రత్యేకతగా నిలిచాయి. గచ్చిబౌలి కార్పొరేటర్‌గా పనిచేసిన సమయంలో మౌలిక వసతుల అభివృద్ధి, కాలనీల సమస్యల పరిష్కారం, యువత, మహిళల సంక్షేమ కార్యక్రమాల అమలులో చురుకైన పాత్ర పోషించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ పరిష్కార మార్గాలను సూచించడం ద్వారా స్థానికంగా విస్తృత మద్దతు సంపాదించారు. కేటీఆర్ మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తానని కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తల సహకారంతో ప్రజల ఆశీస్సులు పొంది విజయం సాధిస్తాననే విశ్వాసం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే సామర్థ్యం, అనుభవం, నిబద్ధత కలిగిన నాయకుడిగా కొమిరిశెట్టి సాయిబాబా నిలుస్తారని పార్టీ నాయకులు తెలిపారు.


# ఏఐతో నైపుణ్యాభివృద్ధి..కొత్త అవకాశాలకు బాటలు

-గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్రో



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ గీతంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ఉద్యోగాలపై ప్రభావం చూపుతున్న విఘాతకర శక్తిగా భావించబడుతున్నప్పటికీ, అదే సమయంలో ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి విస్తృత అవకాశాలను సృష్టిస్తోందని రాజేందర్ కుమార్ పాత్రో తెలిపారు. ఆయన క్లైంట్ సంస్థలో సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్‌గా పనిచేస్తున్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఏరోస్పేస్ పరిశ్రమ, పురోగతి, ధోరణి, ఉద్భవిస్తున్న అవకాశాలు' అనే అంశంపై జరిగిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా ఏఐ, ఆటోమేషన్‌ను స్వీకరించాలని యువ ఏరోస్పేస్ ఇంజనీర్లను ప్రోత్సహించారు. సరైన సాధనాలు, ప్రాయోగిక పరిజ్ఞానం ఉంటే ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్‌ఫ్లోలను గణనీయంగా మెరుగుపరచవచ్చని చెప్పారు. సీఏడీ నమూనాల సృష్టిలో కూడా ఏఐ కీలక మార్పులు తీసుకురాగలదని అభిప్రాయపడ్డారు. ప్రపంచ ఏరోస్పేస్ రంగ పరిణామం, వాణిజ్య విమానాల భవిష్యత్తు, విమాన ఇంజిన్లు, నిర్మాణాలు, ఏవియానిక్స్, ఎంఆర్వో (నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్) వంటి విభాగాలపై ఆయన సమగ్ర అవగాహన కల్పించారు. 2030 నాటికి భారతదేశంలో విమానాల సంఖ్య రెట్టింపు కావచ్చని, ఎంఆర్వో రంగంలో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులతో జరిగిన చర్చలో కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఆటోమేషన్, ఏఐ సాధనాలతో అనుసంధా నించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపకల్పన చేయాలని విద్యాసంస్థలకు సూచించారు. చదువుతున్న సమయంలోనే పారిశ్రామిక శిక్షణ పొందాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి అతిథిని సత్కరించగా ఏరోస్పేస్ విభాగాధిపతి డాక్టర్ ఎం.డి. అక్తర్ ఖాన్ స్వాగత ప్రసంగం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిషోర్ జుజ్జువరపు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ ఆతిథ్య ఉపన్యాసం విద్యార్థులకు పరిశ్రమ అంతర్దృష్టులు అందించడమే కాక, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగంలో ఉన్న అవకాశాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చింది.

# రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో -పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్, పి.ఏ.నగర్‌లో తిరుపతి నివాసంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, మంగళహారతులతో అమ్మవారిని స్మరించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని, గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంకును ప్రారంభించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27. (లోకల్ గైడ్)సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని వాణిజ్య బ్యాంకులకు సంబంధించి శాఖలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని 25 వ వార్డు దేవరకొండ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది గాయత్రి కో-పరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నల్గొండ శాఖ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చే పట్టణ,గ్రామీణ ప్రాంత ఖాతాదారులకు సత్వర సేవలు అందించాలని కోరారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాపార, వాణిజ్యపరంగా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన జీ= గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను కూడా వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, స్థానిక కార్పొరేటర్ వంగూరి నవ్య శ్రీ రాఖి, 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ రమేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జూలకంటి శ్రీనివాస్, గాయత్రి బ్యాంక్ జిఎంలు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ వర్మ, రవీందర్, ఏజీఎంలు వనమాల వనిత, వంశీకృష్ణ, ఏరియా బిజినెస్ మేనేజర్ కృష్ణ, బ్రాంచ్ జూనియర్ అసిస్టెంట్లు మసీయుద్దీన్, రాజు వినోద్, క్లర్క్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# రైతు సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

భైర్క్ న్పల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో బి అర్ ఎస్ కార్యకర్తలు నాయకులు



లోకల్ గైడ్ కేశంపేట : కేశంపేట మండలం భైర్క్ న్ పల్లి గ్రామంలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కేశంపేట మండల అభివృద్ధి పథంలో మరింతగా ముందుకు సాగాలని ప్రార్థించారు. నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పెద్దతేరు మరియు ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు పనులకు సహకరిస్తానని నవీన్ కుమార్ రెడ్డి మాటిచ్చారు. అనంతరం భైర్క్ న్ పల్లి గ్రామ సర్పంచ్ సమంత. ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఏస్ నాయకులు. మాజీ సర్పంచ్ యాదగిరి రావు. బైకని యాదగిరి. బైకని వెంకటేష్ యాదవ్. కుమ్మరి వెంకటేష్. కుమ్మరి విజయ్ కుమార్. శేఖర్. డిప్యూటీ సర్పంచ్ దాస్సింగ్ నాయక్. వార్డ్ మెంబెర్ సభవత్ రాజు నాయక్ సభవత్ గోవింద్ నాయక్. వార్యా రమేష్. వార్యా హన్మంతు. మాజీ సర్పంచ్ కృష్ణయ్యా. లు పాల్గొన్నారు.

# సేవలతో ప్రజలలో విశ్వాసం.. కార్పొరేటర్ పోరులో బాలింగ్ గౌతమ్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ పరిధిలో సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు పొందిన బాలింగ్ గౌతమ్ గౌడ్ రాబోయే సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. గత 20 సంవత్సరాలుగా ఆయన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇటీవల వికలాంగులకు వీల్ చైర్లు, బీద విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. అంతేకాకుండా సానిటరీ వర్కర్లకు చీరలు అందజేయడం, అన్నదాన కార్యక్రమాలకు బియ్యం విరాళంగా ఇవ్వడం వంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు. పేద కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరైన బాలింగ్ గౌతమ్ గౌడ్ ఈసారి ప్రజా సేవను మరింత విస్తరించాలనే లక్ష్యంతో కార్పొరేటర్‌గా పోటీకి సిద్ధమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ సహకారంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు చేసిన సేవలను మరింత విస్తృతంగా కొనసాగించేందుకు ప్రజల ఆశీర్వాదం అవసరం. కార్పొరేటర్‌గా అవకాశం కల్పిస్తే అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పరిపాలనకు కట్టుబడి పనిచేస్తాను అని అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బాలింగ్ గౌతమ్ గౌడ్‌కు స్థానిక ప్రజలు మద్దతు తెలపాలని కోరుతున్నారు.

# కుటుంబ క్షేమం కోసం మద్యం సేవించి వాహనం నడపొద్దు

ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ.... వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):వాహనదారులు తమ కుటుంబ క్షేమాన్ని దృష్టిలో వుంచుకోని మద్యం సేవించి వాహనం నడపోద్దని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి వాహనదారులకు సూచించారు. ఆరైవ్ - ఆలైవ్ రెండవ విడత కార్యక్రమములో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టు పట్టుపడిన వాహనదారులకు వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో ట్రాఫిక్ ట్రైనింగ్ కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబందనలు పాటించాల్సిన అవసరం ఎంతైన వుందని.రోడ్లపై జరిగే రోడ్డు ప్రమాదాలకు మీరు బాధ్యులు కావద్దని, వాహనం నడిపే సమయంలో తమ స్వీరక్షణకై తప్పని సరిగా రోడ్డు నియమాలు పాటించాలని, ఇటీవల కాలం రాష్ట్రంలో హత్యల కన్న రోడ్డు ప్రమాదాలో మరణించిన వారి సంఖ్య అధికమని, ఈ ప్రమాదాలు అధికంగా మద్యం మత్తులో జరిగినవి పోలీసులు గుర్తించారని, మద్యం సేవించి వాహనం నడపటం కారణంగా మీతో పాటు రోడ్డుపై నడిచి వెళ్ళేవారు, ఇతర వాహనదారులు సైతం ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని. రొడ్డు ప్రమాదాల్లో ఇంటి యజమాని మరణించడంతో ఆ కుటుంబం రోడ్డు పడుతున్నాయని. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు దీనస్థితిలో తమ జీవితాలను కోనసాగిస్తూన్నాయని ఏసిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ సీతారెడ్డి, ట్రైనింగ్ సెంటర్ ఎస్.ఐ నారయణ పాల్గోన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిజేపి, టిడిపికి కోవర్టు.
## ఎస్సీ వర్గీకరణతో మాలలను అణచివేసే కుట్ర
## మాల సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మందల భాస్కర్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి27(లోకల్ గైడ్ న్యూస్):శుక్రవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల సంఘాల జే ఏ సి రాష్ట్ర చైర్మన్ మందల భాస్కర్ మాట్లాడుతూబి.జే.పి,టి.డి.పి.కి కోవార్టుగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ చేసి మాలలను అణచివేసే కుట్రలు చేస్తున్నారని మాల సంఘాల జే ఏ సి రాష్ట్ర నాయకులు ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల మూలంగా మాలలు విద్యా, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.మాల సంఘాల విద్యార్థి జే ఏ సి రాష్ట్ర చైర్మన్ మదాసి రాహుల్ రావు మాట్లాడుతూ.. అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ ద్వార మాలలను అణచివేసే కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాలలకు రిజర్వేషన్లు తొలగించే కుట్రలు చేస్తున్నారన్నారు. మాలలకు ద్రోహం చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ఏ పార్టీలో ఉన్న వెంటాడి ఒడిస్తాం అని హెచ్చరించారు.మాల సంఘాల జేఏసీ గౌరవ అధ్యక్షులు చెరుకు రామచందర్ మాట్లాడుతూ.. సీఎంరేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు కనుసన్నల్లోనడుస్తూ మాలలకు అన్యాయం చేస్తే ఊరుకోబో మన్నారు. కాంగ్రెస్ పార్టీఅధిష్టానం సీఎం రేవంత్ రెడ్డి పట్ల అప్రమత్తంగా ఉండి, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పున పరిశీలించాలన్నారు.లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామన్నారు.ఈ సమావేశంలో నాయకులు బండి అశోక్, కంకణాల సంతోష్,దండు మోహన్, పానుగంటి లక్ష్మీనారాయణ, దండ్రి శ్రీనివాస్, గురిమిల్ల రాజు, శేషాద్రి నాగులు కునముల్ల అనిత, దావా రవి, బొట్టి ముచ్చుల భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించిన ఇండ్లవారి సర్వే.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అర్హులైన పేదవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వారు సర్వే కు సహకరించాలి

ఖమ్మ:లోకల్ గైడ్ :-ఈ నెల 24న ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించబడిన ఇండ్లకు సంబంధించి, వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వేను వెంటనే చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టుటకు జిల్లాలోని 14 మంది తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి సర్వే అత్యంత త్వరితగతిన పూర్తిచేయుటకు తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. సామాజిక, ఆర్థిక సర్వే పూర్తయిన తర్వాత అర్హులైన వారికి ప్రభుత్వాదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. తొలగింపబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సర్వేకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## భారీ వాహన చోదకులకు ఉచిత కంటి పరీక్షలు

-సైబరాబాద్ పోలీసుల ఫేజ్-2 అరైవ్ అలైవ్-2026 అవగాహన సదస్సు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి వట్టినాగులపల్లిలోని ఎంఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్- 2026 ఫేజ్-2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిస్టిన్ ఐ హాస్పిటల్ లు తమ ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ ద్వారా లారీలు, టిప్పర్లు, డీసీఎంలు, బస్సులు వంటి భారీ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసింది. మొత్తం 220 మంది డ్రైవర్లకు అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టులు పరీక్షలు నిర్వహించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఆందోళనకరంగా పెరుగు తోందన్నారు. కంటి చూపు లోపాలు ప్రమాదాలకు దారి తీసే అవకాశముందని, లాంగ్ డిస్టెన్స్, షార్ట్ డిస్టెన్స్, సైడ్ విజన్ సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. కుటుంబ సభ్యుల లాగే ఇతర వాహనదారుల ప్రాణాలు కూడా ముఖ్యమని భావించి ప్రతిఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలని పిలుపునిచ్చారు.ట్రాఫిక్ డీసీపీ-1, రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ..రైడర్‌తో పాటు పిల్లియన్ రైడర్లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు సంవత్సరాలు పైబడిన పిల్లలకు కూడా ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. హెల్మెట్ నిర్లక్ష్యం వల్లే అనేక మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ట్రాఫిక్ డీసీపీ-2 శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ.. దూరం, దగ్గర, పక్క చూపు స్పష్టంగా ఉండటం సురక్షిత ప్రయాణానికి కీలకమని, ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారులు, ఎస్సీఎస్సీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, గచ్చిబౌలి, రాయదుర్గం, ఆర్‌సీ పురం, కొల్లూరు, నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, భారీ వాహన డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచుల శిక్షణకు ఘనంగా ముగింపు సర్టిఫికెట్ల ప్రదానం




మిడ్జిల్ పిబ్రవరి 37 (లోకల్ గైడ్ ):మహబూబ్‌నగర్‌లో ఈరోజు నిర్వహించిన నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ , జెడ్పీ సీఈవో , డీపీఓ పాల్గొని సర్పంచులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో, పారదర్శక పాలనను అమలు చేయడంలో సర్పంచులు ముందుండాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.శిక్షణను పూర్తి చేసిన సర్పంచులకు అధికారులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. శిక్షణ ద్వారా గ్రామ పాలనపై అవగాహన పెరిగిందని పలువురు సర్పంచులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిడ్జిమండల్ కు చెందిన మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్, పెద్దగుండ్ల తాండ గ్రామ సర్పంచ్ మెగావత్ రాజు నాయక్, వాడ్యల సర్పంచ్ చంద్రయ్య, దోనూర్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మసిగుండ్లపల్లి సర్పంచ్ శ్రీశైలం యాదవ్, ఈదుల బాయి తాండ సర్పంచ్ ధర్మానాయక్, మంగలిగడ్డ తాండ సర్పంచ్ చందు నాయక్, కొత్తూరు సర్పంచ్ రాములు, లతోపాటు మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొని శిక్షణను విజయవంతంగా పూర్తిచేశారు. సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజల స్వరం గద్దర్‌కు ఘన నివాళి మార్చి 8న కల్వకుర్తి మహాసభకు మిడ్జిల్ నుంచి సంపూర్ణ మద్దతు



మిడ్జిల్ పిబ్రవరి 27 (లోకల్ గైడ్ ):ప్రజాకవి గద్దర్ జీవితమంతా అణగారిన వర్గాల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితం చేశారు. పాట, మాట, నాటకం ద్వారా ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలకు ఊపిరి పోసిన మహానేతగా గద్దర్ నిలిచారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, మార్చి 8న కల్వకుర్తిలో జరగనున్న మహాసభను విజయవంతం చేయాలనే సంకల్పంతో మిడ్జిల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పోస్టర్, కరపత్రాల విడుదల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల జంగయ్య, బరిగెల బాలయ్య, భాగం శంకరయ్య, కేశమల్ల బిక్షపతి, కొట్టగారి శేఖర్, మావిళ్ల వెంకటయ్య, బరిగెల బుచ్చయ్య, బరిగెల దేవయ్య, వి. శంకర్ నాయక్, మామిడి అశోక్, కోడిగంటి నందం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బరిగెల బాలయ్య మాట్లాడుతూ, 1984 నుంచి నేటి వరకు గద్దర్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసి ఉద్యమ బాట పట్టించిన నాయకుడిగా గద్దర్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.మహాసభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే ఇలాంటి సభలు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.మిడ్జిల్ మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ మహాసభను ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులు కోరారు. గద్దర్ ఆలోచనలు, ఆదర్శాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలంటే ప్రజల సమిష్టి భాగస్వామ్యం అత్యవసరమని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం

## బాలికల ఆరోగ్యం కోసం ప్రధాని మోదీ చారిత్రక నిర్ణయం
## కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 27:(లోకల్ గైడ్ ):భారతదేశ భవిష్యత్తును నిర్మించే మన ఆడబిడ్డల ఆరోగ్యం విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందనీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది,నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీ నర్ నందు నామాజీ ఒక ప్రకట నలో పేర్కొన్నారు. సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్) ముప్పు నుంచి బాలికలను రక్షించేం దుకు ఉచిత ఎచ్ పి వి టీకా పంపిణీ కార్యక్రమా నికి శ్రీకారం చుట్టిందనీ తెలిపా రు.ఈ వ్యాక్సిన్ ఈ నెల 28న ప్రారంభించనున్నట్లు తెలి పారు. దేశవ్యాప్తం గా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల లో14 నుంచి 15 ఏళ్ల లోపు బాలికలకు వ్యాక్సిన్ ఉచితం గా వేస్తారని తెలిపారు. తెలంగాణలో 3.30 లక్షల మందికి టీకా పంపిణీ చేయా లన్న లక్ష్యం ఉందన్నా రు.రాబోయే తరాలను ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయక త్వానికి ధన్యవాదాలు తెలిపారు. ‘ఆరోగ్య భారత్‘ దిశగా వేస్తున్న ఈ అడుగు ఎంతోమంది ప్రాణాలను కాపాడటమే కాకుండా, ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసానిస్తుందన్నారు.మీ ఇంట్లో 14-15 ఏళ్ల బాలికలు ఉంటే, సమీపం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ఈ ఉచిత టీకాను ఇప్పించండనీ సర్వికల్ క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయిసీఎం కప్ ఖో ఖో పోటీలో ఎంపికైన మహేష్

అభినందించిన సంగీత



నారాయణపేట ఫిబ్రవరి 27:(లోకల్ గైడ్ ):నారాయణపేట స్టేడియం గ్రౌండ్లో జరిగిన సీఎం కప్ 2వ ఎడిషన్ ఖో ఖో పోటీలు జరిగాయాయి.అందులోజిల్లా స్థాయిలో జరిగిన ఖో ఖో పోటీలలో జాజాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన అమ్దిపూర్ మహేష్ కుమార్ 8 వ తరగతి విద్యార్థి నల్గొం డలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో ఎంపికయ్యా డు.ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జాజాపూర్ గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థిని జాజాపూర్ గ్రామ సర్పంచ్ కె. సంగీత, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు భారతి అభినందించారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాలో జరిగే పోటీలలో జాజాపూర్ పాఠశాల నుండి ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని గ్రామానికి మంచి పేరు తేవాల ని గ్రామ సర్పంచ్ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థిని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫిసికల్ డైరెక్టర్ నర్సింలు భాను ప్రకాష్ మధుసూదన్ నరసింహ నిర్మల శిరీష రఘురాం రెడ్డి మరియు రాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సర్పంచ్ సంగీత



నారాయణపేట ఫిబ్రవరి 27(లోకల్ గైడ్ ): విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామ సర్పంచ్ కే.సంగీత నిర్వాహకులకు సూచించారు.శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను గ్రామ సర్పంచ్ కే సంగీత తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు ఉద్దేశించి మార్చ్ లో జరగ బోయే పరీక్షలకు విద్యార్థులు ఉదయము నాలుగు గంటలకు లేచి చదువుకో వాలని ప్రతి సబ్జెక్టును క్షుణ్ణం గా చదువుకొని ఎక్కువగా మార్కులు వచ్చేటట్లు చద వాలని విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు రుచికరమైనటువంటి భోజ నం చేయాలని విద్యార్థులకు ఎక్కువగా ఆకుకూరలు కూరగాయలు వంటలలో ఉపయోగించాలని బియ్యా న్ని శుభ్రంగా కడగాలని విద్యార్థులకు మెన్ ప్రకారము భోజనము వడ్డించాలని వంటగది శుభ్రంగా ఉంచుకో వాలని వంట కార్మికులకు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు భారతి భాను ప్రకాష్ నర్సింలు రాములు పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయురాలు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన పేట అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి




నారాయణపేట ఫిబ్రవరి 27:(లోకల్ గైడ్ ):నారాయణ పేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఫణిందర్ రెడ్డి శు క్రవారం బాధ్యతలు చేపట్టారు. ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శీను, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆయనకు కలెక్టరేట్ ఏవో శ్రీధర్ పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు.

## స్వపరిపాలన తో ఆకట్టుకున్న ముడుమాల్ విద్యార్థులు




నారాయణపేట 27(లోకల్ గైడ్ ):కృష్ణా మండలంలోని ,ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యా యులుగా అధికారులుగా ముస్తాబై ఆస్తుకున్నారు.ఈ సందర్భంగా కృష్ణా మండల విద్యాధికారి నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు తరాలకు ఆధా రమని కావున విద్యార్థులలో దాగివున్న ప్రతిభా పాటవాల ను నాయకత్వ లక్షణాలను సమయస్ఫూర్తిని వెలుగు తీయడం కోసము పాఠశా లలో రకరకాల విద్యా కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు విద్యార్థులు ఈరోజు స్వప రిపాలన దినోత్సవంలో అద్భుతంగా రాణించి వారు అనుభూతిని పొందడం శుభసూచకమని అన్నారు ఈనాటి సుపరిపాలన దినో త్సవంలో జిల్లా కలెక్టర్గా కార్తీక్ జిల్లా విద్యాధికారిగా నితిన్ మండల విద్యాధి కారిగా నవదీప్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ఎం శిల్పా ఉపాధ్యాయులుగా ఐశ్వర్య అమృత అలేఖ్య అనిత పద్మిని అశ్విని నర్సింలు బద్రీనాథ్ తదిత రులు పాత్రలను అను సరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృం దం కురుమయ్య జనార్దన్ రెడ్డి శ్రీనివాస్ మాధవి రమేష్ తిమ్మప్ప మీనా కుమారి కలీం తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ టీచర్ల ప్రతిష్టకు భంగంకలిగిస్తున్న విద్యా కమిషన్

ఉపాధ్యాయుల సమస్య లు ప్రస్తావించని కమిషన్ కు టీచర్ల జీతాల సంగతి ఎందుకు..?

పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి

నారాయణపేట ఫిబ్రవరి 27:(లోకల్ గైడ్ ):తెలంగాణ విద్యా కమిషన్ ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో కమిషన్ పరిధిలో లేని ఉపాధ్యాయుల జీతాల గురించి ప్రస్తావించడం విడ్డూ రమని,ఉపాధ్యాయులకు రెండు మూడు సంవత్సరా లుగా పెండింగ్ బిల్లులు రావ డంలేదని ఉపాధ్యాయుల సమస్యలు ప్రస్తా వించని కమిషన్ జీతాల గురించి ప్రస్తావించడంఉపాధ్యాయుల ప్రతిష్టకు భంగం కలిగించడ మేనని నారాయణపేట జిల్లా పిఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి ఒక ప్రకటన లో పేర్కొ న్నారు.పేదవాళ్లను ప్రభుత్వ విద్యకు దూరం చేసే చాలా విషయాలు ఈ నివేదిక లో ఉన్నాయని సమగ్రమైన అధ్య యనం చేయకుండా మండ లానికి రెండు మూడు స్కూళ్లు మాత్రమే ఉండాలని పేర్కొన డం శోచనీయమని అన్నారు. ఉపాధ్యాయుల అర్హతల విషయంలో కూడా సాంకేతిక సంస్థలు ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకోకుండా ఇష్టం వచ్చిన సిఫారసులు చేయడం జరిగిందని తెలి పారు.ప్రభుత్వ పాఠశాలలను కుదించడం పేదవాళ్లకు ప్రభు త్వ విద్యను దూరం చేయడ మేనని, వందల మంది విద్యా ర్థులను ఒకే చోట ఉంచడం వలన మధ్యాహ్న భోజ నం ,టాయిలెట్స్ వినియోగం లో పారిశుద్ధ్య సమస్యలు, విద్యార్థులపై ఏకాగ్రత ఉంచ డం మొదలగు సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి విద్యా కమిషన్ సిఫారసుల ను పునః సమీక్షించాలని పి ఆర్ టి యు నాయకులు ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 27. (లోకల్ గైడ్) రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణన్న ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ అన్న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిరసనలు పిలుపుమేరకు నల్లగొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ పెద్ద గడియారం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది .నాగ కర్నూల్ జిల్లా గ్రామం కొమ్మెర నాలుగు రోజుల క్రితం జరిగినటువంటి రజక సోదరుడు బిడ్డ రెండు నెలల పసికందుని అతికిరాతకంగా తొక్కి చంపడం జరిగింది. ఈ కంప్యూటర్ యుగంలో కూడా ఇలా చేయడం చాలా దారుణం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి .జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామానికి చెందిన మౌనిక రెండు నెలల పసికందుని అని చూడకుండా అతికిరాతకంగా కింద పడేసి తొక్కి చంపడం చాలా దారుణం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిందితులను అదుపులో తీసుకొని శిక్ష విధించి ఆ కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం, ఒక ఉద్యోగం , ప్రభుత్వం పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలనిఇలాంటి దారుణం ఇంకా ఎక్కడ జరగకుండా చర్యలు తీసుకొని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని నలగొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి డిమాండ్ చేస్తా ఉన్న నుఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ రాందేవ్ మోడీ బీసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు బీసీ సంక్షేమ సంఘం టౌన్ ప్రెసిడెంట్ పుట్టా వెంకన్న జిల్లా కార్యదర్శి నాగరాజ్ గౌడ్ బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ ఎడ్ల మహాలింగం విద్యార్థులు విద్యార్థిని పెద్ద ఎత్తున పాల్గొని ఆ కుటుంబానికి సంతాపం తెలియజేశారు

## ఐహెచ్ఆర్సీ జాతీయ కమిటీలో కొత్త నియామకాలు
## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులకు కీలక పదవులు

బిడా. కె రాజనందన్ విజ్ఞాన్ నేషనల్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ అంబాసిడర్ అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ - ఐ హెచ్ ఆర్ సి జెనీవా ఐక్యరాజ్యసమితి ఆర్థిక & సామాజిక మండలి వారి ఆధ్వర్యంలో నూతన నియమాకాలు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27 లోకల్ గైడ్ (ప్రతినిధి) అంతర్జాతీయ మానవ హక్కుల మండలి (ఐహెచ్ఆర్సీ) జాతీయ కమిటీలో కొత్త బాధ్యతలు అప్పగిస్తూ నియామకాలు చేశారు. ఈ నియామకాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు




విశిష్ట స్థానం పొందడం అభినందనీయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చీరాల పట్టణానికి చెందిన.సి రాజేశ్వరి ఆర్గనైజింగ్ సెక్రటరీ చీరాల ఆంధ్రప్రదేశ్. అదేవిధంగా హైదరాబాదుకు చెందిన డా. సమత నేషనల్ జాయింట్ సెక్రెటరీ, అంజుమ్ ఖాన్ ప్రెసిడెంట్ పబ్లికేషన్ సెక్రెటరీ, ప్రభు రాజ్ కుమార్ బ్లెస్సింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అడ్వకేట్ రాజేశ్వర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రోజులీనే ఆఫీస్ సెక్రటరీ, సవరం ప్రవీణ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, గంధం విజయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నూతనంగా జాయిన్ అయ్యారుఈ సందర్భంగా మండలి ప్రతినిధులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, అవగాహన, సమానత్వం కోసం పనిచేయడం తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టేందుకు చర్యలు చేపడతామని వారు తెలిపారు.కొత్త కమిటీ నియామకంతో ఐహెచ్ఆర్సీ కార్యకలాపాలు మరింత ఉత్సాహవంతంగా, ప్రజల సమస్యలకు సమీపంగా ఉండేలా కొనసాగుతాయని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త బాధ్యతలు స్వీకరించిన సభ్యులు ఈ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## నకిలీ సంస్థ పేరిట మ్యూల్ ఖాతాలు.. బ్యాంకు మేనేజర్ సహా నలుగురి అరెస్ట్

-సైబర్ క్రైమ్ డిసిపి టి.సాయి మనోహర్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పహాడీ షరీఫ్‌కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని, ‘స్టార్ అగ్రో ఇండస్ట్రీస్‘ పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను సృష్టించారు. ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారని తెలిపారు. ఖాతా తెరిచిన వెంటనే దానికి సంబంధించిన ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారన్నారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, 2026 ఫిబ్రవరి 26న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారన్నారు. ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా ఎుఎవతీఎతీఅఎవ.ౖశీజ.ఱఅ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం, తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలి....

### ఇప్పటి వరకు పనులు ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారభించే విధంగా చర్యలు తీసుకోవాలి... ఎమ్మెల్యే.



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమంలో ఒక్క ఇల్లు కూడా ల్యాప్స్ కావద్దు,ఆ దిశగా అధికారుల పని తీరు ఉండాలి,మండలంలోని గ్రామాల వారీగా ప్రభుత్వ స్థలల వివరాలను సేకరించాలి.మార్చి 15ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశానికి పూర్తి స్థాయి వివరాలతో రావాలి,సాగు నీరు అందక ఒక్క ఎకరం కూడా ఎండిపోవడానికి వీలు లేదు..ఒక్క ఎకరం ఎండిన అధికారులదే బాధ్యత,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మనందరి కర్తవ్యం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లాను అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన కలెక్టర్ కి అభినందనలు...జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయిన కలెక్టర్ ని శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు బాధ్యత యుతం గా పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇరిగేషన్ అంశాల మీద సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరిమాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జనగామ జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడం, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ కి, అధికారులకు అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మండలాల వారీగా మార్క్ అవుట్ ఇచ్చి పనులు ప్రారంభం కానీ, ఇప్పటి వరకు మార్క్ అవుట్ కూడా చేయని ఇండ్ల వివరాలను సేకరించి వాటిపై ఎంపీడివోలు సమీక్షా చేయాలని తెలిపారు. లబ్ధిదారులు వారం రోజులలో పనులు ప్రారంభించకపోతే క్యాన్సల్ చేస్తామనే సమాచారం ఎంపీడివోలు లబ్ధిదారులకు ఇచ్చి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పటికి పనులు ప్రారంభించకపోతే క్యాన్సల్ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో ఒక్క ఇల్లు కూడా ల్యాప్స్ కావద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని ఆ దిశగా అధికారులు పని చేయాలని తెలిపారు. ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు వచ్చే అవకాశం ఉందని మళ్ళీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు అవుతాయాని అన్నారు. మెదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు సొంత స్థలం ఉన్న వారికి మాత్రమే ఇచ్చామని ఇప్పుడు రెండో విడతలో ఇంటి స్థలం లేని వారికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కాబట్టి తహసీల్దార్లు మండలంలోని ఏ ఏ గ్రామాలలో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందో, ఇళ్ల నిర్మాణం కోసం భూ సేకరణ జరిగిందో ఆ వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఉన్న స్థలంలో ఇప్పుడు ఉన్న నిబంధనల ప్రకారం ఒక ఎకరంలో ఎంత మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వవచో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిబంధనల ప్రకారం లే అవుట్ సిద్ధం చేయాలని అన్నారు. మార్చి 15 న ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి పూర్తి స్థాయి వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. సాగు నీరు అందక ఒక్క ఎకరం కూడా ఎండిపోవడానికి వీలు లేదని ఒక్క ఎకరం ఎండిన అధికారులదే బాధ్యత అని స్పష్టం చేశారు. గోదావరి లో సరిపడా నీటి లభ్యత ఉంది కాబట్టి మార్చి చివరి వరకు నీటిని లిఫ్టింగ్ చేయాలని తెలిపారు. మార్చి చివరి వరకు కూడా వ్యవసాయానికి నీరు ఇవ్వాల్సి ఉంటుందని కావున రిజర్వాయర్ లలో నీటి నిలువలు తగ్గకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకటి, రెండు రోజులు పంపింగ్ లో ఏమైనా సమస్యలు వచ్చినా నీటి విడుదలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. బొమ్మకూరు కాలువలో పూడికతీత, చెట్ల తొలగింపు పనులను వారం రోజుల్లో పూర్తిచేసి మంగలి బండ తండా వరకు నీరు అందించాలని తెలిపారు. జఫర్ గడ్ మండలం హిమ్మత్ నగర్ వరకు నీరు చేరాలని అందుకు కాలువ పూడిక తీత పనులకు ఎస్ డిఎఫ్ నుండి 5లక్షలు మంజూరు చేస్తానని వెంటనే పనులు ప్రారంభించి వారం రోజుల్లో నీరు అందించాలని ఆదేశించారు. ఈజీఎస్ నిధులను వినియోగించుకోవడంలో అధికారులు అలసత్వం వహించడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మనందరి బాధ్యత అని అన్నారు. మనం చేసే పనిలో మనకు సంతృప్తి ఉండాలని ఆ దిశగా పాజిటివ్ గా ఉండాలని సూచించారు. చట్ట పరిధిలోకి లోబడి పేద ప్రజలకు ఏ విధంగా సహాయం చేయగలం, గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయగలం అని ఆలోచించాలని వెల్లడించారు. ఈజీఎస్ నిధులకు సంబందించిన పనులను మార్చి 21నాటికి పూర్తి చేసి అందుకు సంబందించిన బిల్లులు ప్రభుత్వానికి పంపించాలని అప్పుడే పనులు చేసిన వారికి సకాలంలో బిల్లులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. జనగామ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లాను మొదటి స్థానం నిలపడానికి విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లకి శాసనసభ్యులు అభినందన లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన రిజ్వాన్ భాషా షేక్ ని, అలాగే జి హెచ్ ఎం సి కి జోనల్ కమిషనర్ గా బదిలీ పైన వెళ్తున్న అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లను శాసనసభ్యులు శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవోలు, డిఆర్ డిఏ పిడిలు, హౌసింగ్, నీటి పారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడివోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తాజా రాజకీయాలపై సుదీర్ఘ చర్చ

సరదాగా సాగిన సమావేశం రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం

శేరిలింగంపల్లిలో అన్నీ డివిజన్ లను గెలుచుకుంటాం

శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ లో కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తాజా రాజకీయాలపై సుదీర్ఘగా చర్చించారు. అలాగే ఇద్దరి మధ్య సరదాగా కొద్ది సేపు సమావేశం జరిగింది. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో అన్నీ డివిజన్ లను గెలుచుకుంటామన్నారు. కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ లో గులాబీ ప్రభంజనం సృష్టిస్తామని ఉద్యమ కారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు.

## " అరివే అలైవ్" కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన..




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 27. ( లోకల్ గైడ్).రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హాలియా పట్టణ కేంద్రంలో " ఎరైవ్ ఏ లీవ్ " కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ , ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం , చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా రాత్రివేళల్లో చూపు సమస్యల కారణంగా ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. అందుకే డ్రైవర్లు నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని సూచించారు.ఈ కార్యక్రమం లో డ్రైవర్లకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణీ బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసి హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించడం జరిగింది. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ హాలియా పట్టణ కేంద్రంలో ఇటువంటి ప్రజా ప్రయోజన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, డ్రైవర్లు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరారు.అదేవిధంగా, పట్టణంలో నేర నియంత్రణ మరియు ప్రజల భద్రత దృష్ట్యా హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సీసీ కెమెరాలను స్పాన్సర్ చేయడం జరిగింది. పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్ద , రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా



నేరాలను నిరోధించడం, అనుమానాస్పద కార్యకలాపాలను పర్యవేక్షించడం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సహకారం పోలీస్ శాఖకు మరింత బలోపేతంగా ఉండనుందని పేర్కొన్నారు.జిల్లా పోలీస్ శాఖ ప్రజలను ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుతోంది.ఈ ప్రమాదాలను ప్రజల సహకారంతోనే గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, నాగార్జున సాగర్ సీఐ శ్రీను నాయక్, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య,పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్,ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు,ప్రమాదాలకు గురై మృత్యువాత పడిన బాధిత కుటుంబాలు , ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు.



జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27.( లోకల్ గైడ్). నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను చేపట్టిందని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. శుక్రవార నిడుమనూరు మండలంలోని ఊట్కూరు గ్రామం వద్ద నాగార్జునసాగర్ శాసన సభ్యులు జయ వీర్ రెడ్డితో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. కేజీ నుండి పీజీ వరకు ఒకే ప్రాంగణంలో అన్ని కులాల వారికి



సమగ్ర విద్యా సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ అన్నారు.ఈ పాఠశాలలో చిన్నారులు కిండర్ గార్డెన్ (ఖ+)లో చేరి పీజీ డిగ్రీ పూర్తయ్యే వరకు నిరంతరాయంగా విద్యను కొనసాగించేలా రూపకల్పన చేశారన్నారు. ఆధునిక సౌకర్యాలతో, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మాణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. విశాలమైన, స్మార్ట్ క్లాస్ రూములు,ఆధునిక సైన్స్ , కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీ ,రీడింగ్ హాల్, విశాలమైన ప్లే గ్రౌండ్ మరియు క్రీడా మైదానాలు బాలురు, బాలికల కోసం వేర్వేరు హాస్టల్ భవనాలు, హైజీనిక్ డైనింగ్ హాల్ ఇందులో ఉంటాయన్నారు. పరిశీలించిన స్థలం విస్తీర్ణం, రవాణా సౌకర్యం, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల అనుకూలతలను కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలనిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించి, విద్యార్థులకు మంచి వాతావరణంలోవిద్యను అందించాలన్నారు. నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూర్ జై వీర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల జిల్లాలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని అన్నారు. ఒకే ప్రాంగణంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ & కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన ప్లేగ్రౌండ్‌లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభమైతే విద్యా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కూల్ కి కావలసిన భూసేకరణ కోసం ఊట్కూరు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు,నిడుమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకటి సత్యం, గ్రామ సర్పంచ్ వసుమతి, తదితరులు ఉన్నారు.

## సమాజంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయాలి.

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.



మిర్యాలగూడ ఫిబ్రవరి 27 (లోకల్ గైడ్ తెలంగాణ ) సమాజంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి సాధన కోసం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. శుక్రవారం నాడు మండలం రుద్రారం గ్రామంలో జరిగిన శాఖా కార్యదర్శులు సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వాలు అనుసరిస్తున్న దివాలా కోరు విధానాలపై ప్రజా సమీకరణ చేయాలని చెప్పారు. ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని ప్రతి పథకాన్ని సామాన్య ప్రజానీకానికి ఉండేలా చూడాలని కోరారు. పార్టీ సభ్యులకు ఎప్పటికప్పుడు శాఖ సమావేశాలు జరుపుతూ ప్రస్తుత పరిస్థితులను వివరించాలన్నారు. అదేవిధంగా యువకులను పార్టీ సభ్యులుగా తీసుకొని వారిలో రాజకీయ అవగాహన సిద్ధాంత అవగాహన కల్పిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లండని ఆయన పి లుపు నిచ్చారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నిలుపెల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ రంగారెడ్డి పట్టణ కార్యదర్శి గౌతమ్ రెడ్డి సీతారాములు పి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు కేకలు పాల్గొన్నారు.

## నేర పరిశోధనలో పోలీస్ జాగిలాల పాత్ర కీలకం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.....వెల్లడి

వరంగల్ కమిషనరేట్‌లో నూతనంగా చేరిన భైరవ్,విరాట్ పోలీస్ జాగిలాలు

ఎనిమిది నెలలు శిక్షణ కాలాన్ని పూర్తి చేసిన జాగిలాలు.

శిక్షణలో ఉత్తమ ప్రతిభ కబనబరిచిన భైరవ్ జాగిలానికి బంగారు పతకం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్): నేర పరిశోధనలో పోలీస్ జాగిలాలు కీలకంగా నిలుస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎనిమిది నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న బీగల్ జాతికి చెందిన భైరవ్, విరాట్ జాగిలాలు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు తమ సేవలందించేందుకు నూతనంగా విధుల్లోకి చేరిన నూతన పోలీస్ జాగిలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఈ పోలీస్ జాగిలాల హ్యాండ్లర్లు కుమార స్వామి(భైరవ్ హ్యాండ్లర్), సాంబయ్య(విరాట్ హ్యాండ్లర్)లను జాగిలాల పనితీరును అడిగితేలుసుకున్నారు. అనంతరం శిక్షణ కాలంలో జాగిలాలకు నిర్వహించిన క్లిష్టతరమైన పరీక్షల్లో ఉత్తమంగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించిన భైరవ్ జాగిలానికి సిపి మెడల్ అలంకరించి హ్యాంగ్లర్లను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ నూతన జాగిలాలు ప్రేలుడు పదార్థాలను సులభంగా పసిగడితాయని. ఈ శునకాలు చూడటానికి చిన్న అకారంలో వున్న పెద్ద జాగిలాలు వెళ్ళలేని ప్రదేశాలు, మార్గాల్లో ఈ జాగిలాలు వెళ్ళి ప్రేలుడు పదార్థాలను గుర్తుస్తాయని, ముఖ్యంగా విమానాల్లో ప్రయాణికుల సామాను భద్రపర్చే క్యాబినల్లో కార్ల క్రిందకు వెళ్ళి ప్రేలుడు పదార్థాలను గుర్తించడం ఈ జాగిలాల ప్రత్యేకతని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ఈ పోలీస్ జాగిలాల ద్వారా గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నో కేసుల్లో నిందితులను గుర్తించడంతో పాటు మత్తు పదార్థాలను గుర్తించడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు శ్రీనివాస్,రవి,ఏసిపి సురేంద్ర,ఆపరేషన్స్ అర్.ఐ సింహచలం శ్రీనివాస్,డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ ప్రభాకర్ పాల్గోన్నారు.

## రెవెన్యూ సేవలు పారదర్శకంగా వేగవంతంగా బయలుకు అందేలా చర్యలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 27. (లోకల్ గైడ్). రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .భూమి రికార్డులు, పహాణీలు, ఆర్ఓఆర్ ఫైళ్లు, మ్యూటేషన్ దరఖాస్తులు, ధరణి భూభారతి నమోదు వివరాలను పరిశీలించారు.తనిఖీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డుల నిర్వహణ పద్ధతిపై సూచనలు చేస్తూ, డిజిటల్ నమోదులను సకాలంలో అప్డేట్ చేయాలని చెప్పారు.రెవిన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార స్థితిని కలెక్టర్ పరిశీలించారు.ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు సమయానికి సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఉన్నారు

## ఘనంగా ఖాటూ శ్యామ్ బాబా జయంతి వేడుకలు

-ముఖ్యఆతిగా మిరియాల ప్రీతమ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఖాటూ శ్యామ్ బాబా జయంతి సందర్భంగా చందానగర్‌లోని గాంధీ స్టాచ్యూ రోడ్ వద్ద నిర్వహించిన భక్తి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..ఖాటూ శ్యామ్ బాబా ఆశీస్సులతో ప్రజల జీవితాలలో శాంతి, సౌఖ్యం, విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. కష్టకాలంలో భక్తులకు అండగా నిలిచే దైవంగా శ్యామ్ బాబాపై ప్రజలలో ఉన్న విశ్వాసం మరింత బలపడాలని పేర్కొన్నారు. భక్తులతో కలిసి జయంతి వేడుకలలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, సమాజంలో ఆధ్యాత్మికత, సానుకూల భావన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయ ని తెలిపారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అజిత్, పరదేశి నాయుడు, భాటియా, వెంకటేష్, మధు తదితర స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు తాడ్వాయి మండలం దేవయిపల్లి గ్రామంలో డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గారు సొంతగా నిర్మించిన



శ్రీ దత్తాత్రేయ (లోకల్ గైడ్)ఆలయ మూడో వార్షికోత్సవాన్ని డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఆలయంలో ప్రత్యేక, హోమాలు, పూజలు నిర్వహించి గ్రామస్తులు అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలోని పాఠశాల విద్యార్థులందరికీ (80 మంది విద్యార్థులకి ) ఉచితంగా కొత్త దుస్తులను డా. పైడి ఎల్లారెడ్డి గారి చేతుల మీదిగా అందించారు... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కుల, యూవ జన సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మనోస్థైర్యం దెబ్బతినేలా ఆకునూరి మురళి నివేదిక.

## ఖండించిన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం



కామారెడ్డి జిల్లా (లోకల్ గైడ్)తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నిన్న సమర్పించిన తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ నివేదికలో కొన్ని సానుకూల అంశాలున్నప్పటికీ, స్థూలంగా చూసినట్లయితే విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా ఉన్నదని.టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహింపబడుతున్నటువంటి విద్యాసంస్థలను బలోపేతం చేసి మౌలిక సౌకర్యాలు కల్పించి, సరిపడా ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా, మరొక కొత్త విధానాన్ని తీసుకొని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో మండలానికి రెండు మూడు పాఠశాలను 1500 మంది విద్యార్థులతో నెలకొల్పాలని ఆ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించాలని, అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంవత్సరానికి 100 పాఠశాలలు నిర్మించుకుంటూ పోతే ప్రస్తుతం ఉన్న సాధారణ పాఠశాలలు ఏమి కావాలి అదే సమయంలో ఆ పాఠశాలకు ఉపాధ్యాయులను ఎలా రిక్రూట్ చేస్తారో చెప్పలేదు. తండాలు మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలను మూసివేసే దిశగా ఆయన సిఫార్సులు ఉన్నాయి. దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఇంకొక ప్రధానమైన విషయం ఏమిటంటే ఉపాధ్యాయులపై తనకున్న అక్కస్సు రిపోర్టులో వెళ్ళగక్కారు ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని వీటిని హేతుబద్ధీకరించాలని ఆయన అనడం పూర్తిగా హాస్యాస్పదం వేతనాలు ఏ విధంగా నిర్ణయిస్తారు వేతన సంవత్సర ద్వారా శాస్త్రీయంగా అనేక కొలమానాలను పరిశీలించి, ద్రవ్యోల్బణం, వినియోగదారుల సూచి, మొదలగు అంశాల ద్వారా హేతుబద్ధంగా సిఫార్సు చేస్తారు. ప్రభుత్వాల నిర్వాకం వల్ల ఇప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు నాలుగు పిఆర్సీలు ఉద్యోగ ఉపాధ్యాయులు నష్టపోయారు ఇదంతా పక్కకు పెట్టి కేవలం ఉపాధ్యాయులనే వేతనాలు ఎక్కువగా ఉన్నాయని చూపించి సమాజం దృష్టిలో ఉపాధ్యాయులను పలుచన చేయడం తప్ప మరొకటి కాదు అని చెప్పి భావిస్తున్నాం. ఇక ఉపాధ్యాయుల పదోన్నతుల విషయమై ఇప్పటికే ఒక ఎస్జీటీ ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ పొందడానికి 20 30 సంవత్సరాలు వేచి చూడాల్సిన పరిస్థితి అయినప్పటికీ తన మొత్తం సర్వీసులో ఒక ప్రమోషన్ కూడా పొందకుండా పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు ఎందరో ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిష్కారం కాకపోవడం మూలాన పర్యవేక్షక పోస్టులన్నీ ఇన్చార్జిలమయం అయిపోయి పదోన్నతులు పొందలేని పరిస్థితి నెలకొని ఉన్నది. ఇవన్నీ పట్టించుకోకుండా ఏకపక్షంగా సిఫార్సులు చేయడం ఆకునూరి మురళి సంకుచిత స్వభావానికి నిదర్శనం కనిపిస్తున్నది. ఆకునూరి మురళి సిఫార్సులను వ్యతిరేకిస్తూ కలిసిచ్చే సంఘాలను కలుపుకొని ఈ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉన్నదని టి పి టి ఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ భావిస్తుంది..అధ్యక్షులు చింతల లింగం.ప్రధాన కార్యదర్శిసిహెచ్ శ్రీనివాస్ రెడ్డి

## పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.

రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు చేయూత చెక్కు అందజేత ..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 27.(లోకల్ గైడ్)నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ దుర్గా రెడ్డి, ఏఎస్ఐలు ఫరీద్, నిరంజన్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, పోలీసు శాఖలో విధులు నిర్వహించడం ఒక బాధ్యతాయుతమైన సేవ అని, ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో వారు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. విధుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ నిబద్ధతతో పనిచేసిన ఈ అధికారుల సేవలు శాఖకు ఆదర్శప్రాయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు.అలాగే ఇటీవల విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది షేక్ తాయూబ్,మరియాదాస్ ల కుటుంబ సభ్యులు సభానా,లక్ష్మిలను పరామర్శిస్తూ, వారికి ఆర్థిక సహాయంగా మంజూరైన చేయూత చెక్కును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి,విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన సిబ్బంది సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగం పోలీస్ శాఖకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.ప్రభుత్వ



నిబంధనల ప్రకారం మంజూరైన ఆర్థిక సాయంతో పాటు, పోలీస్ సంక్షేమ నిధి ద్వారా కూడా సహాయం అందించనున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. మరణించిన సిబ్బంది కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల విద్య, కుటుంబ భద్రత వంటి అంశాలలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్,ఏవో శ్రీనివాస్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, కుటుంబ సభ్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.

రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు చేయూత చెక్కు అందజేత ..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 27. (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ దుర్గా రెడ్డి, ఏఎస్ఐలు ఫరీద్, నిరంజన్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, పోలీసు శాఖలో విధులు నిర్వహించడం ఒక బాధ్యతాయుతమైన సేవ అని, ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో వారు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. విధుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ నిబద్ధతతో పనిచేసిన ఈ అధికారుల సేవలు శాఖకు ఆదర్శప్రాయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు.అలాగే ఇటీవల విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది షేక్ తాయూబ్,మరియాదాస్ ల కుటుంబ సభ్యులు సభానా,లక్ష్మిలను పరామర్శిస్తూ, వారికి ఆర్థిక సహాయంగా మంజూరైన చేయూత చెక్కును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి,విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన సిబ్బంది సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగం పోలీస్ శాఖకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన ఆర్థిక సాయంతో పాటు, పోలీస్ సంక్షేమ నిధి ద్వారా కూడా సహాయం అందించనున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. మరణించిన సిబ్బంది కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల విద్య, కుటుంబ భద్రత వంటి అంశాలలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్,ఏవో శ్రీనివాస్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, కుటుంబ సభ్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బంగారాన్ని 24 గంటల్లో ఛేదించిన పోలీసులు




మిర్యాలగూడ ఫిబ్రవరి 27( లోకల్ గైడ్ తెలంగాణ ) పోగొట్టుకున్న బంగారాన్ని 24 గంటల్లో ఛేదించి బాధితురాలికి అప్పజెప్పినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన కొమ్ము రాహుల్ కుమారి ఎస్బిఐ బ్యాంకులో తన యొక్క బంగారు వస్తువులను భద్రపరచుకోవడానికి వెళ్లి కొంచెం సేపు బ్యాంకులో ఉండి నీళ్లు త్రాగటానికి వెళ్లి వచ్చేసరికి ఆమె బ్యాగ్ లో ఉన్న బంగారు వస్తువుల కవర్ కనిపించడం లేదని అదే రోజు రాత్రి నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే పోలీసులు బ్యాంకు సిసి పుటేజ్ ఆధారంగా పైలాన్ కాలనీకి చెందిన మహిళ ను కవర్ తీసుకున్నట్లు గుర్తించారు. వెంటనే ఆమె దగ్గర నుండి బంగారు వస్తువుల కవర్ ను 24 గంటల్లో కేసు చేదించి ఆమెకు అప్పగించారు. ఇట్టి కేసును ఛాలెంజ్ గా తీసుకొని రికవరీ చేసినందుకు సిఐ శ్రీను నాయక్,ఎస్సై ముత్తయ్య పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

బి మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట ఫిబ్రవరి 27( లోకల్ గైడ్ తెలంగాణ ) ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర మత్స్య పరిశ్రమ క్రీడలు యువజన,పాడి పరిశ్రమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.శుక్రవారం మాగనూర్ మండలం గురురావు లింగంపల్లి లో అంగన్వాడీ భవన నిర్మాణానికి,వద్వాట్ గ్రామంలో 33/11కే వి సబ్ స్టేషన్ నిర్మాణానికి మంత్రి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతి వారి సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తూ ప్రజాపాలన అందిస్తున్నది అని అన్నారు.ప్రధానంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళు ల్లు నిర్మించి సొంతింటి కల నెరవేరుస్తుందన్నారు.ఈ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,సర్పంచ్ రవీందర్,మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను.




నారాయణపేట ఫిబ్రవరి 27:( లోకల్ గైడ్ తెలంగాణ ) మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగా హన కల్పించి, నారాయ ణపేట జిల్లాలో మాదకద్రవ్యా ల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారు లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా రైతు తన పొలంలో గంజాయి సాగు చేస్తున్నట్లు రుజువు అయితే అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పరంగా లబ్ది చేకూరే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేయడం జరుగు తుందని తెలిపారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో యాశీటీ డ్రగ్ కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ,జూనియర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠశాలలలోనూ మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. జిల్లాలో గంజాయి సరఫరాపై పోలీసు ,ఎక్సైజ్ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల నిషేధ అంశాన్ని ఒక సబ్జెక్టు గా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, డీపీ ఆర్ వో రషీద్, సీఐ శివశంకర్, వైద్య శాఖ అధికారి బిక్షపతి, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని జయసుధ, ఎక్సైజ్ సి.ఐ. ఎస్.ఐ, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న కామదహనం,3న హోలీ వి ఎచ్ పి



నారాయణపేట ఫిబ్రవరి 27:( లోకల్ గైడ్ తెలంగాణ ) సాంప్రదాయంగా నిర్వహించుకునే కామదహనం,హోలీ పండుగలను నక్షత్ర తిథుల ప్రకారం జరుపుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి శివకుమార్,పట్టణ అధ్యక్షుడు మురలీ భత్తడ్,కార్యదర్శి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 2 న సోమవారం పున్నమ కామదహనం 3న మంగళవారం హోలీ పండగ జరుపుకోవాలని సూచించారు.మంగళవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సంపూర్ణ చంద్ర గ్రహణం ఉంటుందని తెలిపారు. అందువల్ల 3 గంటలలోపు రంగుల పండగ(హోలీ)ని మధ్యాహ్నం1-00గంవల వరకు పూర్తి చేసుకొని స్నానాలు చేసుకొని మధ్యాహ్నం 2-00 గం.ల వరకు భోజనాలు పూర్తి చేసుక్కోవాలనీ సూచించారు. గ్రహణం మా 3-20 ని.ల నుండి రా- 6-47 వరకు ఉంటుంది కావున గర్భినీ స్త్రీలు జాగ్రత్త పాటించ వలెననీ తిరిగి రాత 7-00 గంవల తరువాత మళ్ళి స్నానాలు చేసుకొని భోజన - ఫలహారాలు చేసుకోవ చ్చునని తెలిపారు.

## భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించిన ఇండ్లవారి సర్వే.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం: లోకల్ గైడ్:అర్హులైన పేదవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందితొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వారు సర్వే కు సహకరించాలిఖమ్మం, ఈ నెల 24న ఖమ్మం



అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించబడిన ఇండ్లకు సంబంధించి, వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వేను వెంటనే చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టుటకు జిల్లాలోని 14 మంది తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేసినట్టు కలెక్టర్ అన్నారు. ఇట్టి సర్వే అత్యంత త్వరితగతిన పూర్తిచేయుటకు తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు. సామాజిక, ఆర్థిక సర్వే పూర్తయిన తర్వాత అర్హులైన వారికి ప్రభుత్వాదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. తొలగింపబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సర్వేకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి-సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ఫిబ్రవరి 27( లోకల్ గ్రేడ్):న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా న్యాయవాదు లు తమ రక్షణ కోసం చట్టం కోరుతూ నిర్వహిస్తున్న నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో పెడధోరణుల కారణంగా న్యాయవాదులకు రక్షణ కరువైందన్నారు. వారి భద్రత కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఏ కేసునైనా వాదించకూడదని చెప్పే హక్కు న్యాయవాదికి లేదని, కక్షిదారునికి న్యాయం చేయడం వృత్తి ధర్మమని అన్నారు. ఆ కారణంగా వ్యక్తిగత కక్షలు పెంచుకుని దాడులకు పాల్పడడం అవివేకమని వ్యాఖ్యానించారు.సమాజ పరిస్థితులు ఎలా ఉన్నా యువ న్యాయవాదులు సీనియర్ల సలహాలతో న్యాయాన్ని నిలబెట్టాలని సూచించారు. వృత్తిలో ఈర్ష్య, ద్వేషాలను విడిచిపెట్టి తమ ప్రవీణ్యతతో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. న్యాయవాదులు చేపట్టిన పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## డివైడర్స్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల.



మిర్యాలగూడ ఫిబ్రవరి 27 (లోకల్ గైడ్ తెలంగాణ) మిర్యాలగూడ పట్టణంలోని



సాగర్ రోడ్డు ప్రధాన రహదారి మధ్యలో నిర్మిస్తున్న డివైడర్స్ పనులనులి పరిశీలించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బంధి లేకుండా పనులు త్వరగా పూర్తి చేయాలను అదేశించారు..

## కారేపల్లి లో పేరుకే ఉపాధి హామీ సామజిక తనిఖీ ఓపెన్ ఫోరం

-సిబ్బంది తప్ప జనం లేని ప్రజా వేదిక



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 27 : ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి) మండల కేంద్రంలో గల ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో శుక్రవారం ఉపాధి పనులపై తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం తూతూ మంత్రంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి డీఆర్డీఓ అడిషినల్ పీడీ శ్రీదేవి హాజరయ్యారు. ఉపాధి హామీ చట్టంలో భాగంగా మండలంలోని పంచాయతీలలో 1 ఏప్రిల్, 2024 నుండి 31 మార్చి, 2025 వరకు జరిగిన పనులకు గాను 17వ విడత సామాజిక తనిఖీ బృందం సిబ్బంది తనిఖీ చేశారు. ఉపాధి తనిఖీ ప్రజా వేదికకు అధికారులు, ఉపాధి సిబ్బంది తప్ప జనం రాలేదు. తనిఖీపై సర్వే జరుగుతున్న విషయాన్ని కూడా గోప్యంగా ఉంచి నివేదికలు తయారు చేసుకున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ ఏడాది జరిగిన 561 పనులకు సంబంధించి తనిఖీలలో గుర్తించిన అంశాలపై ప్రజా వేదిక (ఓపెన్ ఫోరం) నిర్వహించారు. అందులో ఎన్ఆర్ఈజీఎస్ కింద 469 పనులు, పీఆర్ కింద 91 పనులు, మన ఊరు-మన బడి(హౌసింగ్) కింద 01 పనిని గుర్తించారు.ఇందుకు సంబందించి కూలీలు, మెటీరియల్ కింద మొత్తం కలిపి రూ.9,00,32,392 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. వారం రోజులుగా తనిఖీ బృందం గ్రామాలలో



పర్యటించింది. కూలీలను, ఆయా గ్రామాలలో జరిగిన పనులను పరిశీలించారు. ఎక్కడ అవినీతి జరిగింది అనే కోణంలో తనిఖీ చేశారు. పనులలో జరిగిన తప్పిదాలలో ఉపాధి అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ నుండి రికవరీ చేయాల్సి ఉంది. కాగా ప్రజా వేదికలో అధికారులు, ఉపాధి సిబ్బంది తప్ప జనం లేకపోవడం పట్ల పలువురు విమర్శలు గుప్పించారు. బహిరంగ ప్రదేశంలో ప్రజా వేదిక నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు కొండబోయిన నాగేశ్వరావు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, అంబుడ్స్మెన్ రమేశ్ బాబు, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్, క్వాలిటీ కంట్రోలర్ వీరయ్య, డిప్యూటీ విజిలెన్స్ సక్రియ నాయక్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీకాంత్, జూనియర్ క్వాలిటి కంట్రోలర్ అనీల్ కుమార్, స్థానిక ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల గుడిసెలు కొలిచివేత దుర్మార్గం

## -కాంగ్రెస్ ప్రభుత్వం అసలు స్వరూపాన్ని బయటపెట్టింది

### సీ పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 27 : ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల కాలనీ సందర్శించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్చార్జి భూక్య శివ నాయక్ మాట్లాడుతూ భూ దానం భూములు భూములలో 10 గా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చేయడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అశోక్ అన్న వర్గం తీవ్రంగా ఖండిస్తున్నాం . ఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని ఎలుగుమట్ల లో ఉన్న 62 ఎకరాల బోధన్ భూములు 10 గా నివసిస్తున్న సుమారు 600 నీరు పేద కుటుంబాలపై వేలాది మంది పోలీసులతో దాడి చేసి జె సి బి లా సహాయంతో గుడిసెలను కూల్చివేయడం అనుమాశం, ప్రజాస్వామ్యాన్ని అవమానం పరిచి చర్య అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా అక్కడే నివసిస్తూ తమకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ఈ విధంగా ప్రతాపం చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఆశు లు స్వరూపాన్ని బయట పెట్టిందని మండిపడ్డారు. హైదరాబాదులో ఏర్పాటు చేసిన హైడ్రా వలె ఖమ్మంలో కూడా ప్రభుత్వ నివాసులపై దాడి చేశారు.... ఒక పేదవాడు 80 గజాల ప్రభుత్వ భూమిలో గుడిసె వేసుకుంటే నిర్దాక్షిణ్యంగా పీకేసిన నిర్దాక్షినీయకంగా పీకేసిన నేటి పాలకులు ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి నిరుపేద కుటుంబాలు పై దాడి చేయడం సరైన పద్ధతి కాదని సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ పార్టీ అశోక్ అన్న వర్గం తీవ్రంగా ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో సుంకర బుచ్చయ్య , దంతాల నారాయణ, జ్యోతి, సిహెచ్. రాములు , నందిని, రాణి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




లోకల్ గైడ్,:అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల హెల్త్ క్లినిక్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డా జె హేమంత కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించి, రక్తదానం చేయడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, కళాశాల చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల హెల్త్ క్లినిక్ ఇంచార్జ్ డా కె శిరీష మరియు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధ రుక్మిని, డా. మౌనిక, డాక్టర్ ఆర్సియా, నిర్వహించారు. ఇందులో కళాశాల బోధన సిబ్బంది డా నీలిమ, డా దీపక్ రెడ్డి, బోదనేతర సిబ్బంది రవీంద్ర రెడ్డి, నర్స్ సుశీల, భద్రాచలం మదర్ బ్లడ్ బాంక్ టెక్నీషియన్ శ్రీనివాస, అశ్వారావుపేట హాస్పిటల్ నర్సింగ్ సూపరింటెండెంట్ కె వర్ధిని, ఆశ వర్ధిని, వీరాకుమారి, ల్యాబ్ టెక్నిషన్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ లా శిక్షణ లో పాల్గొన్న సింగరేణి మండల సర్పంచులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి లోకల్ గైడ్, ఫిబ్రవరి 27 : సింగరేణి మండలం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పరిపాలన అంశాలపై, గ్రామ ల అభివృద్ధికోసం పట్టు పై రిటైర్డ్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో గత 4 రోజుల నుండి ఖమ్మం డి పీ ఆర్ సీ భవనము లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ గ్రామం లో అభివృద్ధి కోసం చాలా ఉపయోగ పడుతుందని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్, గంగారం తండా సర్పంచ్ నునవత్ కిరణ్ కుమార్, రేగులగూడెం సర్పంచ్ వీసాం మోతె వీరస్వామి, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ అన్నారు. వారితో పాటు శిక్షణ శిభిరం లో మండలం నకు చెందిన సర్పంచ్ లు మంగీలాల్, రాఘవులు, రాందాస్, హనుమంతారావు , మాత్రు, బాలు, రాజు , వీరస్వామి, సందీప్, భద్రం, కిషోర్, వెంకటేశ్వర్లు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలు జరుపుకున్నారు...శుభ్రతను గాలికీ వదిలివేశారు



ఖమ్మం జిల్లా : కారేపల్లి, లోకల్ గైడ్, ఫిబ్రవరి 27 : మండలం కేంద్రం లోనీ ఐ కె పి ప్రభుత్వ కార్యాలయం వెనుక ప్రాంతం లో 21 వ తేది శనివారం నాడు బంజారా ఆరాధ్య దైవం అయినా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్న సంగతి విధాతమే. కానీ అధికారులు లంచనం గా జరుపుకున్నప్పటికి పరిశుభ్రత, పారిశుధ్యంలో మాత్రం తమ భాద్యత కాదు అనుకున్నారేమో కమిటీ సభ్యులు, కార్యనిర్వాహన అధికారులు వివిధ పనుల నిమ్మిత్తం ఐ కె పీ రహదారి వైపు ప్రయాణించే కాలినడక బాటసారులు మాత్రం కార్యక్రమం తదనంతరం ముక్కునా వెళువేసుకొని, గుసగుస్స మంటూ అధికారులపై చీరెతుతు మండిపడుతున్నారు. అంటే పెద్దలు అన్న మాటలాగా ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లుగా ఆ సభ ప్రాంతం అంతటా తిని పడేసిన ఇస్తారకులు, ప్లాస్టిక్ గ్లాస్ లు చిందర వందరగా కంపు వాసనతో , చుట్టూ ప్రక్కల ప్రజలు ఏగాలి దుమ్ముకో మాఇంటి మీద ఎక్కడ వచ్చి పడతాయో అంటూ ముక్కునా వేలు వేసుకోని ఎవ్వరి ప్రశ్నచలో అర్థం కాకా నిశాబ్దంగా చూస్తున్నారు.దీనిపై స్థలం యజమానినీ వివరణ కోరగా..... తనకు కార్యక్రమం జరుపుకొనుటకు ఎలాంటి సమాచారం అందించలేదని పైగా శుభ్రం కూడా చెయ్యలే

# మల్లాయిగూడెం లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం రెండవ రోజు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట విద్యార్థులు జాతీయ సేవా పథకం రెండవ రోజు మల్లాయిగూడెం గ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటగా వారు రైతుల పొలాల్లో మట్టి నమూనాలను సేకరించారు. అలాగే భూసార పరీక్షా నమూనా నీ సేకరించే విధానం మరియు భూసార పరీక్ష కార్డుల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎం జమీమా మనం తినే ఆహారంలో మరియు పండించే పంటలో మరియు నేలలో ఉండే అవశేషాలను గురించి వివరించారు. వివిధ వ్యవసాయ మరియు ఉద్యాన పంటల్లో వచ్చే తెగుళ్లు చీడపీడల యాజమాన్యాన్ని గురించి రైతులతో చర్చించారు. తదుపరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నాటు కోడి గుడ్డు ఇంకుబేటర్ సెంటర్ ను సందర్శించడం జరిగింది. అక్కడ వారు వివిధ సందేహాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో స్వచ్ఛ మల్లాయిగూడెం లో భాగంగా విద్యార్థులు గ్రామంలోని వివిధ వీధుల్లోకి వెళ్లి పరిసరాలని శుభ్రం చేయడం అలాగే కలుపు మొక్కలను నిర్మూలించడం వంటి కార్యక్రమాలను




చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జె.హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. స్రవంతి, డా.ఝాన్సీ రాణి, డా. శ్రీజన్ లు నిర్వహించారు.

# మియాపూర్‌లో ఇంటి తాళం విరగొట్టిన చోరీ కేసును ఛేదించిన పోలీసులు

## -ముగ్గురు అరెస్ట్, విదేశీ కరెన్సీ స్వాధీనం




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్‌లో జరిగిన ఘటన తాళాలు విరగొట్టి దొంగతనాలు చేసే వారిని పట్టుకున్న పోలీసులు త్వరితగతిన ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు బాల నేరస్థులు (సిసిఎల్-1, సిసి ఎల్-2)తో పాటు ఒక ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. పోలీసుల తెలిపి వివరాల ఇలా ఉన్నాయి. ఫిర్యాదుదారు, పరవథం శ్రీనివాసులు రెడ్డి (54), ప్రైవేట్ ఉద్యోగి, మియాపూర్‌లోని బీకే ఎన్‌క్లేవ్‌లో నివసిస్తున్నారు. ఫిబ్రవరి 22న కార్యాలయ పనిమీద మెదక్‌కు వెళ్లగా, 25వ తేదీ ఉదయం తన ఇంటి తాళం పగులగొట్టి లోపల ఉన్న వస్తువులు చిందరవందరగా ఉన్నాయని పొరుగువారు సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంటికి చేరుకుని పరిశీలించగా, తాళం విరగ్గొట్టి ఇంట్లోని బట్టలు, విదేశీ కరెన్సీ దొంగిలించినట్టు గుర్తించారు. దొంగిలించబడిన విదేశీ కరెన్సీ వివరాలు ఇలా ఉన్నాయి: యుఎస్డి 800, మలేషియా రింగిట్ 680, వెస్ట్ ఆఫ్రికా ఘానా కరెన్సీ 1600, థాయ్ బాత్ 200, సింగపూర్ డాలర్లు 150, కొంతమంది బట్టలు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, 2026 ఫిబ్రవరి 27 న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరు బాల నేరస్థులను జువెనైల్ కోర్టులో హాజరు పరచగా, ప్రధాన నిందితుడిని కూకట్‌పల్లి 8వ అదనపు న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. నిందితుల వద్ద నుంచి ఘానా కరెన్సీ 600, యుఎస్డి 400, సింగపూర్ కరెన్సీ 20, ఒక యాక్టివా స్కూటీ, ఒక ఇన్ఫినిక్స్ మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీసులు వెంటనే స్పందించి కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడం అభినంద నీయమని స్థానికులు పేర్కొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు



లోకల్ గైడ్ కేశంపేట: మండల పరిధిలోని భైర్క్ న్ పల్లి గ్రామంలో శ్రీ గుంటుక లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ 300 పై పడిన సంవత్సరంలో వెలసిన పుణ్యక్షేత్రం గా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. విశాల శ్రవణ్ రెడ్డి దంపతులను సన్మానించిన బైర్కానపల్లి గ్రామ యువ నాయకుడు బైకనీ శివకుమార్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాఘవేంద్రరావు మల్తుంకర్ అఖిల్. కుమ్మరి రఘు. మాజీ సర్పంచ్. కృష్ణయ్య. బైక్ అని అశోక్ యాదవ్. కుమ్మరి వెంకటేష్ లు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అధ్యక్షులు దోసకాయల వెంకటేశం





మేడ్చల్ జిల్లా, మూడు చింతలపల్లి : లోకల్ గైడ్ :మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధి ఉద్దేమర్రిలో మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం ఏర్పాటు చేసారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బురిగల మనితా నరసింహ, గుండాల అనురాధ లేట్ నరసింహ వారి ఇండ్ల గృహప్రవేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు పెద్దిరెడ్డి, శ్రీలత వెంకట్ రెడ్డి, దోసకాయల లత వెంకటేష్, లతా భూపాల్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ ముదిరాజ్ హాజరయ్యారు వీరితో పాటు మున్సిపల్ నాయకులు పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, నేమూరు విష్ణు గౌడ్, శ్రీకాంత్ నాయక్, ఏ లక్ష్మణ్, బాల్ నరసింహ, శ్రావణ్ గుప్తా, గురువయ్య , రాజిరెడ్డి, నాగేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు , కౌన్సిలర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజల తరఫున మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము. మన మున్సిపల్ పై ముఖ్యమంత్రి కి ప్రత్యేక దృష్టి ఉన్నదని చాలాసార్లు తెలిపారు. మున్సిపల్ లో ఇందిరమ్మ ఇండ్లు ఎంతమంది అర్హులు ఉంటే అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపిస్తామని హామీ ఇచ్చారు. అలాగనే ఎస్సీ కాలనీలో అంగన్వాడి స్కూల్ నీ సందర్శించినారు ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు. కౌన్సిలర్లు మాట్లాడూ తూ అక్కడ అంగన్వాడి టీచర్ మరియు పిల్లలను పిల్లల తల్లులను అడిగి అన్ని వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా వారి దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీచర్ అంగన్వాడి పిల్లలు సంతోషం వ్యక్తపరిచారు

# ముందుగా మనం భారతీయులం

## -గీతం ఫెస్ట్‌లో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వార్షిక వేడుక 'ప్రమాణ-2026 ప్రారంభోత్సవంలో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మనం ఏ ప్రాంతం, కులం, భాష వారైనా ముందుగా భారతీయు లమని, యువత ఆ భావంతో ముందుకు సాగాలని ఆయన హితబోధ చేశారు. భారతదేశ సంస్కృతి, ధర్మం మన దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాయని పేర్కొన్నారు. ఆధునిక ట్రెండ్స్ ఆకర్షించినా, మైండ్‌సెట్ మారకూడదని, తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని, లక్ష్యాన్ని వదలకూడదని సూచించారు. చదువు సంస్కారాన్ని పెంపొందించాలే గాని ఈగో, స్ట్రెస్, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దారి తీయకూడదని స్పష్టం చేశారు. కల్తీ ఆహారాల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, యువత కల్తీ నిరోధానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సెల్‌ఫోన్, సోషల్ మీడియా, కృత్రిమ మేధస్సు (ఏఐ) వంటి సాంకేతికతలను సద్వినియోగం చేసుకోవాలని, అవి పురోగతికి అడ్డంకి కాకూడదని సూచించారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ, 'అఖండ-1' చిత్రంలోని ఓ పాటను ఇక్కడ చిత్రీకరించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆహ్వానిస్తే తప్పక హాజరవుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రముఖ నేపథ్య గాయని గీతామాధురి పాటల కచేరీ, ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, డిజె నంద్జీజీ హై-ఎనర్జీ డీజే సెట్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి.

# రంజాన్ మాసం సమానత్వం, సేవా భావం, త్యాగానికి ప్రతీక

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### మొగిలిగిద్ద గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మహేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మహేష్ ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రంజాన్ మాసం సమానత్వం, సేవా భావం, త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. గతంలో తమ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యం కల్పించామని, మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేసి వారి ఆర్థిక, సామాజిక స్థితిని బలోపేతం చేశామని గుర్తు చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన అంజయ్య యాదవ్, సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచులు బుగ్గ కృష్ణ, గీత వీరేశం, కృష్ణవేణి నరేందర్, నాయకులు రాజారామేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మార్చి 4వ తేదీ నుంచి వంద రోజుల సమగ్ర ఆరోగ్య సేవలు ప్రారంభం - రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. లలితాదేవి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లాలో ప్రజలకు మరింత సమగ్ర నాణ్యమైన వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు వందరోజుల ఆరోగ్య సేవా కార్యక్రమాలను మూడు దశలలో అమలు చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి తెలిపారు. మొదటి దశ మార్చ్ 4 నుంచి 31 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు స్పెషలిస్ట్ వైద్యులు నిర్ణయించిన తేదీలలో క్యాంపులు ఏర్పాటు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షిస్తారని వెల్లడించారు ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి సన్నాహక సమావేశము జిల్లా డిప్యూటీ జిల్లా వైద్యాధికారులు ప్రోగ్రాం అధికారులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు జూము మీటింగ్ నిర్వహించారు . మొదటి దశలో మాతృ, మహిళా ఆరోగ్యము శిశు ఆరోగ్యంలో భాగంగా అనీమియా స్క్రీనింగ్, చికిత్స ఐ ఎఫ్ ఏ మాత్రల పంపిణీ హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, పర్యవేక్షణ , ప్రసవానంతరం 14 రోజులలోపు గృహ సందర్శనలు మెన్సెస్ పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థన గర్భాశయ ముఖ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం లో నిపుణులైన గైనకాలజిస్ట్ ల చే పరీక్షించి వారికి చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు . అదేవిధంగా పూర్తి టీకాల కార్యక్రమం బలోపేతం జీరో డోస్ పిల్లల గుర్తింపు, ట్రాకింగ్ విటమిన్ ఎ పంపిణీ చిన్న పిల్లల డాక్టర్ల చే గుర్తించి చికిత్స అందజేస్తారు. యువత కోసం అనీమియా నివారణ చర్యలు పరీక్షల ఒత్తిడి నివారణ చర్యలు పరీక్షల ఒత్తిడి నివారణ కౌన్సిలింగ్ మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రత్యేక జేరియాట్రిక్ క్యాంపులు నిర్వహించి రక్తపోటు మధుమేహం మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి రిఫరల్ సేవలు అందించడం జరుగుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అంగన్వాడీలు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ఈ కార్యక్రమాన్ని పకడ్బందీ గా అమలు చేస్తున్నట్లు తెలిపారు గ్రామ పట్టణ స్థాయిలో విస్తృత స్క్రీనింగ్ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఆర్ బి ఎస్ కే వైద్యుల ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో కంటి పరీక్షలు రక్తహీనత పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ గీతా డాక్టర్ రాధిక డాక్టర్ పాపారావు డాక్టర్ లక్ష్మీప్రసన్న, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిభా హయత్, డెమో శ్రీనివాసులు, సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సంతా ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను ఆహ్వానించిన బూర్గుల గ్రామ పాలకవర్గం

### మార్చి 5 నుండి ప్రతి గురువారం బూర్గుల లో ( అంగడి) సంత



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో త్వరలో ప్రారంభం కాబోతున్న అంగడి ( సంత ) ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆహ్వానించడం జరిగింది. అదే విధంగా షాద్నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అందే మోహన్ ను కూడా సంత ప్రారంభోత్సవానికి రావాలని మరియు సంతకు సంబంధించిన కరపత్రం అందజేయడం జరిగింది. బూర్గుల సర్పంచ్ చిలుకమ్రి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి తో పాటు వార్డు సభ్యులు కవిత, సత్యనారాయణ, స్వప్న, పవన్ కుమార్, సంతోష్ కుమార్ గౌడ్ హరీశ్వర్ శేఖర్ మాజీ సర్పంచ్ పరుశురాం జంగయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుడు భక్తి,బలం ధైర్యం మరియు నిస్వార్థ సేవకు ప్రతీక

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### లక్ష్మీదేవిపల్లి గ్రామంలో హనుమాన్ మరియు బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

### పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)హనుమంతుడు భక్తి,బలం,ధైర్యం మరియు నిస్వార్థ సేవకు ప్రతీక,ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగే సాహసం హనుమంతుడి ప్రత్యేకతని శత్రువుల మధ్యలోనూ నిర్భయంగా ప్రవేశించి తన కర్తవ్యాన్ని పూర్తి చేయడం ఆంజనేయ స్వామి గొప్పతనమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.కొందుర్గు మండలంలోని లక్ష్మీదేవి పల్లి(కొండోనుబావుల)గ్రామంలో నూతన గణపతి, అభయాంజనేయ,శివాలయ, రామాలయ,నవగ్రహ,ధ్వజస్తంభ, నాగదేవత,మరియు నాభిశిల బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవము అంగరంగ వైభావంగా నిర్వహించారు గ్రామస్తులు.విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు జడ్పిటిసి తనయుడు ఎగిర రామకృష్ణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవపూర్ రవీందర్ రెడ్డి,లక్ష్మీదేవి పల్లి సర్పంచ్దామోదర్,విశ్వనాధ్పూర్ సర్పంచ్ శ్రీలతరాములు,వెంకిర్యాలరా మాజీ సర్పంచ్ గోవింద్, చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్,నాయకులు,ప్రశాంత్, గోపాల్,రమేష్,నర్సిములు, ఊసయ్య, సత్యం,గూడెం చెన్నయ్య,భ్యగారి రవి,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కొరియాను నాశనం చేస్తాం: కిమ్ సంచలన ప్రకటన




సియోల్: అమెరికాతో కలిసి తమ దేశ భద్రతకు ముప్పు కలిగిస్తే అణ్వాయుధాలతో దక్షిణ కొరియాకు పూర్తిగా నాశనం చేస్తామని ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరించారు.దక్షిణ కొరియాను అత్యంత శత్రుదేశంగా భావిస్తూ, అణ్వాయుధాలతో విరుచుకుపడతామన్నారు. అదే సందర్భంలో అమెరికాతో చర్చలకు తమ తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు.కాగా, పార్టీ కాంగ్రెస్ ముగింపు సమావేశంలో ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మాట్లాడారు. ఈ సందర్భంగా కిమ్.. దేశ అణ్వాయుధ సైన్యాన్ని బలోపేతం చేయడానికి కొత్త ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. సముద్రంలోంచి ప్రయోగించగల బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగులు, స్వల్ప-శ్రేణి క్షిపణుల వంటి వ్యూహాత్మక ఆయుధాలను విస్తృతం చేయాలన్నారు.చాలా కాలంగా నిలిచిపోయిన చర్చలను అమెరికా తిరిగి ప్రారంభించాలంటే ఉత్తర కొరియాను శత్రుదేశంగా చూడటం విస్మరించాలని సూచించారు. అమెరికాతో సత్సంబంధాలు కొనసాగించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. అమెరికా-ఉత్తర కొరియా సంబంధాలు పూర్తిగా అమెరికా వైఖరిపై ఆధారపడి ఉంటాయన్నారు. శాంతియుతంగా కలిసి ఉండటానికి లేదా ఘర్షణ కొనసాగింపునకు.. రెండింటికీ తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా.. అంతకుముందు కిమ్ జోంగ్ ఉన్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆయన తన 13 ఏళ్ల కుమార్తెకు ఒక ముఖ్యమైన బాధ్యతను అప్పగించారు. ఈ బాధ్యతలో ఉత్తర కొరియా క్షిపణి తయారీ విభాగం డైరెక్టర్ పదవి కూడా ఉంది. ఉత్తర కొరియా భద్రతకు కీలకమైన విభాగంగా పరిగణించే క్షిపణి తయారీ బాధ్యతను కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె కిమ్ జుకు అప్పగించారని దక్షిణ కొరియా నిఘా అధికారులు చెబుతున్నారు. ది చోసున్ డైలీలో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. ఉత్తర కొరియా నియంత తన కుమార్తె పేరును కూడా మార్చి, ఆమెను గుర్తించకుండా ఉండటానికి ఆమెను ఆ పదవికి అప్పగించాడు. కిమ్ జు ఏను క్షిపణి తయారీ విభాగంలో కిమ్ జు హే అని పిలుస్తారు. కిమ్ జు-ఏ 2013లో జన్మించారు. ఆమెను మొదటిసారిగా 2022లో కిమ్ జోంగ్-ఉన్ ప్రజలకు పరిచయం చేశారు. ఆమెను ఉత్తర కొరియాలో "గౌరవనీయురాలు" అని పిలుస్తారు. ఆమె తండ్రిలాగే, కిమ్ జు-ఏ సాంప్రదాయ విద్యపై దృష్టి పెడుతుంది. కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా తన కుమార్తెకు దౌత్యం, ఇతర విద్యలను బోధిస్తున్నాడు.

# కళ్లలో కారం కొట్టి... కత్తులతో పొడిచి!

బొమ్మలరామారం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): తమ అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడన్న కోపంతో యువకుడిపై ఆమె బంధువులు హత్యాయత్నం చేశారు.కళ్లలో కారం కొట్టి.. కత్తులతో పొడిచి మృతి చెందాడనుకుని అక్కడి నుంచి పరారయ్యారు. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఆ యువకుడు సకాలంలో పోలీసులతో పాటు 108 అంబులెన్స్‌కు సమాచారమివ్వటంతో అతడి ప్రాణం దక్కింది. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో ఈ ఘటన చోటు చేసుకుంది.హైదరాబాద్‌లోని నేరెడ్‌మెట్‌కు చెందిన సాటల అజయ్‌కుమార్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.



బొమ్మలరామారం మండలం రామలింగంపల్లికి చెందిన యువతితో అతడికి కొంతకాలం క్రితం హైదరాబాద్‌లో పరిచయం కాగా.. ఈ నెల 23న ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న యువతి కుటుంబసభ్యులతో పాటు బంధువులు ఈ నెల 24న ఆమెకు సర్దిచెప్పి అదే రోజు సొంతూరికి తీసుకొచ్చారు.అయితే యువతి బంధువులు ఆమె ఫోన్ నుంచి ఆమెకు తెలియకుండా అజయ్‌తో చాటింగ్ చేసి రామలింగంపల్లి వచ్చేట్లు చేశారు. ఈ నేపథ్యంలోనే అతడు రామలింగంపల్లి సమీపంలోకి రాగానే కళ్లల్లో కారం చల్లి చాకుతో ఛాతీ, ముఖం, వీపు, పక్కటెముకల మీద పొడిచారు. ఈ దాడిలో అతడు మృతి చెందాడనుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే కొనఊపిరితో ఉన్న అజయ్ తెల్లవారుజామున 4 గంటలకు 100కి కాల్ చేయడంతోపాటు 108 అంబులెన్స్‌కు కూడా తన ఫోన్‌తో సమాచారం అందించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయాలతో ఉన్న యువకుడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అజయ్ సోదరుడు ఐలేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో 8 మందిని అదుపులోకి తీసుకున్నామని, మరొకరు పరారీలో ఉన్నారని ఎస్సై బుగ్గ శ్రీశైలం తెలిపారు.

# ముగిసిన రెండు రోజుల ప్రధాని ఇజ్రాయెల్ పర్యటన.. భావోద్వేగ ప్రకటన చేసిన నరేంద్ర మోదీ..!



ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. పర్యటన అంతటా చూపిన ఆప్యాయతకు ఇజ్రాయెల్ దేశానికి ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా తనను వ్యక్తిగతంగా వీడ్కోలు పలికేందుకు బెన్ గురియన్ విమానాశ్రయానికి వచ్చిన ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా నెతన్యాహు వ్యక్తిగత కృతజ్ఞతలు తెలిపారు. 'ఇజ్రాయెల్, మీ ఆప్యాయతకు ధన్యవాదాలు. ప్రధాన మంత్రి నెతన్యాహు, సారా నెతన్యాహు స్వయంగా విమానాశ్రయానికి వచ్చి నాకు వీడ్కోలు పలకడం చాలా హృదయ విదారకమైన అనుభవం. రాబోయే సంవత్సరాల్లో భారతదేశం-ఇజ్రాయెల్ భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందని విశ్వసిస్తున్నాను' అని ఆయన అన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ భావోద్వేగ వీడ్కోలుతో ప్రధానమంత్రి మోదీ రెండు రోజుల చారిత్రాత్మక పర్యటన ముగిసింది. తొమ్మిది సంవత్సరాలలో ఆయన తొలిసారి, ఈ పర్యటనలో భారతదేశం - ఇజ్రాయెల్ ద్వైపాక్షిక సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయి. ఈ పర్యటన సందర్భంగా, ఆవిష్కరణ, సాంస్కృతిక మార్పిడితో సహా వివిధ రంగాలలో 27 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. భారతదేశం - ఇజ్రాయెల్ త్వరలో పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఫీూూ) ఖరారు చేస్తాయని ప్రధానమంత్రి మోదీ ప్రకటించారు. హైటెక్, ఆవిష్కరణ రంగాలలో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి కీ, ఎమర్జింగ్ టెక్నాలజీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తన ప్రసంగంలో, ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ ఉమ్మడి సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటు లేదని భారతదేశం - ఇజ్రాయెల్ స్పష్టంగా ఉన్నాయని నిస్సందేహంగా పేర్కొన్నారు. ఏ రూపంలోనైనా ఉగ్రవాదాన్ని సహించలేము. ఉగ్రవాదం, దాని మద్దతుదారులకు వ్యతిరేకంగా రెండు దేశాలు భుజం భుజం కలిపి నిలబడతాయని ఆయన ధృవీకరించారు. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం భారతదేశ భద్రతతో నేరుగా ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో చర్చలు - శాంతియుత పరిష్కారాలకు భారతదేశం నిరంతర మద్దతు తెలుపుతుందని, ఉద్రిక్తతలను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి మోదీ వెల్లడించారు. శాంతికి మార్గంగా గాజా శాంతి ప్రణాళికను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతు ఇస్తుందని, మానవాళి ఎప్పుడూ సంఘర్షణ బాధితురాలిగా మారకూడదని పేర్కొన్నారు. ఉమ్మడి మీడియా సమావేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అద్భుతమైనదిగా, అసాధారణంగా అభివర్ణించారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ఇది చాలా హృదయాన్ని కదిలించేదన్నారు. అంతకుముందు రోజు పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం భావోద్వేగ ప్రభావాన్ని ఆయన ప్రశంసించారు. అది ఇజ్రాయెల్‌లోని ప్రతి ఒక్కరి కళ్ళలో కన్నీళ్లు తెప్పించలేదని అన్నారు. కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నెతన్యాహు ఇజ్రాయెల్ భారతదేశం అచంచలమైన స్నేహానికి ఎంతో రుణపడి ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య వ్యక్తిగత సంబంధాలను ప్రతిబింబిస్తూ, వారి వివాహానికి ముందు టెల్ అవీవ్‌లోని ఒక భారతీయ రెస్టారెంట్‌లో తన భార్య సారాతో అద్భుతమైన భోజనాన్ని ఆస్వాదించడం గురించి వ్యక్తిగత కథను పంచుకున్నారు. రెండు దేశాల మధ్య ప్రతిభావంతులు, ఆలోచనలు, భావాలు సమావేశమయ్యే అవకాశాలను ఇజ్రాయెల్ నాయకుడు నెతన్యాహు ప్రస్తావించారు. ఈ సంబంధం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో త్వరలో ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వానికి (+2+) సమావేశం నిర్వహించే ప్రణాళికలను ఆయన ప్రకటించారు. చర్చలకు ప్రముఖ మంత్రులను ఆహ్వానించే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# భూముల సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



ఆంధ్రప్రదేశ్ శాసనసభ గురువారం 'ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల (బదలాయింపు నిషేధం) (సవరణ) బిల్లు-2026' ను ఆమోదించింది. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల స్థాపనకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను సులభతరం చేయడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం. గతంలో 1977 నాటి చట్టం ప్రకారం.. భూమి లేని పేదలకు సాగు కోసం కేటాయించిన అసైన్డ్ భూములను విక్రయించడం లేదా లీజుకు ఇవ్వడం నిషిద్ధం. అయితే, తాజా సవరణ ద్వారా ప్రభుత్వం ఈ భూములను దీర్ఘకాలిక లీజు ప్రాతిపదికన సేకరించి, క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఉపయోగించుకోనుంది.10,000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులు: రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం.. ఈ భూములను 'ఏపీ రూరల్ అగ్రికల్చర్ పవర్ లిమిటెడ్' (గతంలో ఏపీ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్)కు లీజుకు ఇచ్చేందుకు వీలు కల్పించింది. ఈ భూములను వ్యవసాయేతర అవసరాలకు కూడా వాడుకోవచ్చు.ఏపీ సమీకృత క్లీన్ ఎనర్జీ పాలసీ-2024 ద్వారా 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచాలని, తద్వారా ₹10,00,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో జారీ చేసిన 2025 ఆర్డినెన్స్ స్థానంలో ఈ కొత్త సవరణ బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో ప్రవేశపెట్టారు. దీనితో పాటు, 'ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల (సవరణ) బిల్లు-2026' కు కూడా అసెంబ్లీ ఆమోదం తెలిపింది. 'స్వర్ణాంధ్ర', 'వికసిత్ భారత్-2047' లక్ష్యాల సాధనలో భాగంగా సచివాలయ సిబ్బంది బాధ్యతలు, విధులను పునర్వ్యవస్థీకరించేందుకు ఈ సవరణ చేశారు.

# నేడు హైదరాబాద్‌లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.. ఎప్పుడు.. ఎక్కడంటే




డ్రైవింగ్ చేసే వారి చూపు బాగుంటేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి. ట్రాన్స్‌పోర్ట్ చేసే డ్రైవర్లు నిత్యం భారీ వాహనాలతో రోడ్లపై తిరుగుతూ ఉంటారు.ఈ క్రమంలో హైదరాబాద్‌లో రహదారి భద్రతను పెంపొందించే దిశగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం మరో ముందడుగు వేసింది. 'డ్రైవ్ అలైవ్' (ఐతీఱఙవ-ూశ్రీఱఙవ) కార్యక్రమంలో భాగంగా, నిత్యం రోడ్లపై ఉంటూ ప్రజల రవాణా బాధ్యతను మోసే భారీ వాహనాల డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరం శుక్రవారం (ఫిబ్రవరి 27) నాడు నిర్వహించబడుతోంది. దీని కోసం యూసుఫ్‌గూడలోని సవేరా ఫంక్షన్ హాల్‌ను వేదికగా ఎంపిక చేశారు. జూబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ వైద్య శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగుతుంది. వారికే ఉచిత పరీక్షలు రహదారి ప్రమాదాలను అరికట్టడంలో డ్రైవర్ల దృష్టి (ఎఱంఱశీఅ) అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి మరియు నిత్యం రద్దీగా ఉండే రోడ్లపై వాహనాలు నడిపే వారికి కంటి చూపు సరిగ్గా ఉండటం తప్పనిసరి. ఈ నేపథ్యంలో ఈ క్రింది విభాగాల డ్రైవర్లు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది: నగరంలో నిరంతరం తిరిగే వాటర్ ట్యాంకర్ల డ్రైవర్లు తప్పనిసరిగా హాజరు కావాలి. విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి పరీక్షలు అత్యవసరం. సాధారణ ప్రయాణికులను చేరవేసే ఆటో డ్రైవర్లు కూడా ఈ శిబిరంలో పాల్గొనవచ్చు. ఈ శిబిరంలో కేవలం పరీక్షలు నిర్వహించడమే కాకుండా, కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించిన డ్రైవర్లకు ఉచితంగా కళ్లద్దాలను కూడా పంపిణీ చేయనున్నారు.'డ్రైవ్ అలైవ్' కార్యక్రమం ప్రాముఖ్యత హైదరాబాద్ పోలీసులు చేపట్టిన 'డ్రైవ్ అలైవ్' కార్యక్రమం ఉద్దేశ్యం ప్రాణనష్టాన్ని నివారించడం. రోడ్డు ప్రమాదాల్లో చాలా వరకు డ్రైవర్ల అజాగ్రత్త లేదా శారీరక అసౌకర్యం వల్లే జరుగుతుంటాయి. ముఖ్యంగా కంటి చూపులో లోపాలు ఉండటం వల్ల మలుపుల వద్ద, రాత్రిపూట ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల వెలుతురులో డ్రైవర్లు ఇబ్బంది పడుతుంటారు. ఇటువంటి శిబిరాల ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడుతుంది. డ్రైవర్లకు అధికారుల సూచనలు ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ మాట్లాడుతూ, డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని, ముఖ్యంగా కంటి చూపు విషయంలో ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచితంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని నగరం నలుమూలల నుంచి వచ్చే డ్రైవర్లు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.నేటి ఆధునిక కాలంలో ఒత్తిడితో కూడిన డ్రైవింగ్ వృత్తిలో ఉన్న వారికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఊరటనిస్తాయి. యూసుఫ్‌గూడ పరిసర ప్రాంతాల్లోని డ్రైవర్లు నిర్ణీత సమయానికి సవేరా ఫంక్షన్ హాల్‌కు చేరుకుని తమ కంటి పరీక్షలు పూర్తి చేసుకోవాల్సిందిగా ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రెండు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం

**త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం**

**ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో భారత ప్రధాని మోదీ భేటీ**

**కీలక రంగాల్లో కలిసికట్టుగా పని చేయాలని తీర్మానం**

**భారత్, ఇజ్రాయెల్ మధ్య 17 ఒప్పందాలపై సంతకాలు**

జెరూసలేం: భారత్, ఇజ్రాయెల్ దేశాలు కాల పరీక్షకు నిలిచిన తమ అనుబంధాన్ని ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని, ఇందుకోసం చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయానికొచ్చాయి. గాజా శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఘర్షణల వల్ల మానవత్వం బలి కావొద్దని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ గురువారం జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భారతదేశ రక్షణ ప్రయోజనాలు మధ్య ఆసియాలో శాంతి, స్థిరత్వంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయని మోదీ ఉద్ఘాటించారు. కల్లోలిత గాజాలో సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నట్లు స్పష్టంచేశారు. మోదీ, నెతన్యాహూ భేటీ సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ మధ్య మొత్తం 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.కృత్రిమ మేధ(ఏఐ), వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, తయారీ, సంస్కృతి, సముద్ర సంబంధిత వారసత్వ బంధం, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడమే ధ్యేయంగా ఇరుదేశాలు ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతేకాకుండా రక్షణ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం బదిలీ చేసుకోవడం ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ అభివృద్ధి, ఉత్పత్తి విషయంలో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించాయి.

ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం

మోదీ, నెతన్యాహు సమావేశంలో అమెరికా-ఇరాన్ ఘర్షణ అంశంతోపాటు మధ్య ఆసియా పరిణామాలు ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చాయి. సమస్యలు, సంక్షోభాలను సంప్రదింపులు, దౌత్య మార్గాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడానికి శాంతియుత పరిష్కారం కోసం తమవంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్, ఇజ్రాయెల్ దేశాలు తమ సంబంధాన్ని 2017లో వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాయి. తాజాగా ఆ బంధం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది.

## ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదు



ఆర్థిక సహకారమే రెండు దేశాలకు గ్రోత్ ఇంజన్ అని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. పరస్పరం పెట్టుబడులను ప్రోత్సహించుకోవడానికి గత ఏడాది ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై సంతకాలు చేశామని వెల్లడించారు. అతి త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకోబోతున్నామని ప్రకటించారు. ఇరుదేశాలకూ లబ్ధి చేకూర్చేలా ఈ ఒప్పందం ఉంటుందన్నారు. ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటం సాగించాలని తాము నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. అత్యాధునిక సాంకేతికతల విషయంలో ఇజ్రాయెల్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. ఏఐ, క్వాంటమ్, క్రిటికల్ మినరల్స్ విషయంలో సహకారాన్ని వేగవంతం చేస్తామని వివరించారు. భారత యూపీఐ సేవలను ఇజ్రాయెల్‌లో ప్రవేశపెట్టడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. రక్షణ రంగంతోపాటు పౌర అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదనకు సాంకేతిక సాయం అందించడానికి ఇజ్రాయెల్‌తో కలిసి 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' సంఖ్యను పెంచుతామన్నారు. నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టిన దేశాలకే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ స్పష్టంచేశారు. భారత్, ఇజ్రాయెల్ ఈ రంగంలో కలిసి పని చేస్తాయన్నారు.

## ఎఫ్‌టీఏపై మూడు నెలల్లో చర్చలు

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చలు మే నెలలో జరుగుతాయని కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. నాలుగు రోజులపాటు జరిగిన మొదటి దశ చర్చలు ఇటీవలే ముగిశాయి. వస్తువులు, సేవల్లో వాణిజ్యం, మేధో సంపత్తి హక్కులు, డిజిటల్ ట్రేడ్ వంటి అంశాలపై ఇరుపక్షాలు సంప్రదింపులు జరిపాయి. భారత్, ఇజ్రాయెల్ మధ్య వాణిజ్యం 3.62 బిలియన్ డాలర్లకు చేరింది. ఆసియాలో ఇజ్రాయెల్‌కు రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి భారత్ కావడం విశేషం.

## టెక్ కంపెనీలకు ఆహ్వానం

భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని ఇజ్రాయెల్ టెక్నాలజీ కంపెనీలను మోదీ ఆహ్వానించారు. భారత యువతతో కలిసి పనిచేయాలని కోరారు. జెరూసలేంలో ఏఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయానికి సంబంధించిన ప్రదర్శనను బెంజమిన్ నెతన్యాహూతో కలిసి మోదీ తిలకించారు. దీనిపై 'ఎక్స్'లో పోస్టుచేశారు.

## 'భారతీయ' యూదులతో మోదీ భేటీ

భారతీయ మూలాలున్న యూదులతో ప్రధాని మోదీ గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారితో ఆత్మీయంగా సంభాషించారు. ఇజ్రాయెల్‌లో 85 వేల మందికిపైగా భారతీయ మూలాలున్న యూదులు ఉన్నారు. వీరిలో చాలామంది భారత్ నుంచి వలసవచ్చినవారే. ప్రధాని మోదీ మాటల మనిషి కాదు.. చేతల మనిషి అని యూదు ప్రముఖుడు, అష్కెలాన్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ రికీ షాహ్ అన్నారు. మోదీతో భేటీ కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో రెండు రోజుల పర్యటన పూర్తిచేసుకొని గురువారం సాయంత్రం స్వదేశానికి బయలుదేరారు.


## ఇజ్రాయెల్ అధ్యక్షుడితో మాటామంతి

ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇరుదేశాల స్నేహానికి గుర్తుగా హెర్జోగ్ అధికారిక నివాసం వారిద్దరూ కలిసి తొలుత 'ఓక్' మొక్క నాటారు. అనంతరం భేటీలో కీలక అంశాలపై చర్చించుకున్నారు. విద్య, స్టార్టప్‌లు, నవీన ఆవిష్కరణలు, టెక్నాలజీ, అనుసంధానం తదితర అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్‌లో పర్యటించాలంటే హెర్జోగ్‌ను మోదీ ఆహ్వానించారు.

## యాద్ వశేమ్ స్మారకం వద్ద నివాళులు

జెరూసలేంలో యాద్ వశేమ్ స్మారకాన్ని ప్రధాని మోదీ సందర్శించారు. మారణహోమంలో బలైపోయిన యూదులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మోదీ వెంట బెంజమిన్ నెతన్యాహూ కూడా ఉన్నారు. 'హాల్ ఆఫ్ నేమ్స్'ను వారు సందర్శించారు. మారణహోమంలో ప్రాణాలు కోల్పోయిన తమ బంధువుల పేర్లను మోదీకి నెతన్యాహూ చూపించారు.

# పేదలు కాదు వాళ్లు పెయిడ్ ఆర్టిస్టులు.. ఖమ్మంలో ఇండ్ల బాధితులపై పొంగులేటి ప్రేలాపన



హైదరాబాద్, ఫిబ్రవరి 26(నమస్తే తెలంగాణ): కండ్ల ముందు తమ ఇండ్లు కూలగొడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో పుట్టెడు దు:ఖంతో కుమిలిపోతున్న బాధితులపై రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రేలాపనలు చేశారు.వారిని కించపరిచేలా, వారి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఆందోళన చేస్తున్న వారందరినీ పెయిడ్ ఆర్టిస్టులతో పోల్చారు. వాళ్లలో ఎవరూ నిజమైన బాధితులు కాదనేలా వ్యాఖ్యానించారు.ఈ మేరకు హైదరాబాద్‌లోని సచివాలయంలో గురువారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లు కూలగొడుతున్నదంటూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఓవైపు కండ్ల ముందు ఇండ్లు కూలగొడుతున్నప్పటికీ వాటిని ఆయన సమర్థించుకోవడం గమనార్హం.ఓ వైపు పేదల ఇండ్లు కూలగొడుతూ వారికి నిలువ నీడ లేకుండా చేస్తూనే.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా తమది పేదల ప్రభుత్వమని, తమ పేటెంటే పేదోళ్లని, వాళ్ల ఆశీర్వాదంతోనే ప్రభుత్వం నిలబడిందంటూ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమ ప్రభుత్వం నిజమైన పేదలను ఎప్పుడూ విస్మరించబోదని, వారిని ఇబ్బందులు పెట్టబోదని చెప్పారు. ఒకవేళ ఇండ్లు కోల్పోతున్న వారిలో పేదవాళ్లు, నిరుపేద అభాగ్యులెవరైనా ఉంటే వారిలో అర్హులైన వారికి, గతంలో ఏ పథకం తీసుకోని వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు. అంతేగానీ పేదల ఇండ్ల కూల్చివేతను ఆపేస్తామని మాత్రం మంత్రి చెప్పలేదు. అంటే ఇకపై కూడా పేదల ఇండ్ల కూల్చివేత కొనసాగుతుందని ఆయన పరోక్షంగా చెప్పడం గమనారం.

# రాజమౌళి తండ్రిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలే కారణం

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఎస్ ఎస్ రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ చిక్కుల్లో పడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఆయన్ను చిక్కుల్లో పడేలా చేశాయి.ఆయన చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్‌ను అవమానించేలా ఉన్నాయని ఆరోపిస్తూ దళిత సంఘాల నాయకులు పోలీసులను ఆశ్రయించారు. తెలంగాణ మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ నేతృత్వంలో ఒక బృందం గురువారం హైదరాబాద్‌లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో విజయేంద్రప్రసాద్‌పై అధికారికంగా ఫిర్యాదు చేసిందని ప్రముఖ వార్తా పత్రిక ఈనాడు తన కథనంలో పేర్కొంది. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన 'రమాబాయి అంబేద్కర్ స్మారక పురస్కారాల' ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదానికి కేంద్రబిందువయ్యాయి.

## అసలు వివాదం ఏమిటి

ఫిర్యాదుదారుల కథనం ప్రకారం, ఆ కార్యక్రమంలో విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ చరిత్రకు సంబంధం లేని, ఆధారాలు లేని అంశాలను ప్రస్తావించారని ఆరోపించారు. అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగేలా ఆయన మాటలు ఉన్నాయని బత్తుల రాంప్రసాద్ పేర్కొన్నారు. విజయేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలకు చరిత్రలో ఎక్కడా ఆధారాలు లేవని, ఆయన కేవలం ఊహాజనిత అంశాలను అంబేద్కర్ జీవితానికి ముడిపెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.



## అవమానకరమైన వ్యాఖ్యలు

ఒక మహోన్నత వ్యక్తిని ఉద్దేశించి ఇటువంటి బాధ్యతారహితమైన మాటలు మాట్లాడటం సమంజసం కాదని, ఇది కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చర్యలు తీసుకోవాలని డిమాండ్

విజయేంద్రప్రసాద్ కేవలం ఒక రచయిత మాత్రమే కాకుండా, దేశ అత్యున్నత సభ అయిన రాజ్యసభలో సభ్యుడిగా ఉన్నారని, అటువంటి వ్యక్తి రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని నాయకులు వాదించారు. ఆయనపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ఇతర సంబంధిత సెక్షన్ల కింద కేసు

నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సైఫాబాద్ పోలీసులను డిమాండ్ చేశారు.

ఈ ఫిర్యాదు కార్యక్రమంలో బత్తుల రాంప్రసాద్‌తో పాటు పలువురు దళిత సంఘాల నాయకులు అరుణ్ కుమార్, ఎం. వెంకటస్వామి, ఆదర్శ్ మౌర్య తదితరులు పాల్గొన్నారు. ఈ అంశంపై పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి, చట్టపరంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వ్యవహారం పోలీసుల పరిధిలో ఉంది. విజయేంద్రప్రసాద్ ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఆయన క్షమాపణలు చెప్పకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని మాల సంక్షేమ సంఘం నేతలు హెచ్చరించారు.

## కమాండెంట్ రితీష్ కుమార్ ఠాకూర్ ఆదేశాలతో

ఇన్స్పెక్టర్ మనీష్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ విద్యార్థులకు ఫినాయిల్ తయారీ శిక్షణ




భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల కేంద్రంలో ఉన్న రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శుక్రవారం రాహుల్ హై స్కూల్ విద్యార్థులకు కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సీ ఆర్ పీ ఎఫ్ 141 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా కమాండెంట్ రితీష్ కుమార్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ మనీష్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ విద్యార్థులకు ఫినాయిల్ తయారీ శిక్షణా కార్యక్రమాన్ని కళాభవన్ లో నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో అతి తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఫినాయిల్ తయారు చేసే విధానాన్ని నిపుణులు ప్రత్యక్షంగా వివరించారు.



వైట్ ఫినాయిల్ తయారీకి కావాల్సిన రసాయనాలను, నాణ్యతను పెంచే పద్ధతులు, మార్కెటింగ్ నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సీ ఆర్ పీ ఎఫ్ అధికారులు మాట్లాడుతూ సీ ఆర్ పీ ఎఫ్ కేవలం భద్రతకే పరిమితం కాకుండా, ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఇలాంటి సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌లను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వారు ఈ శిక్షణ కార్యక్రమానికి సహకారం అందించడం పట్ల ప్రిన్సిపాల్ వర్మరాజుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీ ఆర్ పీ ఎఫ్ అధికారులు, శిక్షకులు శంకర రావు, రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం డైరక్టర్ కొసరాజు హరిచరణ్, ఉపాధ్యాయులు బిట్రగుంట క్రాంతి కుమార్, ఎస్ కే ఉస్మాన్, శెట్టి సునీత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బీ) అప్రోచ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బి పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ఫిబ్రవరి-27:(లోకల్ గైడ్)కూనరం రైల్వే ఓవర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత శాఖకు బదలాయించామని, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని అన్నారు. అండర్ పాస్ పనులు నెల రోజుల లోపు పూర్తి చేయాలని, ఆర్.ఓ.బి పూర్తయ్యే లోపు అప్రోచ్ రోడ్డును కూడా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని రైల్వే శాఖ అధికారులను, ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ &బీ భావ్ సింగ్,పెద్ద పల్లి ఆర్డిఓ బి.గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను నివారించగలం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి27(లోకల్ గైడ్ న్యూస్):ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు,నాలుగు వందల మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు,మూడు వందల మందికి కంటి అద్దాలు అందజేత, డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్-ఆలైవ్ రెండవ విడతలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ములుగు రోడ్డులోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక రిజినయన్ ఐ హస్పటల్, శరత్ ఐ హస్పటల్, కీర్తి హస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరానికి సుమారు నాలుగు వందలకుపై ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించుకోగా, మూడు వందలకుపై డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేయడం జరిందీ.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఆరైవ్-ఆలైవ్ ప్రారంభించడం జరిగిందని.రోడ్డు నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమని,ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందని, ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని,రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమని. అదే విధంగా కంటి చూపు బాగుంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను గుర్తించడం ద్వారా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేసారు.ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు, ఏసిపిలు సత్యానారయణ, నర్సింహరావు, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సుజాత, సీతా రెడ్డి,వెంకన్న, మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకార్, డాక్టర్లు శ్రీదేవి,డా.దిలిప్, రంజన్ కుమార్ సిబ్బంది పాల్గోన్నారు.

# ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి... రోడ్డు ప్రమాదాల తగ్గుదలలో డ్రైవర్ల పాత్ర కీలకం...

కమీషనరేట్ పరిధిలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు....

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను అరికట్టాలని డీసీపీలు,ఏసీపీలు పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో,వ్యాన్లు,టాక్సీ,లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు.సీపీ ఆదేశాల మేరకు డీసీపీలు,ఏసీపీలు,సీఐలు కంటి వైద్య శిబిరాలను నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని వారు తెలిపారు.ముఖ్యంగా కొంతమందికి కలర్ బ్లైండ్ సమస్య ఉండడం,వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం వంటి సమస్యలు ఎదురవుతాయని అన్నారు.అలాంటి వారు కంటి పరీక్షలు చేయించుకొని తగిన



చికిత్స పొందాలని సూచించారు.డ్రైవర్లకు కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసరమని పేర్కొన్నారు.కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్,రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు.పెద్దపల్లి,మంచిర్యాల జోన్ల వ్యాప్తంగా వ్యాన్,లారీ,ఆటో, టాక్సీ డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సను కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించనున్నట్లు వివరించారు.డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు.వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని,ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను గౌరవించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపకూడదని,కారులో సీట్ బెల్ట్,ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని,అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు.వాహనాలకు సంబంధించిన లైసెన్స్,ఇన్సూరెన్స్,రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని సూచించారు.అలాగే బ్రేకులు,లైట్లు,టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని డీసీపీలు,ఏసీపీలు పేర్కొన్నారు.ఈ శిబిరం ద్వారా సుమారు 300మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు కోరారు.

## మూడు రోజులుగా తాగునీటి పైప్ లీకేజ్ నీరు వృథా

:పరిగి మండలం సీతారాంపురం కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న వాటర్ పైప్ లైన్‌కు లీకేజ్ ఏర్పడి మూడు రోజులుగా నిరంతరం నీరు వృథాగా పారుతోంది. పైప్ పగిలిపోవడంతో రోడ్డంతా నీరు నిలిచిపడి దుర్వాసన, దోమల పెరుగుదలకు కారణమవుతోంది.ఈ సమస్య వల్ల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కొరత ఒకవైపు ఉండగా, మరోవైపు ఇలా నీరు వృథా కావడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి పైప్ లీకేజ్‌ను సరిచేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## బుసయ్యగారి పల్లిలో 'కాఫీ విత్ క్యాడర్' కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

:శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలంలోని నాగినాయనచెరువు పంచాయితీ పరిధిలోని బుసయ్యగారిపల్లిలో 'కాఫీ విత్ క్యాడర్' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ హాజరై గ్రామ ప్రజలను పలకరించారు. వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాడు జగనన్న ప్రభుత్వం ఉన్న సమయంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించామని గుర్తుచేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల ప్రజాప్రతినిధులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు నాగినాయనచెరువు పంచాయితీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమందేపల్లిలో ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

7:సోమందేపల్లి మండలం నక్కలగుట్ట కాలనీలో నివసిస్తున్న వడ్డే మారుతి (36) ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ పోషణలో ఎదురైన సమస్యలు, అప్పుల భారం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి 11 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. అతడు ప్రస్తుతం హాస్టల్‌లో చదువుకుంటున్నట్లు సమాచారం. ఈ ఘటనతో కాలనీలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన ఉమామహేశ్వర నాయుడు...

:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన తిమ్మప్ప ఆహ్వానం మేరకు వారి కుమారుడు శేషాద్రి వెడ్స్ హర్షిత వివాహ మహోత్సవానికి వరుని స్వగృహంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి తలారి సత్తి, కుందుర్పి మండల కన్వీనర్ హనుమంతరాయుడు,శెట్టూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ వన్నూరెడ్డి, మాజీ జెడ్పీటీసి రాజగోపాల్, ఎనుముల దొడ్డి సర్పంచ్ విజయ్,మండల కురుబ సంఘం అధ్యక్షుడు గోపాల, తాలూకా ఐటి వింగ్ అధ్యక్షుడు మరిస్వామి, తాలూకా చేనేత విభాగం అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులు, కృష్ణాపురం బాబు,తూముకుంట గంగాధర, దేవరాజు,రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని మొక్కుకున్న ఎమ్మెల్యే అమిలినేని అత్యంత మహిమాన్వితమైన, భక్తుల పాలిట కొంగు బంగారం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలదరికి అందించి అలాగే అమ్మవారి చల్లని చూపుతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేలా ఆశీస్సులు ఉండాలని మొక్కుకున్నానని కోరుకున్నానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు.

## గోపలకృష్ణ స్వామి విగ్రహప్రతిష్టలో పాల్గొన్న ధర్మతేజ

:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో గోపలకృష్ణ స్వామి దేవాలయం ప్రారంభం గోపలకృష్ణుడి విగ్రహ ప్రతిష్టలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ.అనంతరం గ్రామస్థులు ధర్మతేజ ని ఘనంగా సన్మానించారు.

## అక్రమ లేఔట్ లపై చర్యలు తీసుకోవాలి.. త్వరలో జిల్లా కలెక్టర్ ను కలుస్తాం...సిపిఐ డిమాండ్

కందుకూరు నియోజకవర్గం లో పుట్టగొడుగుల వెలుస్తున్న అక్రమ లేఔట్ లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లు వేసి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని ఆయన అన్నారు.కందుకూరు మండలం పలుకూరు పంచాయతీలో బహిరంగంగానే పంచాయతీ అనుమతులు వుడా అనుమతులు లేకుండానే లేఅవుట్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఓవీ రోడ్డు హైవేలోను, పలుకూరు డొంకలో అనధికార లేఅవుట్లుగా గుర్తించిన పంచాయతీ అధికారులు వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ శాఖతో పాటు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ లేఅవుట్ లో ఉన్న స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, విద్యుత్ పరఫరా కూడా ఇస్తున్నారని నిబంధనలో పాటించని అక్రమాలు లేఅవుట్లకు ఏ ప్రాతిపదికన వారు ఇవన్నీ చేస్తున్నారు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన ప్రశ్నించారు. కొండముడుసు పాలెం, మహదేవపురం, ఓగూరు పంచాయతీలలో కూడా అక్రమ లేఅవుట్లు ఉన్నాయని వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే అక్రమ లేఅవుట్లలో కొనుగోలు చేసిన ప్రజలు మోసపోయామని తెలుసుకొని మాకు న్యాయం జరిగేలా చూడాలని మా దృష్టికి తీసుకువచ్చారని వారికి న్యాయం జరిగేంత వరకు సిపిఐ అండగా ఉంటుందని ఆయన అన్నారు.అక్రమలేఔట్లపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవటం జరుగుతుందని అప్పటికి చర్యలు తీసుకోకపోతే కార్యాచరణ రూపొందించుకొని పోరాటం చేయడం జరుగుతుందని ఆయన

## పోలిపల్లిలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు

నెల్లిమర్ల నియోజకవర్గంలోని భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఏపీ మార్క్‌ఫెడ్) చైర్మన్ మరియు నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగారాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించారు.తన నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మరియు గ్రామ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, సీసీ రోడ్లు, కాలువలు, విద్యుత్ సమస్యలు, గత ప్రభుత్వ కాలంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు, గ్రామాల్లో మౌలిక వసతుల లోపాలు, రీ-సర్వే కారణంగా తలెత్తిన పొరపాట్లు తదితర అంశాలపై పలు దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా బంగారాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు సమర్పించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలల పర్యవేక్షణ లో భాగంగా కేంద్ర మానవ వనరుల శాఖ జాయింట్ సెక్రటరీ

### శఘయాషు ద్దీన్ అహ్మద్ పీఎంశ్రీ మోడల్ స్కూల్ (దర్శి) సందర్శన

పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మానవ వనరుల శాఖ జాయింట్ సెక్రటరీ, ఘయా షుద్దీన్ అహ్మద్ ప్రకాశం జిల్లా,దర్శిలో ఉన్న పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కొంత సమయం గడిపి,వారిని ప్రశ్నలు అడిగి వారి జ్ఞానాన్ని పరీక్షించారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, ప్రయోగశాలలు (ల్యాబ్లు) పరిశీలించి, పాఠశాల వాతావరణం మరియు విద్యా ప్రమాణాలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ షేక్ హసీనా బాను,మరియు పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు కె.వి.యన్.కె.మూర్తి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం భవిత సెంటర్, దర్శి సందర్శించి దివ్యాంగ విద్యార్థులకు పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేసి ఆశీర్వదించారు.అలాగే ఈ కార్యక్రమంలో డి.ఇ.ఓ.సి.వి.రేణుక అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష అనిల్ కుమార్ దాసరి బి. సురేష్ కుమార్, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు ఎం. జాలరత్నం, పి నాగేంద్ర నాయక్, ఎంఈఓ-1 మాలకొండయ్య ఎంఈఓ - 2 రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదికి పండుగకు మరో విడత బకాయిలు చెల్లిస్తాం- మంత్రి సవిత

ఏపీ బడ్జెట్ సమావేశంలో శుక్రవారం మండపేట శాసనసభ్యులు కోటేశ్వరరావు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత సమగ్ర సమాధానం ఇచ్చారు.మంత్రి సవిత మాట్లాడుతూ. నేతన్నల అభ్యున్నతికి, చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 2019-24 మధ్య చేనేతల పొదుపు నిధి (త్రిఫ్ట్ ఫండ్), పావలా వడ్డీ, నూలు సబ్సిడీ వంటి కీలక పథకాలను అప్పటి ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. చిన్న సంస్థ అయిన ఆప్కోను కూడా విడిచిపెట్టలేదని, ఆప్కో పేరుతో కేంద్రం నుంచి వచ్చిన రూ.120 కోట్ల వినియోగంపై స్పష్టత లేదని పేర్కొన్నారు. చేనేత సహకార సంఘాలకు ఆప్కో బకాయిలను చెల్లిస్తున్నామని, కొద్ది కాలంలోనే రూ.7 కోట్ల మేర బకాయిలు చెల్లించామని తెలిపారు. రాబోయే ఉగాది పండుగకు మరో విడత బకాయిలు చెల్లించనున్నట్లు వెల్లడించారు. నేతన్నల సంక్షేమం కోసం ప్రస్తుత బడ్జెట్‌లో త్రిఫ్ట్ ఫండ్ కింద రూ.5 కోట్లు కేటాయించామని, 50 ఏళ్లు నిండిన 93 వేల మంది చేనేత కార్మికులకు రూ.4 వేల చొప్పున ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామని చెప్పారు. 2024 ఏప్రిల్ నుంచి 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ.78.73 కోట్ల నగదు పరపతి సౌకర్యం కల్పించామని వివరించారు. మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను ఏప్రిల్ 1 నుంచి అందిస్తున్నామని తెలిపారు. పావలా వడ్డీ పథకం అమలు చేస్తూ, ఎస్‌డీపీ కింద 10 చిన్న క్లస్టర్లను మంజూరు చేశామని చెప్పారు. 15 శాతం రాయితీపై నూలు సబ్సిడీ పథకం కొనసాగుతోందని, 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందజేశామని వెల్లడించారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని, నేతన్నల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో టెక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత స్పష్టం చేశారు.


## సోమందేపల్లి స్నేహలతా నగర్‌లో వడదెబ్బపై అవగాహన

సోమందేపల్లి స్నేహలతా నగర్‌లో వడదెబ్బ నివారణ మరియు ఫ్రైడే డ్రైడే పై శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటలలోపు పనులు ముగించుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తలకు రుమాలు, గొడుగు, టోపీ వంటివి ధరించాలని వైద్యులు సూచించారు. అలాగే నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్‌ఎస్ ద్రావణం ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. ఓఆర్‌ఎస్ పాకెట్లు సచివాలయాల పరిధిలోని ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కేంద్రాలు మరియు గ్రామ డిపో హోల్డర్ల వద్ద అందుబాటులో ఉంటాయని చెప్పారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించడం అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ పార్వతి, సిహెచ్‌ఓ జయలక్ష్మి, ఏఎన్‌ఎమ్ నాగమణి, ఆశా కార్యకర్తలు శోభా, కళావతి, రామాంజినమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అమ్మవారికి మంగళ సూత్రాలు చేయించడంతో గ్రామంలో అభివృద్ధికి నాంది

:లక్ష్మినరసింహ స్వామి ఆలయం వద్ద 80 లక్షలతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అమిలినేనిమార్చి 02న కళ్యాణమంటపం ప్రారంభించనున్న ఎమ్మెల్యే అమిలినేనికంబదూరు మండలంలోని కదిరిదేవరపల్లి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులోకి రానున్న కళ్యాణమంటపం కళ్యాణమంటపం, ఆర్వో ప్లాంట్, వంటశాల, భోజనాల గది, బోరు, సీసీ రోడ్డు స్వంత నిధులతో నిర్మించిన ఎమ్మెల్యే అమిలినేనిగ్రామస్థులు తమ కదిరిదేవరపల్లి గ్రామంలో ఉన్న అతి పురాతన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో చోరీ జరిగిందని అమ్మవారి ఆభరణాలు ఎత్తుకు పోయారని చెప్పడంతో ఎమ్మెల్యే అమిలినేని

# బూర్గుల సంత ప్రారంభోత్సవానికి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అందే మోహన్ కు ఆహ్వానం



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో మార్చి నెల ఐదో తేదీ గురువారం నుండి ప్రతివారం గురువారం రోజున అంగడి సంత నిర్వహించనున్నారు. అంగడి



( సంత) ప్రారంభోత్సవానికి షాద్నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అందే మోహన్ ను ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా సంతకు సంబంధించిన కరపత్రాలను మున్సిపల్ వైస్ చైర్మన్ వందేమోహన్ కు అందించారు. ఈ కార్యక్రమంలో బూరుగుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మరియు వార్డ్ సభ్యులు సత్యనారాయణ పవన్ కుమార్ సంతోష్ కుమార్ గౌడ్ హరీశ్వర్ శేఖర్ మాజీ సర్పంచ్ పరశురాం జంగయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**సర్పంచుల శిక్షణ కేంద్రంలో పాల్గొని తన అనుభవాలను పంచుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



( లోకల్ గైడ్ షాద్ నగర్)గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైనది అన్ని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ముచ్చంతల్ స్వర్ణ భారతిట్రస్ట్ లో షాద్ నగర్ నియోజకవర్గం లోని సర్పంచులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులతో తన అనుభవాలను పంచుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక వనరుల సమర్థ వినియోగం,పారిశుద్ధ్యం మరియు మౌలిక వసతుల ఏర్పాటులో ముందుండి ప్రజలను మెప్పించి మరింత ఉన్నత పదవులకు చేరుకోవాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 1న కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష




పెద్దపల్లి, ఫిబ్రవరి: 27(లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షను మార్చి 1వ తేదీ (ఆదివారం) నిర్వహించనున్నట్లు ఎస్సీ అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏం. నాగైలేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ మరియు పెద్దపల్లి జిల్లాల నుండి దరఖాస్తు చేసుకున్న 532 మంది అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసే సమయంలో అడిగిన నాలుగు వివరాలలో ఏవైనా రెండింటిని మాత్రమే నమోదు చేయాలని, అన్ని వివరాలు నింపితే హాల్‌టికెట్ డౌన్‌లోడ్ కాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షకు అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, ఇతర వివరాల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్ గౌరవ సంచాలకులు బండ శ్రీనివాస్ (9885218053)ను సంప్రదించాలని కోరారు.

# డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

-రూ.5వేలు గౌరవవేతనం చెల్లించాలి..

-పదేళ్ళ బకాయిలు ఖాతాల్లో జమచేయాలి..

-రేషన్ డీలర్ల సంక్షేమసంఘం రాష్ట్రాధ్యక్షుడు రమేష్ బాబు..



పెద్దపల్లి, ఫిబ్రవరి27:బి(లోకల్ గైడ్)అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేషన్ డీలర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం శుక్రవారం సిరి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రమేష్ బాబు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర కమీషను పేరుతో కాలాయాపన చేయకుండా ఒకే కమీషన్ చెల్లించాలని, గతేడాది నుండి రేషనుషాపుల్లో మగ్గుతున్న దొడ్డుబియ్యాని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రూ.5వేల గౌరవవేతనం చెల్లించాలన్నారు. రేషనుషాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి తక్కువ ధరకే నిత్యవసర సరుకులు అందుబాటులోకి తేవాలని, డీలర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వేబ్రిడ్జీల ఏర్పాటు, కరోనాతో మరణించిన డీలర్ల కుటుంబనికి రూ.20లక్షలు పరిహారం చెల్లించాలని, అద్దె, కరెంటుబిల్లు, ఇతర ఖర్చులను ప్రభుత్వమే భరించాలని సూచించారు. ఎప్పటి కమీషన్ అప్పుడే జమచేయాలని, హైద్రాబాదులో రేషన్ భవన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని, అర్హతను బట్టి డీలర్లకు పదోన్నతులు కల్పించాలని రమేష్ బాబు కోరారు. అంతకుముందు నూతన జిల్లా అధ్యక్షుడిగా మద్దెల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంకెన తిరుపతిగౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సమావేశంలో నాయకులు రెడ్డిమల్ల హన్మాండ్లు, ఊక శేఖరరావు, చంద్రశేఖర్, పులిమామిడి లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్ రెడ్డి, చిలగాని మోహన్, పోతరాజు రమేష్, భానుచందర్ రావు, వెంకన్న, భాస్కర్ రెడ్డి, సందీప్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా జిల్లాలో అమలు చేయాలి.....

**పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**

**కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి**

**10 వేల ఇందిరమ్మ ఇళ్లకు స్లాబింగ్ పూర్తి**

**ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి, జిల్లా కలెక్టర్**





ఖమ్మం, ఫిబ్రవరి:లోకల్ గైడ్ :ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను జిల్లాలో పూర్తి స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలనీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పీ.డీ జాతీయ రహదారులు, పి.డి. హౌసింగ్, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు నివేదికలు వివరించారు. పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా వచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకం మార్గదర్శకాలు ప్రతి ప్రజా ప్రతినిధికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నడిచే వివిధ వైద్య సేవలలో ఉన్న ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీకి చర్యలు తీసుకోవాలని, ఖమ్మం ఆసుపత్రి మరమ్మత్తు, క్రిటికల్ కేర్ బ్లాక్, ఇతర మౌళిక వసతుల పనుల పురోగతి వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రిలో అధికంగా సి సెక్షన్ ఆపరేషన్స్ జరుగుతున్నాయని, దీని పై కలెక్టర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై రిపోర్ట్ అందించాలని, సంబంధిత మంత్రితో సమావేశమయి నూతనంగా నిర్మించిన ఎన్ హెచ్ త్వరగా ఓపెన్ అయ్యేలా చూస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలోని ఐటిఐ, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా లో ఉన్న సెంట్రల్ టూల్ డిజైన్ సెంటర్ కు కేంద్రం నుంచి నిధులు సాధించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాబోయే రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలు రవాణా కోసం వినియోగించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్నం భోజన నాణ్యతను జిల్లా అధికారులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని, 45 లక్షల రూపాయలతో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో 3 వారాల వ్యవధిలో చెరువు పక్కన వేస్తున్న డంప్ తొలగించాలని, రోడ్డు పక్కన చెత్త డంప్ చేయరాదని అన్నారు. జిల్లాలో పోడు పట్టాలలో బోర్లు వేసుకునేందుకు కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అవసరమైన వసతుల అంశాలకు సంబంధించి తయారు చేసిన సంక్షిప్త నివేదిక ప్రజాప్రతినిధులకు అందించాలని, వీటిని ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యేలా ప్రజాప్రతినిధులు తమ వంతు ప్రయత్నం చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ చేపట్టేందుకు పటిష్ట కార్యాచరణ చేపట్టామని, దీని వల్ల మహిళల్లో సర్వైవల్ క్యాన్సర్ రాకుండా చేయవచ్చని తెలిపారు. ఆర్.ఓ.బీ పనులు, టోల్ టెండరింగ్ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మార్చి 20 నాటికి జిల్లాలో అత్యధికంగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు అవసరమైన చర్యలు పూర్తి చేస్తామని తెలిపారు. జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ చివరి దశకు చేరుకుందని, భూ సేకరణ అంశం కోర్టులో పెండింగ్ ఉన్న వాటిపై రైతులతో చర్చిస్తూ సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయని, వీటిని 2 నెలల్లో పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసేలా పనిచేస్తున్నామని అన్నారు. ధంసలాపురం వద్ద అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. వైరా పట్టణ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జి రాంజీ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ కూలీలకు పని వేళలు ఏమైనా తగ్గాయా స్టడీ చేసి రిపోర్ట్ అందించాలని కోరారు. జిల్లాలో మంజూరు అయిన ఉపాధి హామీ పనులు, వాటి పురోగతి మనకు ఇంకా రావాల్సిన పెండింగ్ బకాయిల అంశం ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో అనేమియా బారిన పడే పిల్లలను గుర్తించి అవసరమైన పోషకాహారం అందేలా చూడాలని అన్నారు. ఆసుపత్రులలో సి సెక్షన్ డెలివరీ తక్కువ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం దేవరపల్లి ఎన్.హెచ్ ఎప్పటి వరకు ఓపెనింగ్ అవుతుందో చెప్పాలని, ఎన్.హెచ్ ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పొందిన రైతులు బోర్లు వేసేందుకు, కరెంట్ పెట్టుకునేందుకు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కొంత మందికి నిర్మాణం మధ్యలో ఎల్ 1 నుంచి ఎల్ 3 మార్చడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని, మొదటి దశలో మంజూరు చేసిన ఇండ్లు వర్షాకాలం రాకముందే పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.లిసత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ డిప్యూటేషన్ పై మరో చోట పని చేయడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. సత్తుపల్లి ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ డ్రైవర్ పోస్ట్ శాంక్షన్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ సమస్యల కారణంగా త్రాగునీటి ఇబ్బంది గ్రామాలలో ఉందని, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, మున్సిపల్ చైర్ పర్సన్లు, సర్పంచులు, జిల్లా అధికారులు, దిశ కమిటీ సభ్యులు, మునిసిపల్ కమీషనర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదో వార్డులో ఓడిపోవడానికి ఆ ముగ్గురు వ్యక్తులే కారణం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నానావత్ లక్ష్మి వెంకటేష్



వనపర్తి ఫిబ్రవరి 27 (లోకల్ గ్రేడ్)వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 8 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నానావత్ లక్ష్మి వెంకటేష్ శుక్రవారం మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండా నే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి,ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి ఆశీస్సులతో సాగిన ఈ ప్రచారంలో, వనపర్తి అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరారు. హస్తం గుర్తుకు ఓటు వేయండి మీ అందరి ఆశీస్సులు మాపై ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను.8వ వార్డ్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నీ గెలవాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రజలను కోరాను . మీ సమస్యలు నా సమస్యలుగా భావించి పిలిస్తే పలికే నాయకురాలినీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నానవత్ లక్ష్మీ వెంకటేష్ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు కరెంటు లైన్ సమస్యలు సీసీ కెమెరాలు వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాను. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు ఉచిత సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సీసీ రోడ్ల నిర్మాణం, అనేక సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ చేసింది అని ఆయన అన్నారు.ఈ ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, వార్డు ప్రజలు ఓటర్లు తమ మద్దతు ఉందని ఆయన స్పష్టం చేశారు.

**నేను ఓడిపోవడానికి కారణం ఆ ముగ్గురు వ్యక్తులే....**

ఎనిమిదో వార్డు శాంతినగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ అయిన రాములు యాదవ్ ను మన పార్టీ గెలవడానికి మీరు సహకరించండి అని కోరారు. నాకు బదులుగా సమాధానం నేను నీకు సహాయం చేయలేను నువ్వు నా దగ్గరికి రావద్దు అని హితాబు పలికారు. తెల్లవారితే ఓటింగ్ జరిగే సమయం ఆ నైటు కరెంటు పోవడం వల్ల అక్కడ ఏమో జరుగుతుందని వార్డులోకి వెళితే కాంగ్రెస్ పార్టీ అనుచరులైన యువ నాయకులను బెదిరించి అక్కడి నుంచి పంపించేశారు.ఎనిమిదో వార్డు జంగాలగుట్ట కాలనీలో సిరివాటి మసికొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు అభ్యర్థి అయిన మేము మా సొంత అన్నల భావించి అతని మాటలు విని ప్రతినిత్యం అతను చూపిన దారిలో మేము నడుస్తూ ఇక్కడ కూడా ఇలాంటి పొరపాటు చేయకుండా మన పార్టీ గెలవాలి అన్న అని కోరాము. కానీ నాకు తీరని ద్రోహం చేశారు, అందుకు బదులుగా నేను నా ఆవేదన వ్యక్త పరుస్తూ అతను నన్ను నైట్ సమయంలో ఫోన్ చేసి మా కాలనీలో పిల్లలకి క్రికెట్ కిట్ ఇవ్వాలని చరవాణి ద్వారా ఇబ్బందికి గురి చేశారు. అయినా మసికొండ అన్న ఫోన్ ద్వారా నన్ను ఇలా మాట్లాడుతున్నారు అన్న అని మన స్థానిక ఎమ్మెల్యే అయిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్న కి సమస్యను వివరించాను. అన్న వెంటనే స్పందించి ఏమైంది ఎనిమిదో వార్డులో అని మాట్లాడగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులైన సిరివాటి మసికొండ ఎమ్మెల్యే అన్నగారితో నాకు ఫోన్ ద్వారా చేయించి బెదిరిస్తావా అని నన్ను ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. నువ్వు ఎలా గెలుస్తావో నేను చూస్తా నా ఓట్లు 168 ఓట్లు ఉన్నాయి నేనేంటో మార్నింగ్ తెలుస్తాది అని బెదిరించారు.మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ పార్టీలో ఏ ఒక్క రోజు కూడా నా వెంబడి ఉండి ప్రచారం చేయలేదు . కానీ ఎమ్మెల్యే అన్న తోటి మాత్రం సానుకూలంగా ఉంటూ నాతోటి కూడా సానుకూలంగానే ఉన్నట్టు నటించారు. కాలనీవాసులతో మాజీ కౌన్సిలర్ అయిన విభూది నారాయణ నన్ను కలవకపోతే నేనేంటో చూపిస్తానని కాలనీవాసులతో మాజీ కౌన్సిలర్ అన్నారని ఆయన ఆరోపించారు . అనంతరమే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నానావత్తు లక్ష్మీ వెంకటేష్ తక్షణమే నేను ఇప్పుడు అన్న నా వెంటే ఉంటాడు అన్న నా మనిషి అన్న మా పార్టీ మనిషి మా పార్టీ నాయకుడు అని వాళ్లతో నేను చర్చించిన అప్పటికి అన్న అలా అన్నారని నేను పట్టించుకోలేదు ఈరోజు నా ఓటమికి కారణం అన్న కూడా ఒకరు అని చాలా బాధపడుతున్న ఇలాంటి వాళ్లు పక్కనే ఉంటూ వెన్నుపోటు పొడవడం చాలా బాధనిపిస్తుంది. నా ఓటమికి కారణం నా పార్టీ నాయకులు కావడం చాలా చాలా బాధాకరంగా అనిపించి బాధకు లోనై ఈరోజు వరకు ఓడిపోయిన క్షణం నుంచి ఇప్పటివరకు నేను బాధలో మునిగి పోయాను నన్ను కొందరు ప్రజలు వచ్చి నువ్వేమీ బాధపడకు నీకు ఇంకా ముందు ముందు మంచి భవిష్యత్తు ఉందని ఓదార్చి నాకు ధైర్యం చెప్పారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి,ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి అన్నలను కలవలేకపోయాను. ఈ మీడియా సమావేశంలో నా బాధను వ్యక్తపరుస్తూ రేపు అన్న ని కలిసి నేను ఓడినందుకు క్షమాపణ చెబుతాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుజ్జుల వినయ్, ద్యావర్ల తిరుపతి, కటికే నరేష్ తదితరులు పాల్గొన్నారు....

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణి



తొర్రూర్ (లోకల్ గైడ్ )తొర్రూరు పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలు మరియు తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన మొత్తం 87 మంది లబ్ధిదారులకు కలిపి రూ. 43,50,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. అనారోగ్య చికిత్సలు, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అవసర సమయంలో ప్రతి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య చికిత్సల కోసం అప్పుల పాలవకుండా ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, వేగంగా సహాయం అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సహాయంపై సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వేతనాలపై విద్యా కమిషన్ వ్యాఖ్యలు బాధాకరం




తొర్రూరు: (లోకల్ గైడ్ )తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన 'ఏడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ బి2026' రిపోర్టులో " టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి" అనే అంశాన్ని చేర్చడం అత్యంత బాధాకరమని ఎస్టీయూ టీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొరవి సుధాకరాచారి తెలిపారు. శుక్రవారం తొర్రూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు ఉపాధ్యాయుల్లో మనోవేధన కలిగించడంతో పాటు వారి వృత్తి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయనీ అభిప్రాయపడ్డారు. సమాజంలో ఉపాధ్యాయులపై తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందననారు. భారతదేశంలో పలు రాష్ట్రాలతో పాటు వివిధ దేశాల్లో ఉపాధ్యాయ వేతనాలు తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువగా ఉన్నాయనీ గుర్తు చేశారు. విద్యా కమిషన్ తమ పరిధి దాటి ఈ విధంగా ప్రస్తావించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై సమగ్ర అధ్యాయనం చేసి పాఠశాలల పరిస్థితులు, విద్యా ప్రమాణాల పెంపు, విద్యారంగ పురోగతిపై ప్రభుత్వానికి మంచి నివేధిక అందిస్తారని ఆశించామని, ఉపాధ్యాయుల జీతభత్యాలు, ఉపాధ్యాయ నియామక అర్హతలు, పదోన్నతులు వంటి అంశాలను ప్రతికూలంగా ప్రస్థావించడం దురదృష్టకరమని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మూడేళ్లుగా పీఆర్సీ, నాలుగు డీఏలు, పెండింగ్ బిల్లుల రాక ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధ్యాయ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు ఎస్టీయూ టీఎస్ పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గన్నోజు ప్రసాద్, శ్రీరాములు, యాకయ్య, శ్రీనివాస్, రమేష్ ఎస్టీయూ ప్రతినిథులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499